ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
తాడేపల్లిగూడెం fb.com/vaartha
PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM
7-4-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 66, పేజీలు : 10+4 వెల : 6.50

బిజెపిలో చేరిన ఆంటోనీ కుమారుడు 5లో

విదేశీ జైళ్లలో 8437 మంది భారతీయులు

# ఫ్యామిలీ డాక్టర్ ఓ రోల్ మోడల్

## పేదల ఆరోగ్యం కోసమే ఈ వినూత్న విధానం

## ఇళ్లవద్దకే డాక్టర్ వచ్చి ఉచితంగా మందులిస్తారు..

## చిలకలూరిపేటలో పథకాన్ని ప్రారంభించిన సిఎం జగన్

## వచ్చే ఎన్నికల్లో విజయం తమదేనని ధీమా




గురువారం పల్నాడుజిల్లా లింగంగుంట్ల గ్రామంలో 'ఫ్యామిలీడాక్టర్ విధానం' ప్రారంభసభలో ప్రసంగిస్తున్న సిఎం జగన్, పాల్గొన్న నాయకులు, ప్రజలు

**చిలకలూరిపేట (పల్నాడు జిల్లా), ఏప్రిల్6,ప్రభాతవార్త:** ఫ్యామిలీ డాక్టర్ విధానం దేశానికే ఒక రోల్‌మోడల్‌గా నిలవబోతుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. పల్నాడుజిల్లా చిలకలూరిపేట మండలంలోని లింగంగుంట్ల గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా బహిరంగసభకు జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా సిఎం ప్రసంగిస్తూ, పేదవాడు వైద్యంకోసం ఎటువంటి ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఫ్యామిలి డాక్టర్ విధానాన్ని ప్రవేశ పెట్టినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. ఈ రోజునుంచి రాష్ట్ర వ్యాప్తంగా పూర్తి స్థాయిలో ఈ పథకం అమలులో ఉంటుందన్నారు. డాక్టర్ కోసం మీరు వెళ్లవలసిన అవసరం లేదని, మీ ఇంటికే డాక్టర్ వచ్చి అన్ని పరీక్షలు నిర్వహించడమే కాకుండా ఉచితంగా మందులు అందచేయడంజరుగుతుందన్నారు. వైద్య సేవలు ≫2



## వైభవంగా కోదండరాముని రథోత్సవం

## రామనామ స్మరణలతో మార్మోగిన పుర వీధులు

**ఒంటిమిట్ట, ఏప్రిల్6, ప్రభాతవార్త:** ఒంటిమిట్ట కోదండరామస్వామి వారి శ్రీ రామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడో రోజు గురువారం స్వామివారు రథోత్సవం ఆంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం 10.30 గంటలకు ప్రారంభమైన రథోత్సవం సాయంత్రం 5 గంటలకు ముగిసింది. సీతారామలక్ష్మణులు సమేత కోదండ రాముల వారు రథాన్ని ఆదిష్టించి గ్రామ పుర వీధుల్లో విహరించారు. భజన బృందాల చెక్కభజనలు కోలాటలు చేస్తుండగా భక్తులు రథాన్ని లాగారు. ఆడుగడుగునా భక్తులు కర్పూర నీరాజనాలు పలికారు ఆత్మరదికుడు శరీరమే ఉధం బుద్ధి సారథి మనస్సు పగ్గ ఇంద్రియాలే గుర్రాలు విషయాలే వీధులు ఈ రీతిలో శరీరాన్ని రథంతో పోల్చడంతో స్థూల శరీరం వేరని ఆత్మ ఆందుకు బిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. రథోత్సవంలో ముఖ్యంగా కలిగే తత్త్వజ్ఞానమిదే. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ నటేష్‌బాబు,ఆలయ ఇన్‌స్పెక్టర్ ధనుంజయ, సిఐ పురుషోత్తంరాజు,యస్ఐ మదుసూదన్‌రావు, మండల ఆదికారులు, భక్తులు పాల్గొన్నారు.

## నేటి నుంచి 'జగనన్నే మా భవిష్యత్తు' ప్రారంభం



**విజయవాడ,ఏప్రిల్6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో 'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమానికి ఏర్పాట్లు చేసామని వైకాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో "జగనన్నే మా భవిష్యత్తు" కార్యక్రమాన్ని నేటినుంచి ప్రారంభిస్తున్నట్లు సజ్జల ఇప్పటికే ప్రకటించారు. ఇదే అంశంపై గురువారం మీడియాతో సజ్జల మాట్లాడుతూ ఏడు లక్షల మంది గృహసారథులు రాష్ట్రంలోని 1.60 కోట్లు ఇళ్లకు వెళ్తారన్నారు.తమను మా జగనన్న పంపారని చెప్పి 10 నిమిషాలు మాట్లాడతారని తెలిపారు.జగన్ ఇచ్చిన సందేశాన్ని వారికి అందించి వెళ్తారని తెలిపారు.అన్ని కులాలు, మతాలు, ఇతర రాజకీయ కుటుంబాలను కుడా కలుస్తారని తెలిపారు. గతంలోపాలన ఏవిధంగా జరిగింది, ≫2




# రేపు తిరుపతికి 'వందే భారత్'

## సికింద్రాబాద్ నుంచి స్మార్ట్‌సిటీకి సూపర్‌ఫాస్ట్ రైలు

## పచ్చజెండా ఊపనున్న ప్రధాని మోడీ

**తిరుపతి,ఏప్రిల్ 6ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన హిందూపుణ్యక్షేత్రం తిరుమలకు దేశవిదేశాల నుంచి యాత్రికులు,భక్తులు నిత్యం లక్ష మందికిపైగా వస్తున్నారు. అనేక రాష్ట్రాలు, ప్రాంతాలనుంచి తిరుపతికి వచ్చే భక్తులు ఎంత త్వరగా గమ్యస్థానం చేరుకుంటే అంత సంతోషం వ్యక్తం చేస్తుంటారు. ఇందుకోసం మధ్యతరగతి వర్గాలవారికోసం రైల్వేశాఖ దేశంలోని అనేక రాష్ట్రాలనుంచి నేరుగా రైళ్లను తిరుపతి రైల్వే స్టేషన్‌కు నడుపుతోంది. ఇక్కడకు విచ్చేసే లక్షమంది యాత్రికుల్లో రైళ్లలో ప్రయాణిస్తున్నవారి సంఖ్య సరాసరి 40వేల మందివరకు ఉన్నారు. యాత్రికుల సంఖ్య,ప్రయాణీకుల రద్దీసంఖ్యను బట్టి కేంద్రప్రభుత్వం ఆధీనంలోని రైల్వేశాఖ తిరుపతికి దాదాపు 70వరకు రైళ్లను నడుపుతోంది. ఇందులో తెలుగు రాష్ట్రాలు సికింద్రాబాద్, హైదరాబాద్, కాచిగూడ స్టేషన్‌ల నుంచి నారాయణాద్రి ఎక్స్‌ప్రెస్, వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, పద్మావతి, రాయలసీమ, సెవెన్‌హిల్స్ రైళ్లు వారంలో అన్ని రోజులు నడుస్తున్నాయి. ఇవన్నీ సాధారణ రైళ్లు కావడంతో దాదాపు 12-14గంటలు ప్రయాణం చేయాల్సి వస్తోంది. ఇవేగాక ≫2

# భారీగా ఐఎఎస్‌ల బదలీ

**విజయవాడ,ఏప్రిల్6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో భారీగా ఐఎఎస్ అధికారులను బదిలీ చేసారు.వీరిలో 8 జిల్లాలకు నూతన కలెక్టర్లను నియమించారు. వీరిలో సీనియర్ ఐఎఎస్‌లకు ఇప్పటి వరకు ఉన్న బాధ్యతలకు తోడుగా కొత్త బాధ్యలు అప్పగించారు.వీరి బదిలీపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేసారు.ఐఎఎస్ అధికారుల్లో శాఫ్ అధికారిగా హార్షవర్ధన్, సౌరభ్‌గౌర్ ఢిల్లీలోని ఏపీ భవన్‌లో ప్రభుత్వ ప్రాతినిధ్య అధికారిగా నియమితులయ్యారు. ఆర్పీ సిసోడియా వంటి ఐఎఎస్ అధికారుల బదిల్లో కీలక బాధ్యతలను అప్పగించారు.అనంతపురం,బాపట్ల తదితర 8 జిల్లాలకు నూతనంగా,బదిలీపై కలెక్టర్లు నియమించారు.ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు వెల్లడి కావాల్సి ఉంది.

# శిశుమరణాల నియంత్రణకు చర్యలు

## వైఎస్సార్ సంపూర్ణ పోషణ్, పోషణ్ ప్లస్ పథకాలు శ్రద్ధగా అమలు చేయండి: సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్6,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో శిశుమరణాల నియంత్రణకు ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ చేపట్టింది.అప్పుడే పుట్టిన పిల్లలు తగిన బరువులేకపోవడం,రక్తహీనతతో ఉండటాన్ని గుర్తించి వారి సంపూర్ణ ఆరోగ్య పరిరక్షణను ఇచ్చేందుకు చర్యలు పెట్టింది. గ్రామాల్లో తరచుగా పలువురు మహిళల్లో గుర్తిస్తున్న సర్వైకల్ క్యాన్సర్ నియంత్రణకు వైద్యసేవలుపరంగా ఖర్చుతో నిమిత్తం లేకుండా చర్యలు తీసుకుంటున్నారు.ఈ సమస్యకు గ్రామీణ ప్రాంతాల్లో కారకాలు గుర్తించిన అంశాలు నియంత్రిస్తున్నారు. బాలింతలు, చూలింతల్లో రక్తహీనత అనే సమస్య తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధను పేడుతుంది. కీలకంగా స్త్రీల్లో అనారోగ్యంశాలను గుర్తించేందుకు చర్యలు చేపట్టింది. ఈ విషయంలో నిరంతరం వైద్యఆరోగ్యశాఖ, స్త్రీశిశుసంక్షేమశాఖ సమన్వయం చేసుకుంటూ కార్యచరణను అమలు చేయాలని సిఎం వైఎస్ జగన్ అధికారులకు కీలకాదేశాలు జారీచేసారు. సమాచారశాఖ,స్త్రీశిశు సంక్షేమశాఖ అధికార యంత్రాంగాల ద్వారా అందించిన సమాచారాన్ని అనుసరించి సిఎం జగన్ నవజాత శిశు మరణాల నియంత్రణ పెట్టాలని ఎప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు.రా ష్ట్రంలో తగిన పోషకాహారంలేక అనేకమంది పిల్లలు,తల్లులు అనారోగ్యం పాలవుతున్నారని అనే విషయంలో పలు నివేదికలను మనం పరిశీలించామని సీఎం జగన్ ఈ సందర్భంగా ప్రస్తావించారు. సంపూర్ణపోషణ్,సంపూర్ణపోషణ్ ప్లస్ పథకాల ద్వారా అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయడంతోపాటు గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు బలవర్ధకమైన పౌష్టికాహారాన్ని అందజేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఇప్పటికే అమలులో ఉన్న వైఎస్సార్ అమృతహస్తం, మధ్యాహ్న భోజన పథకం బాలామృతం, వైయస్ఆర్ బాలసంజీవనికి అదనంగా వైఎస్సార్ పథకాలను మనం అమలులోకి తీసుకుని వచ్చామన్నారు.వాటి కార్యచరణ మనకు అత్యవసరమన్నారు. పిల్లలు,తల్లుల సంక్షేమంమనకు ముఖ్యమన్నారు.. పిల్లలకు హెల్దీబాడీ, హెల్దీమైండ్ చాలా ముఖ్యమన్నారు.ఆ పిల్లలు,తల్లుల సంక్షేమ కోసం చాలిచాలనీ రీతిలో నిధులను ఇచ్చేవారన్నారు.మన ప్రభుత్వంలో ఆ పరిస్థితి లేదన్నారు. పిల్లలు,తల్లుల్లో ఆహార లేమి కారణంగా బలహీనత,రక్తహీనత వంటి అనారోగ్య సమస్యలున్నాయన్నారు. గర్భిణీల్లో 53%మందికి రక్తహీనతఉందని, తక్కువ బరువున్న పిల్లలు 31,9శాతం ఉన్నారన్నారు.17.9శాతం మంది పిల్లలు ఎత్తుకు తగిన బరువులేరన్నారు.మరో 31శాతం మంది పిల్లలు బరువుకు తగిన ఎత్తులో లేరన్నారు.ఇంత దుస్థితి ఉన్నప్పటికి గతంలో వున్న పాలకులు పట్టించుకోలేదనే విషయాన్ని గుర్తించాలన్నారు.రాష్ట్రంలో.పిల్లలు,తల్లులు ఎలాంటి అనారోగ్యకర పరిస్థితుల్లో వున్నారో గణాంకాలు,నివేదికలు చెప్పినా అప్పటి ప్రభుత్వాలు కనీసం స్పందించలేదన్నారు. ఇంట్లో తినడానికి తగిన ≫2



## శిక్షణలో అపశ్రుతి: నేవీ అధికారి మృతి

**విజయనగరం, ఏప్రిల్6 (ప్రభాత వార్త) :** మిలిటరీ ఎయిర్ క్రాఫ్ట్ శిక్షణా కార్యక్రమంలో అపశ్రుతి చోటుచేసుకుంది. కోల్‌కతాలో పారా గ్లైడిరగ్ శిక్షణలో జవాన్ మృతి చెందారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నేవీ అధికారి చంద గోవింద్ (31) మృతిచెందారు. విజయనగం జిల్లా చీపురుపల్లి మండలం పర్లకు చెందిన గోవింద్.. పానాఘర్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో గోవింద్ పారాట్రూపర్స్ ట్రైనింగ్ టీమ్‌లో విధులు నిర్వహిస్తున్నారు. ఆ విధి నిర్వహణలో అసువులుబాసారు. ఈ విషాద వార్త అందరినీ కలిచివేస్తోంది. పర్ల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. పశ్చిమ బెంగాల్లోని బంకురా జిల్లాలో శిక్షణా కార్యక్రమం జరుగుతోంది. చందక ≫2

# పవన్ ఢిల్లీ యాత్ర తాత్పర్యం?



## బిజెపి హైకమాండ్ ఇచ్చిన సందేశమేమిటి?

## ఢిల్లీకి వెళ్లినా దక్కని అపాయింట్‌మెంట్లు

## పొత్తుల మాటేమిటి?

**విశాఖపట్నం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో జనసేన బిజెపి మధ్య పొత్తులు ఉన్నాయి. ఇది అధికారికం కానీ కలిసి పనిచేయడం లేదు. మీరు కలిసి రావడం లేదంటే మీరు కలిసి రావడం లేదని రెండు పార్టీలు నేతలు ఒకరిపై ఒకరు చెప్పుకుంటున్నారు. తిరుపతి ఉప ఎన్నిక తర్వాత వచ్చిన అన్ని ఉప ఎన్నికల్లో రూ జనసేన పోటీ చేయాలని తాము ప్రతిపాదించామనికానీ పవన్ అంగీకరించలేదని బిజెపి నేత విష్ణువర్ధన్‌రెడ్డి చెబుతున్నారు. రాష్ట్ర బిజెపి నేతల వ్యవహారశైలి తనకు అసలు నచ్చలేదని అసలు వారిని తాను పట్టించుకోవడం లేదన్నారు. కానీ బీజేపీ అగ్రనేతలకు తనకు ఎంతో సాన్నిహిత్యం ఉందన్నారు. అందుకే ఏదైనా ఢిల్లీలో తేల్చుకుంటామనుకున్నారు. కానీ ఢిల్లీ వెళ్లిన పవన్‌కల్యాణ్‌కు రెండు రోజులు ఉన్నా ప్రధాని మోదీ కానీ...హోంమంత్రి అమిత్‌షా కానీ అపాయింట్‌మెంట్ ఇవ్వలేదు. దీంతో బీజేపి అధ్యక్షుడు నడ్డా ఏపి వ్యవహారాల ఇంచార్జి మురళీధరన్‌తో కలిసి చర్చలు జరిపి వచ్చేశారు. ఢిల్లీలో ఒక్కసారి కూడా పవన్‌కల్యాణ్ కలవని ప్రధాని మోడీ, బిజెపి అగ్రనేతలు తనకు ఎంతో ఆప్తులని.. పవన్‌కల్యాణ్ చాలాసార్లు చెప్పారు. నిజానికి వారు ఎప్పుడూ పవన్‌కల్యాణ్‌కు అపాయింట్‌మెంట్ ఇవ్వలేదు. బిజెపి తరుపున ప్రధాని అభ్యర్థిగా నరేంద్రమోడీని ప్రకటించిన తర్వాత 2014లో అహ్మదాబాద్ వెళ్లి మోడీని కలిశారు. పవన్‌కల్యాణ్. అదే చివరిసారి తర్వాత ఎన్నికల ప్రచారంలో ఇటీవల విశాఖకు వచ్చినప్పుడు పవన్‌కల్యాణ్‌ను కలిశారు. కానీ ఢిల్లీ వెళ్లినప్పుడు మాత్రం ఎప్పుడూ కలవలేదు. తిరుపతి ఉప ఎన్నికలో బిజెపినే పోటీ చేసేలా ఒప్పించేందుకు ఢిల్లీ పిలిపించినప్పుడు ఓ సారి అమిత్‌షా మాట్లాడారు. అంతే తప్ప ఏపీ రాజకీయాలపై చర్చిద్దామని వచ్చిన ప్రతీ సారి పవన్ కల్యాణ్‌కు నిరాశే ఎదురయ్యింది. స్థానిక నేతలతో సమన్వయం చేసుకోవడం లేదని పవన్‌పై బిజెపి హైకమాండ్ అసంతృప్తితో ఉందా? జాతీయ నేతలు రాష్ట్రస్థాయిలో ఏ పార్టీతో అయినా పొత్తులు ఏర్పాటు చేసుకున్న తరువాత ఇక వ్యవహారాలన్నీ రాష్ట్ర స్థాయిలోనే ఉండాలని చూసుకుంటారు. రాష్ట్ర నేతలతో సమన్వయం చేసుకుని బలపడాలని అనుకుంటారు. కానీ పవన్‌కల్యాణ్ ఈ విషయంలో చొరవ చూపలేదని బీజేపీ హైకమాండ్ భావిస్తున్నట్టుగా చెబుతున్నారు. తిరుపతి ఉప ఎన్నికల తర్వాత స్థానిక ఎన్నికల్లో రెండు పార్టీలు కలిసి పని చేయలేకపోయాయి. ఆ తర్వాత తాము బిజపితో పొత్తు వల్ల నష్టపోయామని కొంతమంది జనసేననేతలు మీడియాఎదుట విమర్శలు చేశారు. ఇలాంటి పరిణామాలపై హైకమాండ్ నివేదికలు వెళ్లడంతో... పవన్‌కల్యాణ్ కు నివేదికలు వెళ్లడంతో పవన్‌విషయంలో ప్రయారిటీ ≫2

## ముగిసిన పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు 5లో




శింగనమల నియోజకవర్గంలోని గార్లదిన్నె మండలంలో యువగళం పాదయాత్రలో నారా లోకేష్

# అభివృద్ధికి టిడిపి బ్రాండ్ అంబాసిడర్

## జగన్ నాలుగేళ్ల పాలనలో అన్నీ గాలిమాటలే..

## బిసి సంక్షేమం కూడా టిడిపి హయాంలోనే: నారా లోకేష్

**అనంతపురం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త బ్యూరో:** తెలుగుదేశం ప్రభుత్వం వేసే ప్రతి అడుగు రాష్ట్ర ప్రగతి కోసమే. మేము టిడిపి హయాంలో చేసిన అభివృద్ధే.. మాకు పాదయాత్రలో ఎక్కడ చూసినా స్వాగతం ఇస్తోంది. అనంతపురం జిల్లాలో పాదయాత్ర సాగుతుంటే.. మేము తీసుకొచ్చిన కంపెనీలు, అవికల్పించిన ఉపాధి, ఉద్యోగ అవకాశాలు ఎదురై ఎంతో సంతోషాన్ని ఇస్తున్నాయని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ వెల్లడించారు. బిసిల సంక్షేమం టిడిపి హయాంలో జరిగిందా.. వైసీపీ హయాంలో జరిగిందా.. అన్న విషయంలో చర్చకు సిద్ధం. రాష్ట్ర బిసి సంక్షేమ శాఖ మంత్రికి ఇదే నా సవాల్ అని నారా లోకేష్ వెల్లడించారు. వైఎస్సార్సీ నాలుగేళ్ల పాలనలో గాలిమాటలు తప్పించి అభి వృద్ధి ఏమీ లేదని, గాలిమరల విద్యుత్‌ప్రాజెక్టులు ఒక్కటైనా తెచ్చారా.. మిస్టర్ జగన్‌మోహన్‌రెడ్డి అంటూ ఆయన ఆరోపించారు. యువగళం జైత్రయాత్ర పేరుతో నారా లోకేష్ ప్రారంభించిన పాదయాత్ర గురువారం 62వరోజుపూర్తి అయింది. అనంతపురం జిల్లాలోని ఉరవకొండ నియోజక వర్గం, కూడేరు మండలంలో పాదయాత్ర పూర్తి అయి గార్లదిన్నె మండలంలోకి చేరుకుంది. లోకేష్ మండుటెండను సైతం లెక్క చేయకుండా పాదయాత్ర కొనసాగిస్తున్నారు.దారిపొడవునా మహిళలు హారతులతో స్వాగతం పలికారు. కూడేరులోని ≫2



గురువారం జరిగిన 'ఫ్యామిలీ డాక్టర్' సభావేదికపై సీఎం జగన్‌తో మంత్రి రజినీ

# 'జగనన్నే మా భవిష్యత్తు' ప్రారంభం

ఇప్పుడు ఏ విధంగా జరుగుతుంది అనే అంశంపై వారి అభిప్రాయాలు తీసుకుంటారన్నారు.దేశంలో ఎవరూ చేయని కార్యక్రమం తాము చేస్తున్నామని వివరిస్తారు. మీరు ఈ నాలుగేళ్లలో ప్రభుత్వ సాయం అందితేనే తమకు ఓటేయమని జగన్ అడుగుతున్నారన్నారు.ప్రపంచంలో ఎవ్వరు ఇలా ధైర్యంగా అడగలేదన్నారు. ఏ నెలలో ఏ సంక్షేమం అందించబోతున్నదీ కూడా అసెంబ్లీ సాక్షిగా సిఎం జగన్ ఇప్పటికే ప్రకటించారన్నారు. సంబంధిత క్యాలెండరును విడుదల చేసారన్నారు.అప్పట్లో జన్మభూమి కమిటీ జలగలు ప్రజల్ని పీడించాయన్నారు. అర్హులైన సంక్షేమ పథకాలను ఆ కమిటీ సభ్యులే దోచుకొని తిన్నారన్నారు.ఇప్పుడు లంచాలు లేకుండా లబ్దిదారుల అర్హతే ప్రామాణికంగా సంక్షేమం అందిస్తున్నామన్నారు.గృహ సారథులు లబ్దిదారుల ఇళ్లకు వెళ్లినప్పుడు ఐదు ప్రశ్నలు వేస్తారన్నారు.వారి నుండి జగన్ పాలనపై అభిప్రాయాలు తెలుసుకుంటారన్నారు.ఇది పూర్తిగా తమ పార్టీపరంగా జరుగుతున్న కార్యక్రమం అన్నారు.పార్టీ నుంచి ఎంపిక చేసిన కార్యకర్తలే గృహసారథులుగా ఉంటారన్నారు.ప్రజలందరికీ సంక్షేమం అందాలనే లక్ష్యంతో సీఎం జగన్ పని చేస్తున్నారన్నారు.ఎన్నికల వాగ్దానాలు 95శాతం పూర్తి చేసారన్నారు. ప్రజలకు మంచి చేసేందుకు సీఎం జగన్ ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. ప్రతి పథకం అర్హులున్న వారికి అందాలన్నదే సీఎం జగన్ అభిమతమన్నారు.తనకు అర్హత ఉన్నా సంక్షేమం అందలేదన్న లబ్దిదారులు రాష్ట్రంలో ఉండకూడదని సీఎం జగన్ ఇప్పటికే స్పష్టం చేసారు.తమ ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రజలకు అందుతున్నది లేనిది, ఇంకా ఎటువంటి సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయనేది తెలుసుకునేందు కోసమే మన ప్రభుత్వం గడప,గడపకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.ప్రతి ఎంఎల్ఎ, ప్రతి మంత్రి ఈ కార్యక్రమంలో భాగస్వాములవుతున్నారు. ప్రతి సచివాలయ పరిధిలో గడప,గడపకు కార్యక్రమం ద్వారా గుర్తించిన పనులు చేయడానికి తక్షణ ప్రతిపాదికన నిధులు కేటాయిస్తున్నామన్నారు.ఇది ప్రభుత్వ కార్యక్రమం అన్నారు.పార్టీ పరంగానే ఆ అంశాల గురించి ప్రజాభిప్రాయాలు తెలుసుకోవడానికి,గుర్తించిన సమస్యల పరిష్కారానికి "జగనన్నే మా భవిష్యత్తు" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు.

# నేవీ అధికారి మృతి

గోవింద్ కోల్‌కతాలో పారాచూట్ శిక్షణకు వెళ్లారు. శిక్షణ సమయంలో హెలికాప్టర్ నుండి జారిపడిన గోవింద్ పారాచూట్ సమయానికి తెరుచుకోకపోవడంతో ప్రమాదం జరిగింది. శిక్షణలో భాగంగా గోవింద్ తన రెండు చేతులను సహచరుల సహాయంతో పట్టుకొని గాల్లో తేలియాడారు. చేతులు జారిపోవడంతో కిందకు పడిపోతున్న గోవింద్ పారాచూట్ సమయానికి తెరుచుకోక మృతిచెందారు. బుర్ద్వాన్ జిల్లాలోని పనాగఢ్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో పారాట్రూపర్స్ ట్రైనింగ్ టీమ్ కమాండో గోవింద్ విధులు నిర్వహిస్తున్నట్లు ఇండియన్ ఎయిర్ ఫోర్స్ వెల్లడించింది. తీవ్ర గాయాలతో ఉన్న కమాండో గోవింద్‌ను వెంటనే బార్ణోరా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే అతను మరణించారని ధృవీకరించారు. నేడు స్వగ్రామానికి చందక గోవింద్ మృతదేహం చేరుకోనుంది.

# ఫ్యామిలీ డాక్టర్ ఓ రోల్ మోడల్

మీ ఇంటికి నడచివస్తున్నాయి అని తెలిపారు. పేదలు ఆసుపత్రులు, పరీక్షా కేంద్రాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా ప్రతి గ్రామంలో విలేజ్ క్లినిక్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామాలలో అనేకమంది వివిధ రోగాలతో మంచానికే పరిమితమైనవారు ఉన్నారన్నారు. అలాంటి వారికి ఇంటికి వెళ్లి వైద్యం అందించేందుకే ఈ ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని ముఖ్యమంత్రి వివరించారు. రానున్న రోజులలో మన రాష్ట్రంలో ప్రవేశపెట్టిన ఈ విధానాన్ని దేశంలో అన్ని రాష్ట్రాలు అవలంబించే రోజులు రానున్నాయని తెలిపారు. ఈ విధానంద్వారా రాష్ట్రంలోని అన్ని గ్రామాలలో ఇంటింటికి తిరిగి రోగుల సంఖ్యను, వారికున్న దీర్ఘకాలిక వ్యాధులను, ఇతర జబ్బులను రికార్డు చేయడం జరుగుతుందన్నారు. ఆ రికార్డు ఆధారంగా వారికి విలేజ్ క్లినిక్‌లో ఉన్న వైద్యులచేత ఉచితంగా నాణ్యమైన వైద్యాన్ని అందించడం జరుగుతుందని జగన్మోహన్‌రెడ్డి వివరించారు. ఈ విలేజ్ క్లినిక్‌లలో 14రకాల పరీక్షలు చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఈ క్లినిక్‌లలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించే అవకాశం కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వైద్యం చేసేటప్పుడు ఏదైనా సమస్య ఏర్పడితే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా స్పెషల్ డాక్టర్స్‌ను సంప్రదించే అవకాశం ఉంటుందన్నారు. ఈ క్లినిక్‌లలో అవసరమైన డాక్టర్లను, వైద్య సిబ్బందిని, ఇప్పటికే నియమించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రతి మండలానికి రెండు పిహెచ్‌సిలు ఉండే ఏర్పాటు చేయడం జరిగిందని ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్రంలో 17 వైద్య కళాశాలలు ఏర్పాటు చేస్తున్నామని ఇదికూడా మన ప్రభుత్వం వచ్చిన తరువాతనే జరిగిందని ముఖ్యమంత్రి వివరించారు. దేవుడిదయతో, ప్రజల ఆశీస్సులతో రాబందుల్లాంటి ప్రతిపక్షాలతో ఒంటరిపోరాటం చేస్తున్నానని తెలిపారు. నాకు వ్యతిరేకంగా రెండు పత్రికలు, నాలుగు టివిచానళ్ళు, ఒక దత్తపుత్రుడు నిలబడినా నేను భయపడేదిలేదని, మీ ఆశీస్సులతో తిరిగి 2024లో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తానని తెలిపారు. మంత్రి విడదలరజిని చిలకలూరిపేట నియోజకవర్గానికి కావలసిన పలు పనులను కోరారని వాటిని తీర్చవలసిన బాధ్యత నాపై ఉందన్నారు. ఎమ్మెల్యే అడిగిన మున్సిపాలిటీలో పట్టణ ప్రజలకు మంచినీటి సౌకర్యం కోసం అమృత్ పథకం పూర్తి కావడానికి రూ.63కోట్ల నిధులు కావలసి ఉంటుందని అడిగారని దానిని ప్రభుత్వం నుంచి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని తెలిపారు. అదేవిధంగా ముస్లిం మైనారిటీల ఖబరస్థాన్ కోసం 3ఎకరాల స్థలాన్ని కేటాయించాలని కోరారని, దానిని కూడా వెంటనే కేటాయించమని జిల్లా కలెక్టర్‌కు వేదికపైనుంచే ఆదేశాలు జారీ చేస్తున్నానని తెలిపారు. అదేవిధంగా పట్టణంలో అంబేద్కర్ భవన్, కాపు భవన్, బిసి భవన్‌ల నిర్మాణానికి కూడా నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.నియోజకవర్గంలో ఎత్తిపోతల పథకాలు సక్రమంగా పనిచేయక మరమ్మతులలో ఉన్నాయని వాటిని పునరుద్ధరించడానికి కావలసిన నిధులు కూడా కోరిన కోరిక మేరకు వాటికి కావలసిన నిధులను కూడా ప్రభుత్వం నుంచి ఏర్పాటు చేస్తామన్నారు.

**నాకు రాజకీయభిక్ష పెట్టిన సిఎం జగన్: మంత్రి రజని**

మంత్రి విడదల రజిని మాట్లాడుతూ సాధారణ బిసి మహిళ అయిన తనకు చిలకలూరిపేట నియోజకవర్గం నుంచి శాసనసభ్యురాలిగా పోటీచేసే అవకాశం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కల్పించారని, అనంతరం తనకు క్యాబినెట్‌లో మంత్రి పదవి ఇవ్వటం రాజకీయంగా మీరు పెట్టిన భిక్షేనని ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా తెలిపారు. తాను బ్రతికినంతకాలం మీ ఆశయసాధనే లక్ష్యంగా, మీరు నాకు అప్పగించిన కర్తవ్యాన్ని నిజాయితీగా నిర్వహిస్తానని మంత్రి తెలిపారు. అదే విధంగా చిలకలూరిపేట నియోజకవర్గానికి కావలసిన పలు పనులకు నిధులను, వివిధ వర్గాలకు చెందిన భవనాలను నిర్మించాలని, ఎత్తిపోతల పథకాలు పునర్నిర్మాణానికి సహాయం కావాలని, పట్టణ మంచినీటి పథకానికి రూ 63కోట్లు నిధులు కావాలని, మంచి మనస్సుతో వాటిని ఈ వేదిక ద్వారా తెలియచేస్తారని ముఖ్యమంత్రికి తెలియచేశారు.

**సిఎం జగన్‌కు ఘనస్వాగతం**

కాగా తొలుత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని హెలిప్యాడ్ వద్ద వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని, ఆమె భర్త విడదల కుమారస్వామి, ఆమె మామ విడదల లక్ష్మీనారాయణ, మరిది విడదల గోపి స్వాగతం పలికారు. శాసనమండలి సభ్యుడు మర్రి రాజశేఖర్ ముఖ్యమంత్రికి స్వాగతం పలికారు. తొలుత లింగంగుంట్ల గ్రామంలో ముఖ్యమంత్రి విలేజ్ క్లినిక్‌ను ప్రారంభించారు. క్లినిక్, వైద్యులను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి ఎంటి కృష్ణబాబు ముఖ్యమంత్రికి పరిచయం చేశారు. తదుపరి వారందరితో ముఖ్యమంత్రి, ఆరోగ్యశాఖ మంత్రి, ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి, జిల్లా కలెక్టర్ గ్రూప్ ఫోటో దిగారు. కాగా వేదికపై జిల్లా ఇన్‌చార్జి మంత్రి కారుమూరి నాగేశ్వరరావు, రాష్ట్ర నీటిపారుదల శాఖమంత్రి అంబటి రాంబాబు, నరసరావు పేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు, ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్మన్ హెన్రి క్రిష్టినా, శాసనసభ సభ్యుడు పిన్నింటి రామకృష్ణారెడ్డి, నంబూరి శంకరరావు, బొల్లా బ్రహ్మనాయుడు, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, శాసనమండలి సభ్యులు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, మర్రి రాజశేఖర్, తలశిల రఘురాం, లేళ్ల అప్పిరెడ్డి, రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కాగా ఈ సభకు నియోజకవర్గం,ఇతర నియోజకవర్గానుంచి సుమారు 15వేలమంది కార్యకర్తలు పాల్గొన్నారు.



గురువారం గుజరాత్‌లోని సలంగ్‌పూర్‌ధామ్‌లో భారీ హనుమాన్ విగ్రహాన్ని ఆవిష్కరించిన కేంద్ర హోంమంత్రిఅమిత్‌షా

# గుడ్‌ఫ్రైడే, ఈస్టర్ శుభాకాంక్షలు తెలిపిన సిఎం జగన్

**విజయవాడ,ఏప్రిల్ 6,ప్రభాతవార్తప్రతినిధి:** కరుణామయుడైన ఏసు క్రీస్తు ప్రభువు జీవితమే త్యాగానికి చిహ్నమని సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ఆ ప్రభువును శిలువవేసిన గుడ్‌ఫ్రైడే రోజు, ఆ తరువాత ఆయన మరణాన్ని జయించిన పునరుజ్జీవించిన రోజు ఈస్టర్ అన్నారు.ఈ రెండు మానవాళి చరిత్రను మలుపులు తిప్పిన ఘట్టాలు అని సీఎం జగన్ అన్నారు.మానవాళి పట్ల ప్రేమ,నిస్వార్థాలు పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ, ఆకాశమంతటి సహనం, అవధులేని త్యాగం ఇవన్నీ ఈసు జీవితం, బోధనల ద్వారా జీసస్ లోకానికి ఇచ్చిన సందేశాలు అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

# శిశుమరణాల నియంత్రణకు చర్యలు

పోషక విలువలతో కూడిన ఆహారంలేకపోతే,అది పిల్లల మేదస్సు,ఎదుగుదలలో కనిపిస్తోందన్నారు. తల్లిదండ్రులకు తగ్గట్టుగా పిల్లలు ఎదగడం లేకుండా ఉన్నారన్నారు.ఇవన్నీ తెలిసినా కూడా ఎవ్వరు పటిష్ఠంచలేకపోయారన్నారు. అందుకే మన ప్రభుత్వం ముందుకు అడుగు వేసిందన్నారు. 55607 అంగన్‌వాడీల పరిధిలో పూర్తి మార్పులు చేస్తూ పీపీ-1,పీపీ-2లను ఆమలులోకి తీసుకుని వచ్చామన్నారు. వైఎస్ఆర్ సంపూర్ణపోషణ పథకం,వైఎస్ఆర్ సంపూర్ణ పోషణ పథకం ప్లస్ పథకాల ద్వారా దాదాపు 30.16లక్షల మంది అక్కచెల్లెమ్మలకు లబ్ది అన్నారు.గర్భిణీలు, బాలింతలకు నెలలో 25రోజులపాటు వేడి పాలు, అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలు, గ్రుడ్లు అందజేస్తారు. టేకోహోమ్ న్యూట్రిషన్ కిట్ క్రింద నెలకు 2కిలోల మల్టీగ్రెయిన్ ఆటా, అరకిలో వేరుశెనగ చిక్కీ, అరకిలో రాగిపిండి, అరకిలో బెల్లం, అరకిలో ఎండు ఖర్జూరం పంపిణీ చేయనున్నారు. ఒక్కో లబ్దిదారులపై నెలకు రూ.1.100 చొప్పున మొత్తం రూ.87. 12కోట్లు ఖర్చుచేయనున్నారు. 36 నుండి 72 నెలలలోపు ఉన్న చిన్నారులకు నెలలో 25రోజులపాటు వేడి అన్నం, పప్పు, కూరగాయలు, ఆకుకూరలతోపాటు 200 మిల్లీ లీటర్ల పాలు, కోడిగ్రుడ్డు, 50గ్రాముల బాలామృతం లడ్డు ఇస్తారు. ఒక్కొక్కరికి రూ.553 చొప్పున ఖర్చు చేయనున్నారు. 6 నుండి 36 నెలలలోపు ఉన్న చిన్నారులకు టేకోహోమ్ న్యూట్రిషన్‌కిట్ క్రింద నెలకు 2.5కిలోల బాలామృతం, 30కోడిగ్రుడ్లు, 6లీటర్ల పాలు అందించనున్నారు. ఒక్కొక్కరికి నెలకు రూ.620 చొప్పున ఖర్చుచేయనున్నారు. వైయస్ఆర్ సంపూర్ణ పోషణ్ పథకం క్రింద 26.36లక్షల మంది గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల కొరకు రూ.1555.56 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. 5.80లక్షలమంది గర్భిణీలు, బాలింతలకు నెలలో 25 రోజుల వేడిపాలు, అన్నం.పప్పు, కూరగాయలు లేదా ఆకుకూరలు, కోడిగ్రుడ్లు సరఫరా చేస్తారు. టేకోహోమ్ న్యూట్రిషన్ క్రింద నెలకు 250గ్రాముల వేరుశెనగ చిక్కీ, కిలో రాగిపిండి, 250 గ్రాముల బెల్లం, 250గ్రాముల ఎండుఖర్జూరం, కిలో సజ్జపిండి అందిస్తారు. ఈ అంశాలన్నింటి సీఎం జగన్ తన ప్రసంగంలో వివరిస్తూ సంపూర్ణ పోషణ పథకంలో మెనుపరంగా ఇంకా ఏమైనా మార్పులు తీసుకుని రావాలంటే అధికారులు సూచించాలన్నారు.

**SINGAM KUIL VIOLET THURSDAY**
DrawDate on:06/04/23

DAY - SINGAM SERIES Dr No:181
1st Prize Rs.100000/- 158862
2nd Prize Rs.7000/- 39649
3rd Prize Rs.3500/-
06930 09885 29839 32246 48848
50727 58691 67202 79922 90946
4th Prize Rs.200/-
0321 0824 3394 3398 5654 6660 7735
8925 9497 9628
5th Prize Rs.100/-
1778 2106 5687 5938 6250 6864 7157
7271 8028 9331
6th Prize Rs.50/-
0106 1985 3553 4815 6058 7656 8780
0236 2040 3685 4842 6095 7821 8805
0623 2132 3844 4933 6254 7827 8871
0779 2177 3901 5088 6259 7914 9154
0915 2261 4310 5115 6538 8064 9207
0962 2306 4320 5192 6622 8150 9217
1004 2376 4330 5258 6801 8201 9411
1164 2483 4364 5469 6978 8290 9614
1496 2685 4429 5490 7191 8386 9615
1715 2714 4520 5516 7242 8399 9640
1742 2715 4563 5526 7247 8400
1794 2763 4681 5605 7317 8412
1838 2926 4700 5718 7370 8447
1854 3055 4740 5936 7385 8598
1945 3252 4811 5987 7545 8684

DAY - KUIL SERIES Dr No:181
1st Prize Rs.100000/- 135134
2nd Prize Rs.7000/- 30026
3rd Prize Rs.3500/-
03122 06102 06682 15587 49506
71907 73176 76305 79128 93666
4th Prize Rs.200/-
0290 0468 1214 1336 4943 5384 6550
6930 8391 9210
5th Prize Rs.100/-
0070 1085 1400 1414 6053 6302 7613
8694 9452 9808
6th Prize Rs.50/-
0035 2129 3766 4881 6341 8115 9215
0148 2168 3827 4957 6368 8140 9229
0193 2339 3905 4986 6520 8143 9301
0439 2417 3906 5095 6686 8480 9372
0891 2537 3988 5219 6849 8513 9428
1141 2629 4075 5266 6978 8570 9687
1181 2826 4086 5298 7116 8648 9811
1487 2915 4103 5376 7290 8683 9849
1627 3307 4104 5391 7537 8878 9930
1646 3361 4175 5490 7629 8922 9995
1870 3420 4183 5979 7661 8972
1878 3481 4205 5998 7727 8992
1879 3652 4207 6113 7883 9086
1895 3677 4497 6129 7994 9099
1946 3714 4687 6255 8027 9170

**ROSA DEAR PLATINUM THURSDAY**
DrawDate on:06/04/23

DAY - ROSA SERIES Dr No:181
1st Prize Rs.100000/- 249386
2nd Prize Rs.7000/- 41530
3rd Prize Rs.3500/-
00521 18420 19628 20798 28048
30519 40058 41992 57782 82434
4th Prize Rs.200/-
0077 0129 1406 3062 3659 4593 5278
7926 8807 8823
5th Prize Rs.100/-
0740 0827 4332 5592 6025 6233 7769
8677 9122 9331
6th Prize Rs.50/-
0107 1827 2813 5025 6347 8231 9173
0195 1894 3057 5053 6433 8243 9205
0250 2001 3091 5145 6509 8383 9466
0316 2033 3106 5389 6919 8399 9502
0631 2071 3177 5394 7083 8419 9574
0764 2146 3369 5412 7256 8514 9636
0814 2255 3531 5488 7370 8547 9693
0990 2276 3607 5596 7488 8549 9782
1003 2471 3713 5597 7539 8624 9808
1110 2551 3772 5643 7603 8645 9811
1304 2595 3917 5686 7703 8728
1465 2660 3958 5805 7956 8775
1563 2667 4094 5896 8017 8809
1737 2753 4511 5949 8129 8875
1819 2772 4582 6074 8153 8962

DAY - DEAR SERIES Dr No:181
1st Prize Rs.100000/- 479148
2nd Prize Rs.7000/- 89516
3rd Prize Rs.3500/-
13294 38631 48182 48667 54362
55255 57291 83692 88643 94378
4th Prize Rs.200/-
0350 2268 2821 3326 3337 4349 4845
5393 5840 9396
5th Prize Rs.100/-
0077 0295 0670 2066 4062 6404 7264
8044 8341 9117
6th Prize Rs.50/-
0086 1809 3047 4343 5885 7571 9236
0095 2072 3196 4421 6157 7648 9251
0197 2089 3252 4434 6183 7706 9295
0248 2100 3284 4601 6201 7708 9338
0511 2168 3486 4772 6237 7846 9354
0632 2183 3547 4825 6343 7950 9460
0685 2210 3581 4933 6388 8118 9740
0864 2322 3611 4938 6391 8290 9866
0904 2484 3799 4955 6535 8371 9879
0912 2516 3931 5152 6608 8386 9956
1486 2527 3966 5243 6657 8412
1534 2624 3967 5411 6761 8426
1592 2918 4021 5427 7123 8956
1671 2924 4137 5772 7153 9158
1769 2928 4325 5862 7163 9187

**THANGAM VAIRAM GAME THURSDAY**
DrawDate on:06/04/23

DAY - THANGAM SERIES Dr No:181
1st Prize Rs.100000/- 972893
2nd Prize Rs.7000/- 46300
3rd Prize Rs.3500/-
03987 21513 23710 54072 55775
59197 63928 68622 69220 99553
4th Prize Rs.200/-
0431 0823 2023 4025 5101 5397 7430
7748 7752 8621
5th Prize Rs.100/-
2308 2409 4087 5005 5220 5574 5630
6205 6473 7897
6th Prize Rs.50/-
0087 1302 2465 3370 5115 6956 8882
0217 1374 2486 3707 5134 7092 8919
0328 1420 2508 3717 5339 7466 9090
0457 1548 2530 3827 5386 7483 9411
0523 1616 2597 3840 5425 7528 9461
0703 1724 2686 3878 5512 7638 9491
0874 1839 2723 3973 5741 7702 9610
0887 1849 2864 3978 5800 8363 9616
0918 1957 2918 4096 5970 8411 9814
0958 2080 3044 4305 6028 8455 9931
1101 2132 3057 4396 6093 8469
1112 2181 3060 4457 6302 8625
1121 2292 3071 4607 6384 8720
1147 2307 3173 4729 6392 8776
1241 2434 3324 4959 6826 8823

DAY - VAIRAM SERIES Dr No:40
1st Prize Rs.50000/- 662875
2nd Prize Rs.7000/- 58163
3rd Prize Rs.3500/-
11796 15726 44854 52123 65994
71189 72121 82235 82591 86778
4th Prize Rs.200/-
0979 1600 2295 2484 3096 4969 5885
6100 6436 6582
5th Prize Rs.100/-
0091 1325 3846 4459 4910 5704 5928
7919 8576 9739
6th Prize Rs.50/-
0089 1726 3674 5445 6910 8252 9115
0135 2145 3715 5467 6955 8308 9264
0158 2239 3735 5630 6959 8322 9322
0336 2393 4003 5695 7231 8404 9397
0524 2776 4051 5827 7284 8549 9408
0621 2827 4428 5841 7299 8645 9767
0660 2924 4487 5890 7352 8652 9788
0766 2933 4538 6019 7414 8657 9839
0769 3045 4779 6154 7465 8691 9993
0882 3129 4815 6207 7472 8724 9998
0980 3445 4839 6527 7495 8824
1240 3454 5101 6531 7655 8846
1243 3478 5223 6539 7845 8958
1516 3494 5255 6592 8126 9051
1604 3635 5376 6760 8206 9058

**NALLANERAM MANI GAME THURSDAY**
DrawDate on:06/04/23

DAY - NALLANERAM SERIES Dr No:181
1st Prize Rs.50000/- 113624
2nd Prize Rs.7000/- 54840
3rd Prize Rs.3500/-
08409 08453 27128 37989 44197
52893 72826 83504 87831 88155
4th Prize Rs.200/-
0678 2557 2611 3891 4155 4491 5086
5619 6049 8451
5th Prize Rs.100/-
2846 3988 4276 4302 4746 6089 6512
9432 9585 9936
6th Prize Rs.50/-
0035 1054 3016 4475 5790 7352 8744
0216 1197 3052 4512 5824 7387 8853
0258 1422 3059 4524 5953 7592 8926
0310 1462 3093 4574 5973 7593 8949
0415 1916 3216 4587 5991 7679 9029
0422 1969 3552 4814 6156 7699 9050
0540 1974 3586 4868 6209 7778 9110
0565 2165 3620 4960 6381 7784 9369
0628 2215 4066 4993 6396 7855 9453
0638 2350 4165 5048 6513 8032 9680
0782 2397 4238 5074 6532 8312
0911 2423 4293 5104 6613 8376
0954 2563 4304 5116 6791 8410
0967 2649 4321 5457 6826 8438
1048 2882 4402 5617 7210 8740

DAY - MANI SERIES Dr No:40
1st Prize Rs.50000/- 393259
2nd Prize Rs.7000/- 94777
3rd Prize Rs.3500/-
40449 45604 46644 64861 73495
75281 87964 88110 95891 98996
4th Prize Rs.200/-
0945 2858 3269 4139 5082 6315 8021
8134 8150 9234
5th Prize Rs.100/-
1681 2169 3216 3821 3876 4094 6637
8747 9084 9364
6th Prize Rs.50/-
0110 1801 3243 4908 6120 7142 9160
0120 1863 3477 4984 6142 7169 9191
0132 1895 3569 5122 6172 7281 9247
0182 2240 3581 5143 6448 7283 9328
0215 2302 3697 5297 6452 7495 9367
0264 2373 3777 5321 6552 7613 9369
0433 2531 4053 5392 6565 7679 9408
0441 2552 4070 5474 6576 7710 9556
0518 2560 4076 5660 6621 7750 9580
0593 2587 4218 5781 6650 7851 9721
1070 2617 4464 5836 6651 7959
1329 2677 4477 5885 6694 8512
1346 2703 4557 5936 6754 8832
1534 2788 4709 5980 6758 8835
1631 2872 4858 6096 6778 8881

**KUMARAN VISHNU FIRE THURSDAY**
DrawDate on:06/04/23

DAY - KUMARAN SERIES Dr No:181
1st Prize Rs.50000/- 549128
2nd Prize Rs.7000/- 85845
3rd Prize Rs.3500/-
01531 03354 26453 36546 52968
58594 68067 72497 75216 81587
4th Prize Rs.200/-
0128 0344 1153 1445 3162 3478 4003
5513 6252 7580
5th Prize Rs.100/-
2747 3595 4166 5384 5425 6395 7217
7322 7730 8923
6th Prize Rs.50/-
0060 1175 2562 4093 5490 6727 9075
0135 1201 2592 4366 5627 6747 9104
0257 1305 2751 4373 5644 6895 9195
0274 1329 2884 4440 5690 6952 9208
0309 1452 2890 4487 5879 7263 9218
0317 1457 3164 4634 5886 7329 9340
0362 1685 3466 4669 5963 7424 9672
0438 1771 3570 4749 6176 7539 9775
0678 1854 3670 4826 6180 8044 9865
0696 2212 3735 5036 6251 8381 9984
0699 2230 3816 5066 6313 8540
0732 2260 3948 5129 6410 8755
0743 2365 4011 5167 6493 8792
0811 2491 4086 5169 6532 8909
0963 2510 4092 5360 6625 9027

DAY - VISHNU SERIES Dr No:181
1st Prize Rs.50000/- 263673
2nd Prize Rs.7000/- 37493
3rd Prize Rs.3500/-
01770 04504 07682 33120 47542
67869 76924 86495 90263 91975
4th Prize Rs.200/-
0084 1721 2802 7212 7328 7444 7747
7871 8647 9507
5th Prize Rs.100/-
0026 0429 0606 1149 1629 2897 3893
4130 4800 6232
6th Prize Rs.50/-
0135 1139 3594 4891 6540 7757 9353
0246 1365 3639 5048 6714 7834 9428
0361 1528 3709 5101 6814 7977 9464
0446 1941 3762 5123 6950 8067 9541
0462 2354 3883 5311 7090 8151 9785
0464 2420 3933 5331 7248 8184 9826
0475 2491 3934 5498 7424 8229 9879
0619 2524 3994 5583 7436 8317 9891
0624 2589 4009 5842 7459 8484 9894
0636 2609 4109 5878 7521 8538 9910
0681 2931 4193 6063 7523 8689
0812 3080 4232 6087 7566 9084
0828 3222 4238 6242 7623 9132
0873 3245 4453 6285 7689 9139
0905 3421 4766 6498 7753 9264

**SWARNALAXMI LION SILVER THURSDAY**
DrawDate on:06/04/23

SWARNALAXMI SERIES Dr No:181
1st Prize Rs.50000/- 893939
2nd Prize Rs.7000/- 14638
3rd Prize Rs.3500/-
17968 24715 34674 35485 46862
57413 64553 76942 86442 90645
4th Prize Rs.200/-
4266 5093 5771 6000 6376 6943 7082
7899 9633 9740
5th Prize Rs.100/-
1196 2976 3599 7216 8576 9081 9719
9776 9819 9851
6th Prize Rs.50/-
0026 1459 2384 4307 5698 7692 9339
0150 1493 2419 4604 5916 7851 9341
0408 1521 2573 4613 5920 7928 9351
0495 1594 2879 4630 5938 7995 9427
0749 1619 2990 4650 6103 8071 9545
0833 1641 3064 4707 6530 8072 9577
0839 1773 3128 4841 6560 8127 9713
0882 2025 3260 4871 6584 8250 9862
0985 2180 3349 5085 7148 8357 9867
1016 2197 3572 5157 7233 8552 9952
1068 2261 3641 5268 7365 8660
1070 2279 3670 5272 7385 8743
1282 2281 3975 5287 7484 8784
1371 2289 4044 5431 7517 9227
1402 2328 4293 5450 7555 9314

DAY - LION SERIES Dr No:40
1st Prize Rs.50000/- 479126
2nd Prize Rs.7000/- 57894
3rd Prize Rs.3500/-
13654 25865 37967 45683 51586
69696 79423 89524 94662 95350
4th Prize Rs.200/-
0897 1246 3404 4380 4510 4683 4736
4787 5444 8048
5th Prize Rs.100/-
0063 0230 0920 1328 1590 4835 5013
8036 9570 9662
6th Prize Rs.50/-
0075 1415 3602 5071 6639 7991 9042
0373 1555 3608 5162 6660 8108 9294
0429 1774 3724 5345 6667 8114 9301
0460 2121 3873 5399 6731 8153 9302
0544 2130 4089 5475 6889 8159 9498
0546 2176 4150 5517 6893 8386 9577
0632 2369 4239 5523 6959 8396 9683
0729 2416 4249 5608 7006 8431 9736
0797 2475 4423 5745 7408 8482 9817
0828 2621 4426 5915 7543 8520 9921
0884 2668 4576 6198 7566 8552
0895 2784 4621 6329 7682 8559
1046 3042 4709 6352 7689 8737
1293 3465 4986 6430 7724 8894
1411 3490 4992 6520 7741 8980

# ఢిల్లీ యాత్ర తాత్పర్యం?

తగ్గించుకున్నట్టుగా చెబుతున్నారు. పవన్‌కల్యాణ్ ఎప్పుడూ అపాయింట్‌మెంట్లు అడగరు మహా అయితే ఏడాదికోసారి అడుగుతారేమో. అదీ కూడా రాష్ట్ర రాజకీయాలపై చర్చించడానికే తాను రిక్వెస్ట్ చేస్తే ప్రధాని అపాయింట్‌మెంట్ ఇస్తారన్న నమ్మకంతో గతంలో చేనేతల్ని ఢిల్లీకి తీసుకెళ్తానని పవన్ మాటిచ్చారు కానీ అపాయింట్‌మెంట్ గగనం కావడంతో ఆ హామీని నెరవేర్చలేకపోయారు ఢిల్లీకి వెళ్తే బిజెపిలో టాప్ టు ఇద్దరూ అపాంట్‌మెంట్లు ఇవ్వకపోవడంతో రాష్ట్ర బిజెపి నేతల్ని తక్కువ చేసి..తమ దగ్గరకు వస్తే తాము ఎందుకు ప్రాధాన్యం ఇస్తామన్న సంకేతాల్ని పంపినట్లయిందన్న వాదన వినిపిస్తోంది. పవన్‌కల్యాణ్, నాదెండ్ల మనోహర్ ఢిల్లీ పర్యటన సమయంలో బిజెపి సోషల్ మీడియా టీం ఢిల్లీలోనే ఉంది పవన్ కంటే ముందే వారితో నడ్డా భేటీ అయ్యారు. రాష్ట్ర రాజకీయాలపైనా చర్చించారు తర్వాత పవన్‌తో నడ్డా భేటీ అయ్యారు ఈ రెండు సమావేశాలు తర్వాత బిజెపి నేతలకు ఓ క్లారిటీ వచ్చింది అదేమిటన్నది స్పష్టంగా చెప్పకపోయినా తాము ఎవరినో ఓడించడానికి లేదో ఎవరినో గెలిపించడానికి రాజకీయాలు చేయడంలేదని.. తామే అధికారంలోకి రావాలనుకుంటున్నామని స్పష్టత ఇచ్చారు. ఎలా చూసిన పవన్‌కల్యాణ్ విషయంలో బిజెపి హైకమాండ్ తమ అసలైన రాజకీయాన్ని ప్రారంభించిందని అంటున్నారు.

# బ్రాండ్ అంబాసిడర్

సంగమేశ్వర జోడు లింగాల స్వామి ఆలయాన్ని లోకేష్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం సాయంత్రం గార్లదిన్నె మండలంలోని కోటంకవద్ద శింగనమల నియోజకవర్గంలోకి ప్రవేశించింది. కూడేరు మండలంలో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఆధ్వర్యంలో పాదయాత్రకు భారీ ఏర్పాట్లు చేయగా, గార్లదిన్నె మండలంలో టిడిపి టూమెన్ కమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, మరో నేత బండారు శ్రావణి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. శుక్రవారం రోజు గార్లదిన్నెలో నిర్వహించే భారీ బహిరంగ సభలో లోకేష్ ప్రసంగించనున్నారు. ఈ నేపథ్యంలో గురువారం జరిగిన వివిధ కార్యక్రమాల్లో నారా లోకేష్ మాట్లాడుతూ.. టిడిపి హయాంలో డ్రిప్ సౌకర్యం పెద్ద ఎత్తున ఇవ్వడం వల్లే ఎక్కడ చూసినా పచ్చని పొలాలు కనిపిస్తున్నాయన్నారు. డ్రిప్ పరికరాలకు ఎక్కువ సబ్సిడితోనే రైతులకు టిడిపి అందించిందన్నారు. టిడిపి గెలిచిన వెంటనే వన్‌టైమ్ సెటిల్‌మెంట్ చేసి ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు చెల్లిస్తామన్నారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే నియోజకవర్గం వారీగా బిసిలకు రెసిడెన్షియల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తామన్నారు. టిడిపి హయాంలో అనేక బిసి కార్పొరేషన్ల ద్వారా బిసిలను ఆదుకున్నామని వైఎస్సార్సీ హయాంలో బిసిలకు ఏమి జరగలేదన్నారు. టిడిపి వల్లనే బిసిలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు ఇచ్చామని, వైఎస్ జగన్ సీఎం అయ్యాక 10 శాతం తగ్గించి 16,500 పదవులను బిసిలకు దూరం చేసి రాజకీయంగా దెబ్బకొట్టారన్నారు.

# రేపు తిరుపతికి 'వందే భారత్'

ముంబై, కన్యాకుమారి, వారణాశి, మైసూరు, కేరళ( తిరువనంతపురం),యశ్వంత్‌పూర్,బెంగుళూరు, చెన్నై, షిర్డీ,గోవా, దేశరాజధాని నగరం ఢిల్లీ ,విశాఖపట్నం ఇలా 70వరకు తిరుపతి రైల్వేస్టేషన్‌కు రోజూ వస్తున్నాయి. యాత్రికుల రద్దీ, తిరుపతి ప్రాధాన్యతతో అంతర్జాతీయ రైల్వేస్టేషన్‌గా కోట్లాదిరూపాయలు వ్యయంతో ఆధునీకరిస్తున్నారు. ఈ సమయంలో రైల్వేశాఖ విద్యుత్‌తో మరింత వేగంగా నడిచే 'వందేభారత్ రైలు'ను రేపు సికింద్రాబాద్-తిరుపతి మధ్య నడపనుంది. ఈ తొలివందేభారత్ రైలు తిరుపతికి శనివారం మధ్యాహ్నం చేరుకోనుంది. ఇందుకు అవసరమైన ఏర్పాట్లు, చర్యలు తిరుపతి రైల్వేస్టేషన్ అధికారులు,గుంతకల్లు డివిజన్ అధికారులు స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. ఈ రైలు కేవలం 8గంటల వ్యవధిలోనే తిరుపతి-సికింద్రాబాద్ మధ్య ప్రయాణం సాగించనుంది. దీనివల్ల చాలా డిమాండ్ యాత్రికుల నుంచి ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# వందేభారత్ తాజా వేళలు

**గుంతకల్లు రైల్వే, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల ప్రజల సౌకర్యార్థం, ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఈనెల 8న ప్రారంభించనున్న సికింద్రాబాద్-తిరుపతి-సికింద్రాబాద్ వందే భారత్ హై స్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులకు సంబంధించిన రాకపోకల వివరాలను వెల్లడిస్తూ న్యూ ఢిల్లీలో రైల్వే బోర్డు తాజాగా గురువారం సాయంత్రం ఆదేశాలు జారీ చేసింది. ఈ నెల 08న, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో అట్టహాసంగా జరిగే కార్యక్రమంలో సికింద్రాబాద్ నుంచి తిరుపతి వెళ్లే వందేభారత్ ఎక్స్‌ప్రెస్ ప్రారంభోత్సవ రైలు వేళలు ఇలా ఉన్నాయి. ఈనెల 08న శనివారం ఉదయం 11:30 సికింద్రాబాద్ నుంచి బయల్దేరి, చర్లపల్లి 11:45/50, నల్గొండ మధ్యాహ్నం 1:05/10, మిర్యాలగూడ 01:40/45, పిడుగురాళ్ల 02-30/35, గుంటూరు 3:35/45, తెనాలి సాయంత్రం 4:15/20, బాపట్ల 4:50/55, చీరాల 05/10/15, ఒంగోలు 05-50/55, నెల్లూరు 07:10/15, గూడూరు 07:35/40, తిరుపతికు రాత్రి 09:00 గంటలకు చేరుకుంటుంది.

**రెగ్యులర్ సర్వీసులు :**

మంగళవారం మినహా వారంలో ఆరు రోజులు మాత్రమే తిరిగే సికింద్రాబాద్- తిరుపతి- సికింద్రా బాద్ వందే భారత్ హై స్పీడ్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు. ఈ నెల 9నుంచి తిరిగే రెగ్యులర్ సర్వీసులను సంబం ధించిన రాకపోకల తాజా వేళల వివరాలను సైతం రైల్వే బోర్డు గురువారం సాయంత్రం జారీ చేసిన ఆదేశాలమేరకు వివరాలు ఇలా ఉన్నాయి. తిరుపతి నుంచి సికింద్రాబాద్‌వెళ్లే నెంబర్ 20702 వందేభారత్ రైలుతిరుపతి నుంచి మధ్యాహ్నం 3:15 గంటలకు బయల్దేరి, నెల్లూరు 05:19/20, ఒంగోలు 06:29/30, గుంటూరు 07:45/50, నల్గొండ 10:09/10, సికింద్రాబాద్‌కు రాత్రి 11:45 గంటలకు చేరుకుంటుంది. అలాగే ఈ నెల 10 నుంచి సికింద్రాబాద్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 20701 వందేభారత్ రైలు సికింద్రాబాద్ నుంచి ఉదయం 6:00 గంటలకు బయల్దేరి నల్గొండ 7:19/20, గుంటూరు 9:45/50, ఒంగోలు 11:09/10, నెల్లూరు 12:29/30, తిరుపతికు మధ్యాహ్నం 2:30 గంటలకు చేరుకుంటుంది.

## వారం - వర్జ్యం

7-4-2023 శుక్రవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
చైత్ర మాసం, కృష్ణ పక్షం, కార్తి రేవతి
పాడ్యమి ఉ.09-59; చిత్త మ.01-23
వర్జ్యం రా.07-04 ల 08-41
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** వృత్తి రంగాల్లో వున్నవారికి ధన లాభం. వ్యాపారులకు పోటీ అధికం.

**వృషభం:** రుణాలు చేయాల్సి వస్తుంది. వ్యాపారులకు యథాతథంగా ఉంటుంది.

**మిథునం:** భాగస్వామ్య వ్యాపారులు విడిపోతారు. రుణాలు లభిస్తాయి.

**కర్కాటకం:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు శ్రమ అధికం.

**సింహం:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ప్రయత్నాలు ఫలిస్తాయి.

**కన్య:** విద్యార్థులకు శ్రమ అధికం. వృత్తి రంగాల్లో వున్నవారికి రుణాలు లభిస్తాయి.

**తుల:** విద్యార్థులకు విజయం లభిస్తుంది. శత్రువులపై విజయం సాధిస్తారు.

**వృశ్చికం:** ఉద్యోగులకు ధన లాభం. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**ధనుస్సు:** సోమరితనం దరిచేరనివ్వకండి. వృత్తి ఉద్యోగులకు బాగుంటుంది.

**మకరం:** శక్తి సామర్థ్యాలకు గుర్తింపు లభిస్తుంది. ఉద్యోగులకు పదోన్నతి.

**కుంభం:** ప్రయాణం లాభిస్తుంది. కోర్టు వ్యవహారాలకు హాజరు కావాల్సి వస్తుంది.

**మీనం:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. వ్యాపారులకు పోటీ ఉంటుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# నగదు రహిత వైద్యసాయం రూ.5లక్షలు చేయండి

## టిటిడి ఉద్యోగుల విజ్ఞప్తి



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** రాష్ట్రంలోనే మినీ సచివాలయంగా దాదాపు 7వేల మందిపైచిలుకు ఉద్యోగులతో నడుస్తున్న ప్రపంచ ప్రసిద్ధ ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో వివిధ హోదాల్లో పలు విభాగాల్లో సేవలందిస్తున్న ఉద్యోగులకు నగదు రహితవైద్యసాయం పెంచాలని ఉద్యోగ సంఘాల జెఏసి పదేపదే విజ్ఞప్తి చేస్తోంది. ఇప్పటివరకు 3లక్షలు రూపాయలుగా ఉన్న ఈ సదుపాయాన్ని మరింతగా పెంచాలని ఉద్యోగులు డిమాండ్‌చేస్తున్నారు. ప్రస్తుతం తిరుపతిలో స్విమ్స్ సూపర్‌స్పెషాలిటీ ఆస్పత్రిలో టిటిడి ఉద్యోగులకు వారి కుటుంబసభ్యులకు ప్రత్యేక వైద్యం సదుపాయం ఉందని, మరో కార్పొరేట్ ఆస్పత్రికి కూడా ఈ సదుపాయం వర్తింపజేయాలని పట్టుబడుతున్నారు. ఈ విషయంగా ఇప్పటికే పలుమార్లు టిటిడి పాలకమండలి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డిని కలిసి విజ్ఞప్తి చేసిన సందర్భాలు ఉన్నాయి. ఏడుకొండల శ్రీవేంకటేశ్వర స్వామి కొలువైన తిరుమలకు స్వామివారి దర్శనార్థం దేశంలోని అన్నిప్రాంతాలనుంచి వస్తున్న భక్తుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నారు. భక్తుల సంఖ్యకు తగ్గట్లు అంకితభావంతో, సేవాభావ సేవలందిస్తున్న తిరుమల తిరుపతి దేవస్థానంలో ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యతనిచ్చే దిశగా పాలకమండలి, అధికారులు చొరవచూపాలని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి.

ఉద్యోగుల సేవలతోనే భక్తుల రద్దీ పెరిగినా సంతృప్తికరంగా స్వామివారిని దర్శించుకునేలా సదుపాయాలు కల్పిస్తున్నారని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో 2023-24 వార్షిక బడ్జెట్‌నూ కూడా భారీ అంచనాలతో 4,411.68కోట్ల రూపాయలతో రూపొందించి ఆమోదించిన విషయం విదితమే. ఇందులో 194.10కోట్ల రూపాయలు టిటిడి ఆస్పత్రులు, వైద్యశాలలు, స్విమ్స్,బర్డ్‌కు మందుల కొనుగోళ్లు, వైద్యపరికరాలకు కేటాయించారు. ఈ మొత్తాన్ని కూడా పెంచాలనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గతంలో కరోనా వైరస్ వ్యాప్తి సమయంలో తిరుమలకు భక్తులను అనుమతించి స్వామివారి దర్శనాలు చేయించడంలో అధికారులకు అన్ని విధాలా ఉద్యోగులు, సిబ్బంది సహకరించారనే వాదన వినిపిస్తున్నారు. మూడేళ్ల క్రిందట కరోనా సమయంలో వెయ్యిమంది వరకు ఉద్యోగులు, సిబ్బంది, అర్చకులు వైరస్ బారిన పడినపుడు వైద్యఖర్చులు ఉద్యోగులు తమ సొంత నిధుల నుంచి వెచ్చించారనేది బహిరంగంగా చెబుతున్నారు.

అప్పట్లో కొంతవరకు టిటిడి సహకరించినా వైద్యంకోసం ఉద్యోగులు తొలుత తమ జేబుల్లోంచి ఖర్చుపెట్టుకున్నారనేది ఆవేదన. టిటిడిలో పనిచేస్తున్న ఉద్యోగులు అనారోగ్యం బారిన పడితే మెరుగైన వైద్యంకోసం అత్యాధునిక వైద్య చికిత్సలకు తిరుపతి స్విమ్స్ ఆస్పత్రితోబాటు బర్డ్ ఆస్పత్రి, ఇంకా బెంగుళూరు. హైదరాబాద్, చెన్నై నగరాల్లో కార్పొరేట్ ఆస్పత్రులను రెఫరెల్ ఆస్పత్రులుగా టిటిడి గుర్తించింది. గుర్తించిన ఆస్పత్రుల్లో ఉద్యోగుల నగదు రహిత వైద్యంకోసం స్లాబ్‌ను 3లక్షల రూపాయలు నుంచి ఐదులక్షల రూపాయలు పెంచాలనే అభిప్రాయాన్ని వెలిబుస్తున్నారు. ఈ విషయమై రానున్న పాలకమండలి సమావేశంలో చర్చించి తగిన నిర్ణయం తీసుకోగలరనే అభిప్రాయం ఉద్యోగసంఘాల్లో వ్యక్తమవుతోంది.



కుప్పంలో విలేకరుల సమావేశంలో ప్రసంగిస్తున్న ఎపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్

# దేశంలో మోడీ, అమిత్‌షాల రహస్య అజెండా అమలు

## ఎపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్

**కుప్పం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త :** దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని ప్రధాని మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాల రహస్య అజెండాలను దేశంలో అమలు చేస్తున్నారని ఎపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్ విమర్శించారు. గురువారం కుప్పంలో ఆయన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం డిసిసి అధ్యక్షుడు డా॥ బిఆర్ సురేష్‌బాబుతో కలసి పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారులకు దన్నుగా నిలుస్తోందని ఆ పార్టీకి నిధులు ఇచ్చే వారికి సహకరిస్తున్నారని పేర్కొన్నారు. దేశంలో ఆర్‌ఎస్‌ఎస్ వ్యూహాలతో బిజెపి వైషమ్యాలు పెంచి దేశాన్ని విచ్ఛిన్నకరం చేయాలని చూస్తోందన్నారు. గతంలో లేని విధంగా తీవ్ర మత ఘర్షణలు జరుగుతున్నాయన్నారు. బిజెపి ప్రభుత్వం దేశభక్తి ముసుగులో ఫాసిస్ట్ భావాలు ప్రదర్శిస్తోందని ఆరోపించారు. దేశాన్ని అదానీ లాంటి కొంతమంది పెట్టుబడిదారుల గుప్పెట్లో పెట్టారన్నారు. అదానీకి రైల్వేలు, ఎయిర్‌పోర్టులు, పోర్టులు కట్టబెట్టారన్నారు. అదానీ షెల్ కంపెనీలకు 20వేల కోట్ల పెట్టుబడులు ఎలా వచ్చాయని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పార్లమెంట్‌లో అడిగిన ప్రశ్నకు ఇంతవరకు సమాధానం లేదన్నారు. హిడెన్ బర్గ్ సంస్థ అదానీ అక్రమాలు బయటపెట్టడంతో ఆయన సంపద 17లక్షల కోట్లకు పడిపోయిందన్నారు. అదానీ ఉత్తరాది కంపెనీలా వ్యవహరిస్తున్నారన్నారు. బిజెపి ప్రభుత్వ పాలనలో రాజ్యాంగ బద్ధ సంస్థలు పనిచేయడం లేదన్నారు. ఇడి, సిబిఐ, ఎన్నికల కమీషన్లను చివరకు న్యాయ వ్యవస్థలను సైతం గుప్పెట్లో పెట్టుకున్నారని ఆరోపించారు. రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడం దారుణమన్నారు. రాజ్యాంగం, దేశం, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ పార్టీ పోరాటం సాగిస్తుందన్నారు. త్వరలోనే జిల్లా కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమం చేపడ్తామన్నారు. ఈనెల 24వ విజయవాడలో భారీసభ నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో అధికార వైఎస్సార్సీ ప్రధాని మోడీకి మోకరిల్లిందన్నారు. ఎపికి ప్రత్యేక హోదా, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజ్ వంటివి రాలేదన్నారు. సిఎం జగన్, ప్రతిపక్ష నేత చంద్రబాబులతో ఒరిగింది ఏమీ లేదన్నారు. బిజెపి అంటే బాబు, జగన్, పవన్ అని పేర్కొన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్సీ, తెదేపా, జనసేన పార్టీలతో ప్రయోజనం లేదన్నారు. రాహుల్‌గాంధీ సస్పెన్షన్‌పై ఈ పార్టీలు కనీసం స్పందించడం లేదన్నారు. వీరికి బాధ్యత లేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్‌ను వీడి వైఎస్సార్సీలో చేరిన నేతలను తిరిగి తాము ఆహ్వానిస్తున్నామని వైఎస్సార్సీలో బానిసలుగా ఉండవద్దని పేర్కొన్నారు. చిత్తూరు జిల్లాలో మైనింగ్, మట్టి మాఫియా రాజ్యమేలుతోందన్నారు. సమావేశంలో నేతలు వెంకటరమణ, రాజారాం, మురుగన్, ఇనాయతుల్లా, జయరాం, పళని, రంగప్ప, కేశవరాజు, ప్రమోద్, బాలాజీ, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.



## నేడు డయల్ యువర్ 'టిటిడి ఇఒ'

**తిరుమల, ఏప్రిల్ 6 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమలకు వచ్చిన భక్తులకు వెంకన్న దర్శనంలో గానీ, వసతి కల్పనలో ఎదురైన అనుభవాలు, ఇబ్బందులు, తమతమ సూచనలు, సలహాలు తెలిపేందుకు నేడు శుక్రవారం తిరుమలలో "డయల్ యువర్ ఇఓ"కార్యక్రమం జరగనుంది. దేశవిదేశాల్లోని భక్తులు తమతమ ఫిర్యాదులు, సూచనలను శుక్రవారం ఉదయం 9నుంచి 10గంటల వరకు 0877-2263261 నంబర్‌కు ఫోన్‌ద్వారా నేరుగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డితో మాట్లాడే అవకాశం కలుగుతుంది.

## ప్రభుత్వ వాహనాలకు కొత్త రిజిస్ట్రేషన్ నంబరు!

**విజయవాడ,ఏప్రిల్6,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రభుత్వ వాహనాలకు కొత్త రిజిస్ట్రేషన్ నెంబరు తీసుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు సంబంధించి రవాణాశాఖ ప్రాథమిక నోటిఫికేషన్‌ను జారీ చేసింది.ఇకపై ప్రభుత్వ వాహనాలకు ఏపీ40జి అనే కొత్త రిజిస్ట్రేషన్ నంబరు ఇచ్చేందుకు వీలుగా మోటారు వాహనాల చట్టంలో సవరణ చేసేందుకు నోటిఫికేషన్ విడుదల చేసింది.నూతనంగా ప్రభుత్వం కొనుగోలు చేసే వాహనాలకు ఇకపై ఈ సిరిస్‌తో నంబర్లుకు కేటాయించనున్నారు.వివిధ అవసరాల రీత్యా ప్రభుత్వం కొనుగోలుచేసే వాహనాలకు ఇకపై సిరీస్ నెంబర్లను కేటాయించనున్నారు. వివిధ అవసరాల రీత్యా ప్రభుత్వం కొనుగోలు చేసే వాహనాలకు ఇకపై 40 సిరిస్‌ను ఇవ్వనున్నట్లు నోటిఫికేషన్‌లో ప్రభుత్వం పేర్కొంది.2018 చివరి నుంచి ప్రైవేటు వాహనాలకు రవాణా శాఖ 39 సిరిస్‌ను జారీ చేసింది. ప్రభుత్వ,ప్రైవేటు వాహనాలకు వేరు చేసేలా ఇకపై ఈ కొత్త సీరిస్‌ను తీసుకుని వచ్చారు.దీనిపై అభ్యంతరాలు సూచనలు, సలహాలను కోరుతున్నట్లు నోటిఫికేషన్‌లో రవాణాశాఖ పేర్కొంది.

## ట్రిపుల్ ఐటీలో ప్రమాదవశాత్తు శానిటరీ కార్మికుడు మృతి

**నర్సాపురం - ప్రభాతవార్త:** నూజివీడ పట్టణంలోని ట్రిపుల్ ఐటీ క్యాంపస్‌లో శానిటరీ కార్మికునిగా విధులు నిర్వర్తిస్తున్న యలమందల గ్రామానికి చెందిన ముళ్లపూడి ప్రసాదరావు (30) ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందాడు. అప్పటి వరకు క్లీనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించి, భోజనానికి వచ్చి కూర్చోగా, హఠాత్తుగా పడిపోవడంతో సమీపంలోని నూజివీడు ఏరియా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మార్గమధ్యలో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఏడు నెలల బాబు ఉన్నట్లు స్థానికులు తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి పట్టణ సీఐ ఎంవీవీఎస్‌ఎన్.మూర్తి కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

## తిరుమలలో బ్రిడ్జిపై నుంచి దూకిన మతిస్థిమితంలేని వ్యక్తి

**తిరుమల, ఏప్రిల్ 6ప్రభాతవార్తప్రతినిధి:** మతిస్థిమితంలేని వ్యక్తి తిరుమలకొండపై బ్రిడ్జిపై నుండి దూకి గాయాలకు గురైన సంఘటన గురువారం మధ్యాహ్నం లేపాక్షికూడలివద్ద జరిగింది. తెలంగాణ వాసిగా చెబుతున్న మహేష్ కుటుంబ సభ్యులతో కలసి తిరుమలకువచ్చాడు. వెంకన్న దర్శనానంతరం లేపాక్షి కూడలి వద్ద వుండగా ఉన్నఫళంగా 20అడుగుల ఎత్తు బ్రిడ్జినుంచి క్రిందకు దూకేశాడు. దీంతో అక్కడే ఉన్న భద్రత సిబ్బంది గమనించి పట్టుకునేలాపు తీవ్రంగా గాయపడ్డాడు. భద్రత సిబ్బందికిగాయాలయ్యాయి. అశ్వనీకి తరలించారు.

# ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నాం

## చేసిన మంచిని ప్రజలకు వివరిద్దాం

### అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్‌ను చూపుతున్న ఎమ్మెల్యే అనంత

**అనంతపురం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త బ్యూరో:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నామని మనం చేసిన మంచిని ప్రతి ఇంటికీ వెళ్లి వివరిద్దామని అనంతపురం అర్బన్‌ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. నగరంలోని రాయల్ ఫంక్షన్ హాల్‌లో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంపై కార్పొరేటర్లు, సచివాలయ కన్వీనర్లు, వైఎస్సార్సీ నేతలు, కార్యకర్తలతో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పార్టీనేతలను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. వైఎస్సార్సీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి 90 శాతం పైగా హామీలను అమలు పరిచామన్నారు. గత ప్రభుత్వానికి భిన్నంగా మాప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతోందన్నారు. పింఛన్ల కోసం గతంలో రోజుల తరబడి ఎదురు చూసే పరిస్థితి ఉండేదని, ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టిన సచివాలయ వార్డు వాలెంటీర్ వ్యవస్థ ద్వారా 1వ తేది తెల్లవారు జామునే గడప వద్దకే పింఛన్లు అందుతున్నాయన్నారు. అదే విధంగా నగరంలో రూ.600 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, ఆటోలు కూడా వెళ్లని చిన్న సందుల్లో కూడా సిమెంట్ రోడ్లు వేయించామన్నారు.

నగరం మీదుగా ఫోర్‌లైన్ రోడ్డు ఏర్పాటు చేశామని వివరించారు. మన ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రతిపక్షాలు అసత్య ప్రచారాలు చేస్తున్నారని వాటిని సమర్థవంతంగా తిప్పికొడదామన్నారు. మా నమ్మకం నువ్వే జగన్‌కార్యక్రమంలోభాగంగా డోర్‌టూ డోర్ కార్యక్రమాన్ని నిర్వహించి గత ప్రభుత్వానికి మన ప్రభుత్వానికి ఉన్న తేడాను వివరించాలని సూచించారు. మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్సీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, నగర అధ్యక్షుడు చింతా సోమశేఖర్‌రెడ్డి, అహుడా ఛైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, జెసిఎస్ కన్వీనర్లు, ఆలమూరు శ్రీనివాస్‌రెడ్డి, కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, చింతకుంట మధు, లక్ష్మన్న, పార్టీ అనుబంధ సంఘాల రీజనల్ కోఆర్డినేటర్లు రమేష్ గౌడ్, రిలాక్స్ నాగరాజు, అనుబంధ సంఘాల జిల్లా అధ్యక్షులు ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి, సైఫుల్లా బేగ్, శ్రీదేవి, మార్కెట్‌యార్డు వైస్ ఛైర్మన్ ఓబిరెడ్డి, మహిళా నగరాధ్యక్షురాలు కృష్ణవేణితోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న ముత్యాలమ్మ ముగ్గు

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ముత్యాలమ్మ ఆలయంలో జాతర సంబరాలు గురువారం మిన్నుముట్టాయి. విశేష సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఒక్కొక్క రోజు ఒక్కొక్క ప్రత్యేకతలుగా అమ్మవారికి అలంకారాలు జరిపారు. ఇక్కడ జాతర సంబరాలకు సంబంధించి ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు, ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు చక్కటి ప్రణాళిక రూపొందించారు. ఆలయంలో జాతర సందర్భంగా 'ముత్యాలమ్మ ముగ్గు' లో అమ్మవారి రూపాన్ని ప్రతిబింబిపజేసారు. కళాకారులు అమ్మవారి రూపాన్ని కళ్ళకు కట్టినట్లు రంగులతో తీర్చి దిద్దారు.

**భక్తిశ్రద్ధలతో ఉత్సవాలు:**

మూడు రోజుల పాటు సాంప్రదాయ పద్దతుల్లో అమ్మవారి జాతరను వైభవంగా నిర్వహించారు. స్థానికంగా గ్రామదేవతగా శక్తి స్వరూపిణిగా భక్తజన కొంగు బంగారంగా ముత్యాలమ్మ కొలువు దీరి భక్తజనాలను అనుగ్రహిస్తున్నారు. ఏడు గంగమ్మల్లో ఒక గంగమ్మగా కొలువుదీరి అమ్మవారి భక్తజనాన్ని కటాక్షిస్తున్నారు. శక్తిస్వరూపిణి అయిన అమ్మవారిని మంగళ, శుక్ర, ఆదివారాల్లో ఉపవాస దీక్షలతో మహిళలు కొలుస్తూ తమ కోర్కెలను నెరవేర్చుకుంటున్నారు. భక్తజనాల కోర్కెలను అమ్మవారు మన్నిస్తూ కోరిన కోర్కెలను తీర్చే కల్పవల్లిగా బాసిల్లుతుంది. భక్తజన బాంధవిగా బాసిల్లుతున్న అమ్మవారి ఆలయంలో జాతర ఉత్సవాలను వైభవంగా ప్రత్యేక సాంప్రదాయ పద్దతుల్లో నిర్వహించడం ఇక్కడ ప్రత్యేకత. అన్ని చోట్ల జాతర ఉత్సవం అంటే మూలవిరాట్టుకు అభిషేకం చేసి ఉత్సవ మూర్తిని మూలస్థానంలో నిలిపి జాతర నిర్వహించడం ఆనవాయితీ. అయితే ఇందుకు భిన్నంగా ముత్యాలమ్మ ఆలయంలో అమ్మవారి మూలవిరాట్టుకు ఎదురుగా అమ్మవారి వివిధ రూపాల్లో ముగ్గుగా తీర్చిదిద్ది పూజలు నిర్వహించి జాతర జరపడం ప్రత్యేకంగా చెప్పుకోవాలి. గ్రామీణ కులవృత్తుల మేళవించిన విభిన్న వారసత్వపు సాంప్రదాయాలకు ఈ జాతర అద్దం పడుతుంది. నేటి తరానికి సాంప్రదాయ వారసత్వపు చరిత్ర తెలియడం లేదు. నాటి ఈ సాంప్రదాయాలు నిగూఢమైన ఎన్నో విశేషాలతో కూడిన విజ్ఞానానికి నిదర్శనంగా చెప్పవచ్చు.

**నిత్యసేవలు:**

ముత్యాలమ్మ జాతర సందర్భంగా ముత్యాలమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న జాతర సందర్భంగా గురువారం ఆలయం తరపున నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేసారు.ఇక ఎప్పటికప్పుడు భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయాల ఇన్‌చార్జి లక్ష్మయ్య, దుర్గా ప్రసాద్‌ల పర్యవేక్షణలో పరిశీలించారు. రాత్రి అమ్మవారిని దేదీప్యమానంగా అలంకరించి సప్పరంలో ప్రతిష్టించి గ్రామోత్సవం నిర్వహించారు.ఈ ఉత్సవం పట్టణంలోని నాలుగు మాడావీధుల్లో సాగింది.ఒరెండేళ్ళ తరువాత భక్తుల భాగస్వామ్యంతో జాతరను భారీ ఎత్తుననిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి కొందరు భక్తులు విరాళాల రూపంలో నగలను అందించారు.

# మోక్ష సాధనకు సద్గురువులను ఆశ్రయించాలి!

## కాశీ పీఠాధిపతి దివ్యచైతన్య స్వామి



సభావేదిక మీద మాట్లాడుతున్న కాశీ రాజరాజేశ్వరి పీఠాధిపతి

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 6ప్రభాతవార్త:** మానవ జన్మ మహోన్నతమైనదని ఈ జన్మలో ప్రతిక్షణం మోక్షసాధనకు సత్‌గురువుల సత్సంగమం కోసం పరితపించాలని కాశీ రాజరాజేశ్వరి మఠం పీఠాధిపతి దివ్యచైతన్య స్వాములు పిలుపు నిచ్చారు. ఇక్కడి శుకబ్రహ్మాశ్రమంలో జరుగుతున్న గురుదేవులు పూజ్యశ్రీ విద్యాప్రకాశానందగిరి స్వామి 25వ పుణ్యారాధన, 110వ జన్మదినోత్సవం, ఆశ్రమ 73వ వార్షికోత్సవం సందర్భంగా ఐదు రోజుల ధార్మిక కార్యక్రమాలను ఏర్పాటు చేసారు.ఈ ఏర్పాట్లను ఆశ్రమ వృద్ధ పీఠాధిపతి విద్యాస్వరూపానందగిరి స్వామి పర్యవేక్షణలో పీఠాధిపతి సంపూర్ణానందగిరి స్వామి అధ్యక్షతన జరుగుతున్నాయి. గురువారం ఆశ్రమ ఆవరణలోని జగద్గురు ప్రవచన వేదిక మీద దేశ నలుమూలల నుంచి వచ్చిన ఆశ్రమాధిపతులు, పీఠాధిపతుల సత్సంగమం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా పీఠాధిపతి సంపూర్ణానందగిరి స్వామి మాట్లాడుతూ సమాజంలో రోజు రోజుకు సామాజిక విలువలు నశిస్తున్నాయన్నారు.దీనికి కారణం మనలో ధార్మికత లోపించటమే అన్నారు. మానవుడు తన జన్మరహస్యాన్ని తెలుసుకోలేక ఉదయం లేచి నప్పటి నుంచి నిద్రించే వరకు 'సంపాదన సంపాదన, సంపాదనం'టూ తమ కాలాన్ని వెచ్చిస్తున్నారని దాంతో తనను భగవంతుడు ఎందుకు పుట్టించాడనే సత్యాన్ని మరచి పోతున్నారన్నారు. మానవుల్లో నిగూఢంగా ఉన్న ఆధ్యాత్మిక శక్తిని తట్టి లేపటానికే ఇలాంటి సాధుసమ్మేళనాలు, సత్సంగమ సభలు ఉపయోగపడతాయని వివరించారు.

**జీవితంలో సగంనిద్రకు సరిపోతుంది: దివ్యచైతన్య**

శుకబ్రహ్మాశ్రమంలో జరుగుతున్న ధార్మిక కార్యక్రమాలు, సభల్లోభాగంగా గురువారం ఉదయం సభా కార్యక్రమాల్లో భాగంగా కాశీ రాజరాజేశ్వరి మఠం పీఠాధిపతి దివ్యచైతన్య స్వాములు హిందీలో తన అనర్గళ ఉపన్యాసం ఇచ్చారు. ఆయన మానవ జీవితం గురించి వివరిస్తూ మానవ జన్మ వందేళ్ల సుదీర్ఘమైనదని భావిస్తామన్నారు.కానీ జీవితంలో మానవుడు సగ భాగం నిదురకే సరిపోతుందన్నారు. గతంలో కేవలం రాత్రి వేళల్లోనే నిద్రించే వారని ప్రస్తుతం పగలు రేయి కూడా నిద్రపోతూ తమ జీవితరహస్యాన్ని తెలుసుకోలేక పోతున్నారన్నారు. ఇది తెలియజేసేందుకు ఇలాంటి సనాతన సభలు ఎంతో ఉపయోగ పడతాయన్నారు. బాల్యం వృద్ధాప్యంకు 25శాతం సరిపోతుందన్నారు. మిగిలిన 25శాతం కాలంలో మనం ఎంత కాలం జీవిస్తామో తెలియదు కానీ ఇహపర సుఖాల కోసం మనం పడే తాపత్రయం అంతా ఇంతా కాదన్నారు. మన జీవితానికే కాకుండా మరో ఐదారు తరాల కోసం సంపాదనలో పరుగులు తీస్తూ ఉన్నామన్నారు. గాలి బుడగ లాంటి జీవితం సత్యాన్ని మానవుడు గ్రహించేటట్లు చేసేది గురువు అన్నారు. ఆ గురు బోధనల కోసం ఆశ్రమాలను ఆశ్రయించకతప్పదన్నారు.ప్రతి క్షణాన్ని మోక్ష సాధన కోసం పరితపించాలని పరుగులు తీయాలన్నారు.భారతీయ సంప్రదాయాలు, సంస్కృతి మహోన్నత మైనదని వివరించారు. ఆశ్రమాలు పవిత్రమైన ఆధ్యాత్మిక కేంద్రాలని అక్కడ గురువు బోధనలతో మోక్షసాధనకు ప్రయత్నించాలని కాశీ మఠాధిపతి వివరించారు.ఈ సభలో స్వాముల హిందీ ప్రసంగాలను వశిష్టాశ్రమ పీఠాధిపతి స్వస్వరూపానందగిరి స్వామి తెలుగులో అనువదించారు. సభలో కాశి గంగామహల్ పీఠాధిపతి దేవానందగిరి స్వామి, కొక్కర చేడు శ్రీశంకరానందగిరి గురు సేవారశమాధిపతి గురుచరనానందగిరి స్వామిని, తదితరులు పాల్గొని తమ ప్రసంగాలను అందించారు.



# రూ. 160 కోట్లతో జి-20 సదస్సు పనులు

**విశాఖపట్నం, ఏప్రిల్ 6, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక సహకారంతో మహా విశాఖ నగరపాలక సంస్థ 160 కోట్లతో జి-20 సదస్సుకు సంబంధించి అభివృద్ధి పనులు చేపట్టినట్టు మేయర్ గొలగాని హరివెంకటకుమారి, మున్సిపల్ కమిషనర్ రాజాబాబు గురువారం ఇక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సదస్సు గతనెల 27 నుంచి 30 వరకూ బీచ్‌రోడ్డులోని రాడిసన్ బ్లూలో జరిగిన సంగతి తెలిసిందేనని వివిధ ప్రభుత్వ విభాగాలు సదస్సుకు సంబంధించి సుమారు 400 మౌలిక వసతులు కల్పించినట్లు పేర్కొంటూ సుందరీకరణ పనులకు 115.7 కోట్ల రూపాయులు వ్యయపరిచినట్టు చెప్పారు. విశాఖపట్నం, విమానాశ్రయం నుంచి భీమిలి వరకు 127 పనులకు 32.62 కోట్లు ఖర్చుచేశామని అదేవిధంగా ఫిషింగ్ హార్బర్ నుంచి పార్కు హోటల్ వరకు 8.11 కోట్లు ఇతర ముఖ్యమైన మార్గాల్లో 230 పనులకు గాను 70.72 కోట్లు ఖర్చు చేశామన్నారు. పనుల్లో ఎక్కడ నాసిరకం లేదని సదస్సులో వివిధ దేశాల ప్రతినిధులు పాల్గొనడంతో విశాఖపట్నం ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నగరాల జాబితాలో చేరిందన్నారు.

ఇప్పటికే 83.40 కోట్లతో 360 పనులు వివిధ దశల్లో ఉన్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎటువంటి నిధులు మంజూరు చేయ లేదని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 50 కోట్ల విడుదల చేసిందని మిగిలిన మొత్తం త్వరలో ఇవ్వనుందని జీవీఎంసీ నోడల్‌ఏజెన్సీగా పనిచేసిందని పేర్కొన్నారు. విశాఖపట్నం గ్లోబల్ సిటీగా పురొందినట్లు తెలిపారు. తాటిచెట్లపాలెంలో 133 కుటుంబాలకు టిడ్కో ఇళ్లు ఇస్తామన్నారు. ఫుట్పాతులపై వ్యాపారాలు చేయరాదని వెండర్స్ జోన్లలో వ్యాపారాలు చేయాలని ఇందుకు సంబంధించి అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## 36వేలమంది భక్తులకు తుంబురుతీర్థం పుణ్యస్నానాలు

**తిరుమల,ఏప్రిల్ 6ప్రభాతవార్తప్రతినిధి:** ఫాల్గుణ పౌర్ణమి పర్వదినం గురువారం మధ్యాహ్నం వరకు కలియుగవైకుంఠం ఏడుకొండల్లోని తుంబురు తీర్థంలో 36వేలమంది భక్తులు పుణ్యస్నానాలాచరించేలా టిటిడి అధికారులు ఏర్పాట్లు చేశారు. రెండురోజులు పాటు తుంబురుతీర్థానికి అనుమతించి భక్తులకు సకలసౌకర్యాలు కల్పించారు. భక్తులకు నిరంతరాయంగా అల్పాహారం, అన్నప్రసాదాలు, పాలు,మజ్జిగ అందించారు. తిరుమల పోలీసు, టిటిడి విజిలెన్స్, అటవీశాఖ, ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది భక్తులకు చక్కటి సేవలందించడంతో ప్రశాంతంగా పుణ్యస్నానాలాచరించారు.

# ఆర్-5 జోన్ వ్యవహారంపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన అమరావతి ప్రాంత రైతులు

**విజయవాడ,ఏప్రిల్6,ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి ప్రాంత రైతులు ఆర్-5 జోన్ వ్యవహారంపై సుప్రీంకోర్టును ఆశ్రయించారు. రైతులు దాఖలు చేసిన పిటిషన్‌ను ప్రధాన న్యాయమూర్తి (సీజెఐ) ధర్మాసనం ఎదుట న్యాయవాది దామా శేషాద్రి నాయుడు ప్రత్యేకంగా కోర్టులో ప్రస్తావించారు.ఈ పిటిషన్‌పై ఈ నెల14వ తేదిన విచారణ చేపడతామని సుప్రీం కోర్టు తెలిపింది.ఈ నెల 10న ఈ పిటిషన్‌పై విచారణకు తీసుకోవాలని రైతుల తరపు న్యాయవాది శేషాద్రి నాయుడు న్యాయమూర్తిని అభ్యర్ధించారు. అందుకే పిటిషన్‌ను ఈ నెల 14న విచారణకు తీసుకుంటామని చెప్పారు. అమరావతి రైతులు ఇప్పటికే ఆర్-5 జోన్‌పై హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేసారు. అంతకు ముందు పెండింగ్‌లో వున్న కేసు లకు ఈ పిటిషన్ జతపర్చాలని రిజిస్ట్రీ హైకోర్టు ధర్మాసనం ఆదే శించింది. ఈ క్రమంలో ఈ పిటిషన్‌ను విచారించిన హైకోర్టు ధర్మాసనం ఇందుకు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన జిఒపై మధ్యాంతర ఉత్త ర్వులు ఇవ్వలేమని వెల్లడించింది.

రాష్ట్రంలో ఏ ప్రాంతానికిచెందిన పేదలకైనా రాజధాని అమరావతి లోని 900 ఎకరాల్లో ఇళ్ల స్థలాలు ఇచ్చేందుకు వీలుగా మాస్టర్ ప్లాన్‌లో మార్పులు చేస్తూ ఆర్-5 జోన్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

దీనిపైహైకోర్టులో రైతులు ఫిల్ దాఖలు చేసి, మధ్యంతర ఉత్తర్వులను కోరారు.అయితే హైకోర్టు నిరాకరించింది. ప్రభుత్వం చేపట్టే కార్యక్ర మాలపై తరచు న్యాయస్థానాన్ని ఆశ్రయించడం సరి కాదనేరీతిలో వ్యాఖ్యానించింది. అంతే కాకుండా రాజధానిలో ఇళ్లస్థలాలు ఇంకా కేటాయిం చకుండా ఎందుకు ఫిల్ వేసారని ప్రశ్నించింది.ఈ క్రమంలో రాజధాని రైతులు సుప్రీం కోర్టులో ఫిల్ దాఖలు చేసారు.

**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION**

TN No: 01/2023-2024/SE(WS)/EE-III(WS)/DB-III
Dt: 06.04.2023
No. of Works = 1 Value of Work - Rs.118.80 Lakhs
Downloading Starting Date: 07.04.2023
Tender Closing Date: 21.04.2023
Further Details at http://tender.apeprocurement.gov.in
O/o EE-III(WS) Cell No.81878 97599
For Commissioner

వార్త

ప్రకృతి ఒక విధంగానూ, విజ్ఞానం మరొక విధంగానూ ఎప్పుడూ, ఏనాడూ పొరపాటున కూడా చెప్పవు.

-ఎడ్మండ్ బర్క్

# ఉపేక్షిస్తే ఉపద్రవమే!

కాలానుగుణంగా చోటుచేసుకుంటున్న మార్పులు అవసరాలను ఎదుర్కొని పరిష్కారాలవైపు ఎలా అడుగులు వేయాలని రాజనీతిజ్ఞులు ఆలోచిస్తుంటే పరిష్కారంవైపు చూస్తూనే అందులో రాజకీయపరంగా ఎలా ప్రయోజనం పొందాలని రాజకీయ నాయకులు తపనపడుతుంటారు. ఇదేదో ఇప్పటికిప్పుడు ప్రారంభం కాలేదు. ఏనాటి నుంచో ఉన్నా తమ వ్యూహాలు, అభిప్రాయాలు ఆనాటి రాజకీయ నేతలు తమ అంతరంగాల్లోనే దాచుకొని విశాలహృదయంతో సమస్యలను పరిష్కారంవైపు అడుగులీడుతున్నట్లు కన్పించేవారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితులు లేవు. అధికారపక్షంలో ఉన్నవారిని ఇబ్బంది పెట్టేందుకు ప్రతిపక్ష నేతలు ప్రయత్నిస్తుంటే, అధికారంలో ఉన్నవారు ప్రతిపక్షంలో ఉన్నవారిని ఇరుకున పెట్టేందుకు ఏ అవకాశాన్ని విడిచిపెట్టడం లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా ఆ మాటకొస్తే ప్రపంచవ్యాప్తంగా మత్తు పదార్థాల వ్యాపారం రోజురోజుకు శృతిమించిపోతున్నది. ఈ వ్యాపార వినియోగాన్ని ఎలా ఉపయోగించుకోవాలని ఎవరికి వారు రాజకీయ కోణంలో ప్రయత్నం చేయడం దురదృష్టకరం. వాస్తవంగా చూసినా మాదకద్రవ్యాల వ్యాపారం ఇప్పటికిప్పుడు పుట్టుకొచ్చింది కాదు. ఏనాటి నుంచో కొనసాగుతున్నది. రోజురోజుకు పెరిగిపోతున్నది. మెక్సికో కేంద్రంగా రకరకాల మార్గాల్లో అన్ని దేశాల్లోకి ప్రవేశిస్తున్నది. యేటా కొకైన్, బ్రౌన్‌షుగర్ లాంటి మాదక ద్రవ్యాలు ప్రస్తుతం రెండు వేలకోట్ల టన్నుల వరకు సరఫరా అవుతున్నట్లు అనధికార అంచనా. లక్షలాది కోట్ల వ్యాపారానికి ఎగబాకింది. ఇంకా విస్తరిస్తూనే ఉంది. పెరిగిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని అమ్మకాల జోరు పెరుగుతున్నది. డార్క్‌నెట్ ద్వారా డ్రగ్స్ సరఫరా చేస్తున్న ముఠాలోని ఇద్దరు సభ్యులను ఇటీవల పోలీసులు పట్టుకున్నారు. డార్క్‌నెట్ ద్వారా దేశవ్యాప్తంగా ఏజెంట్లను ఏర్పాటు చేసుకొని ఆర్డర్లు తీసుకొని క్రిప్టో కరెన్సీ ద్వారా లావాదేవీలు నిర్వహిస్తున్న విషయం వెలుగుచూసింది. పోలీసులకు దొరకకుండా విక్కర్ మీ యాప్, హాలిపాష్ లాంటి రకరకాల పేర్లతో తమ వ్యాపారాన్ని విస్తరించుకుంటున్నారు. డ్రగ్స్ వినియోగంలో విద్యార్థులు ఎక్కువగా ఉన్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలడం ఆందోళన కలిగించే అంశం. కొరియర్ సంస్థలు ఖచ్చితంగా స్కానింగ్ యంత్రాలను ఏర్పాటుచేసి కవర్లను పరిశీలించి డ్రగ్స్ ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని నిబంధనలు ఉన్నా చాలా సంస్థలు పాటించే పరిస్థితుల్లో లేవు. హైదరాబాద్ నగరాన్ని తీసుకున్నా సరాసరి రోజు పదిలక్షలకుపైగా కొరియర్లు వస్తుంటాయని, వాటన్నింటిని స్కానింగ్ చేయడం ఆచరణ సాధ్యమయ్యేపని కాదనే వాదనను కొట్టివేయలేం. హైదరాబాద్‌కో, తెలంగాణకో కాదు. నేడు ప్రపంచవ్యాప్తంగా డ్రగ్స్ వ్యాపారం కొన్ని కొరియర్ల ద్వారా విస్తరిస్తున్నదనే వార్తలు వెలువడుతున్నాయి. మత్తుపదార్థాల నేరాలకు సంబంధించి ఐక్యరాజ్యసమితి కార్యాలయం (యుఎన్ఓడీసీ) ఇటీవల వెలువరించిన నివేదిక ప్రకారం డార్క్‌నెట్ విపణిలలో తొంభైశాతంపైగా విక్రయాలు డ్రగ్స్‌కు సంబంధించినవే. ఇటీవల కాలంలో ఆకాశమార్గాన తీసుకురావడంలో కొన్ని ఇబ్బందులు ఎదురుకావడం, పెద్దఎత్తున తరలించడం సాధ్యంకాకపోవడంతో సముద్రాలు, డార్క్‌నెట్ ద్వారా మత్తుపదార్థాల అక్రమరవాణా పెరిగినట్లు అధికార వర్గాలు అంగీకరిస్తున్నాయి. ప్రభుత్వం నుంచి దాడులు నిఘా పెరిగేకొద్దీ వారి నుంచి తప్పించుకునేందుకు ఈ మత్తు పదార్థాల వ్యాపారులు రకరకాల మార్గాలను అన్వేషిస్తున్నారు. అమెరికా, నెదర్లాండ్స్, పోలాండ్, ఇజ్రాయిల్, యునైటెడ్ కింగ్‌డమ్ తదితర దేశాలనుంచి డ్రగ్స్‌ను కొన్ని కొరియర్ సర్వీసుల ద్వారా భారత్‌లోకి పంపుతున్నారు. వాటిని అంతసులభంగా గుర్తించకుండా గుళికలు,పూసలు, బిళ్లలుగా మార్చి పాలపొడి, పౌడర్ డబ్బాల ద్వారా తరలిస్తున్నారు. ఇతర దేశాల్లో ఎలా ఉన్నా భారత్‌లో డ్రగ్స్ వ్యాపారం వినియోగం చేస్తూ పట్టుబడినప్పుడు చేసే హడావుడి, శ్రద్ధ ఆ తర్వాత కేసులు పరిశీలించి, పరిశోధించి పటిష్టమైన సాక్ష్యాలతో కోర్టులో రుజువు చేసి శిక్షలు వేయించడంలో దర్యాప్తు అధికారులు విఫలమవుతున్నారు. అందుకే పట్టుబడి నామమాత్రపు శిక్షలతో జైలుకు వెళ్లిన వారు బయటకు వచ్చి అదేవ్యాపారంలో కొనసాగుతున్నారు. మొత్తం మీద ఈ రక్కసి సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. పాఠశాలలకు విస్తరిస్తుందనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఎనిమిది, తొమ్మిదో తరగతి చదువు తున్న బాల బాలికలను ఒక వ్యూహం ప్రకారం ఎరవేసి మత్తులోకి దించుతున్నారంటే ఏ స్థాయి వరకు వచ్చిందో ఊహించు కోవచ్చు. వాస్తవంగా చూస్తే ఈ పరిస్థితి ఇంత తీవ్రం కావడానికి పొగమంచులా విస్తరించడానికి కారకులెవరు? కారణం ఏమిటి? పరిశీలిస్తే ముందుగా ఇందులో తప్పు పట్టాల్సింది, నిందించాల్సింది కేంద్ర పాలకులను, ఆ తర్వాత రాష్ట్రపాలకులనే. అధికారంలో ఏ పార్టీ ఉన్నా నిర్లక్ష్యం చేశారనే చెప్పొచ్చు.రెండు, మూడు దశాబ్దాలుగా ఈ రక్కసి దేశంలో విస్తరి స్తుంటే నిఘా విభాగం అధికారులు ఏం చేస్తున్నట్లు? అసలు ఈ మత్తుమందు నిరోధించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయం సంగతి దేవుడెరుగు. కనీసంరాష్ట్రాల్లో ఉన్న సంబంధిత శాఖల మధ్య పరస్పర సమన్వయం, సహకారాలలో లోపం డ్రగ్స్ వ్యాపారులకు కలిసివస్తున్నది. అందుకే ఈ రక్కసిని కట్టడి చేసేందుకు రాష్ట్రాల సమన్వయంతో కేంద్ర ప్రభుత్వం నడుం బిగించాలి. సాంకేతిక మార్గాలను అన్వేషించాలి. వీటన్నింటి కంటే మించి చట్టాల్లో ఉన్న లోటుపాట్లను, లొసుగులను సవరించి అవసరమైతే చట్టానికి మరింత పదును పెట్టాలి. ఇందులో ఏమాత్రం జాప్యం చేసినా జాతి భారీ మూల్యం చెల్లించకతప్పదు. ఈ యజ్ఞంలో బాధ్యతంతా పాలకులపై వదిలిపెట్టకుండా స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీలు అందరూ కలిసికట్టుగా నడుం బిగించాలి.

గతాన్ని సమీక్షించుకొనని వాడు, వర్తమానాన్ని ఆలోచించని వాడు, భవిష్యత్తుపై ఆశ లేనివాడు మనిషిగా మనలేడు.



పెంట్రో

పొరపాట్లు జీవితంలో ఒక భాగమే. విద్య,వ్యాపారం, క్రీడలు దేంట్లోనైనా మనం నేర్చుకునేది మన పొరపాట్ల నుండే.



బెకీ

## ప్రజావాక్కు



### విపక్షాల ఐక్యతాయత్నాలు

వచ్చేయేడాది జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో అధికార బిజెపిని ఓడించాలన్న ఆకాంక్ష అన్ని ప్రతిపక్ష పార్టీల్లో బలంగానే కనిపిస్తోంది.అయితే ప్రతిపక్షాల ఐక్యతాయత్నాలు అన్నీ బలహీనంగాఉన్నాయి.ఇప్పటికే రాష్ట్రాలలో అనూహ్యంగా బలంపెంచుకొని సంపూర్ణ విజయం దిశగా అడుగులు వేస్తున్న బిజెపిని ఓడించాలంటే ప్రతిపక్షాలన్నీ ఏకంకాక తప్పదు అన్న అభిప్రాయం సర్వత్రా ఉంది.కానీ ఆచరణలోకి వచ్చేసరికి తమ రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న ప్రాంతీయ పార్టీలు మాత్రంకాంగ్రెస్‌తో ఎలాంటిసంబంధానికైనా ససేమిరా అంటున్నాయి. విపక్షాల ఐక్యత కోసం కృషి చేయకుండా ఎవరికి వారే యమునా తీరే అన్న చందాన వ్యవహరిస్తున్నాయి. ఎనిమిది పార్టీలకు చెందిన తొమ్మిదిమంది నాయకులుకలిసి ప్రధానమంత్రికి లేఖ రాయడంతో మూడో ప్రత్యామ్నాయం కోసం కృషి మొదలైందన్న భావం మొలకెత్తింది. అయితే కాంగ్రెస్‌ను భాగస్వామ్యం చేయకుండా జరుగుతున్నమూడో ఫ్రంట్ ప్రయత్నాలు సఫలంకాలేదని గత అనుభవాలు తెలియచేస్తున్నాయి. బీహార్‌ముఖ్యమంత్రి చేస్తున్నప్రయత్నాలను మమత, అఖిలేష్, కేజ్రీవాల్‌వంటినేతలు తమవైఖరితోతుంగలోకి తొక్కుతున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ప్రశ్నపత్రాల లీకేజీ

ఇది చాలా దుర్మార్గం. పదవ తరగతి పరీక్షా పేపర్లు లీక్‌కు సంబంధించిన నేరాల్లో నేరానికి పాల్పడ్డ ఉపాధ్యాయులు, ఉద్యోగుల్ని కఠినాతికఠినంగా శిక్షించాలి.భావిభారత పౌరుల జీవితాలతో ఆటలాడుకుంటూ డబ్బుకు కక్కుర్తిపడి అవినీతికిపాల్పడుతూ నేరాలుచేసే ఉద్యోగులను తక్షణం ఉద్యోగాల నుండి తొలగించడమే కాకుండా వారికి ప్రభుత్వం నుండి రావలసిన భవిష్యనిధిని ఇతర ఆర్థిక సహకారాలను ప్రభుత్వం రద్దు చేయాలి. ఇటువంటి కఠినమై నశిక్షలు అమలు కానినాడు విద్యావ్యవస్థ కుప్పకూలిపోతుంది.

-బి.ఎన్.సత్యనారాయణ, హైదరాబాద్

### అసత్యప్రచారం

తాను చాయ్‌వాలానని గుజరాత్‌లోని ఒక రైల్వే స్టేషన్‌లో చాయ్ అమ్ముకుంటూ తిరిగానని మోడీ చెబుతుంటారు. అయితే ఆయన టీ అమ్ముతుండగా చూసిన వాళ్లెవరూ లేరు. తాను టీ అమ్మానని చెబుతున్న ప్రాంతంలో ఆ సమయంలో అసలు రైల్వేస్టేషనే లేదని వార్తలు ఉన్నాయి. ఈ విషయంలో ప్రజలకు అనుమానాలు కూడా చాలా ఉన్నాయి. కాని వారి అనుమానాలు ఎప్పటికీ నివృత్తికావు.

-నందూరి శ్రీనివాస్, హైదరాబాద్

### ప్రజల్లో అసంతృప్తి మాటేంటి?

ఎమ్మెల్యేల్లో నేతల్లో అసంతృప్తి ఉంటే మీరు చూసుకోవాలి కదా అని ముఖ్యమంత్రి పార్టీ ప్రాంతీయ సమన్వయకర్తలతో అన్నారు. నేతల్లో అసంతృప్తి కంటే ప్రజల్లో వ్యతిరేకత రోజు రోజుకి పెల్లుబుకుతోంది. ఇందుకు ప్రధాన కారణం జగన్ మోహన్ రెడ్డి ప్రతిపక్ష నేతగా పాదయాత్రలో ఇచ్చిన హామీలు ఏవీ సరిగ్గా అమలు కాకపోవడం. యేటా జాబ్ క్యాలెండర్ అన్నారు. పాడి రైతులకు, రైతులకు ఇచ్చిన హామీలు తుంగలో తొక్కారు. విద్యుత్, మద్యం, ఇలా ప్రతి అంశం మీద చెప్పింది ఒకటి, చేస్తుంది అందుకు పూర్తిగా భిన్నం. ఇసుక దోపిడీ యధేచ్ఛగా కొనసాగుతుంటే నంగనాచి కబుర్లు చెబుతున్నారు. పన్నులభారం పెంచి మధ్యతరగతి నడ్డివిరిచారు.రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### చైనా దబాయింపు చెల్లదు

భారత్ పట్లచైనా దబాయింపు దశాబ్దాలుగా కొనసాగుతూ వస్తోంది. ఈసారి అరుణాచల్‌ప్రదేశ్‌లో పదకొండు ఊళ్లకు తన సొంత పేర్లు తగిలించి అవి మావే అంటూ మ్యాప్‌లు తయారు చేసింది. ఈ బారసాల కార్యక్రమం ఇప్పుడే మొదలైంది కాదు. ఎప్పటినుంచో వివిధ రకాలఎత్తులతో భారత్‌కి సవాలు విసురుతూనే ఉంది. ఇరు దేశాల మధ్య ఉన్న అంతర్జాతీయ సరిహద్దు రేఖ,మెక్‌మహాన్ సరిహద్దుని తాను గౌరవించనని, అరుణాచల్ ప్రదేశ్ వాస్తవానికి తనదక్షిణ టిబెట్ అనిచెప్పడం దాని రివాజు. అందుకనే భారత్ ప్రముఖులు ఎవరైనా ఆ రాష్ట్ర పర్యటన చేస్తే తన అభ్యంతరం వ్యక్తం చేస్తూనే వస్తోంది. ఒకవైపు భారత్‌కి సరిహద్దులో ఇబ్బందులు సృష్టిస్తూ, మరోవైపు స్నేహహస్తం చాచడం చైనా వైఖరి. ఆ వైఖరికి తగ్గట్టుగా భారత్ దీటుగా స్పందించడం ముదావహం.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### చాలా గ్రహాలు ఉన్నాయి!

వైకాపా విముక్తఆంధ్రప్రదేశ్ మా ఎజెండా అని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అంటున్నారు. నిజానికి ఒక్క వైకాపానే కాదు, మేధావుల ముసుగులో చాలా మంది అసత్య ప్రచారాలతో ప్రజలను తప్పుదారి పట్టించడం చూస్తున్నాం. అలాగే వివిధ కుల సంఘాల నేతలు కులం కార్డుతో పైరవీలు చేయడం, పెడితే పెళ్లి కూడు చందంగా తయారయ్యారు. వీరివలన ఆయా కులాల్లోని పేదలకు ఒరిగేది ఏమీలేదు.ఇటువంటి దుష్టశక్తుల వికృత చేష్టలపై ప్రజలను అప్రమత్తం చేయాలి. అప్పుడే సమాజం, రాష్ట్రం బాగుపడతాయి.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# గృహహింస నివారణకు ఏదీ మార్గం?

**అవనిపైన ఉన్న అన్ని దేశాలలో నేడు స్త్రీలపై హింస నిత్యకృత్యమైంది. భారత్‌లో స్త్రీల పట్ల క్రైం రేటు అమెరికా లాంటి దేశాలతో పోలిస్తే తక్కువే అయినా, గృహహింస ను గుర్తించడంలో మన సమాజంలో చైతన్యం లోపించింది. ప్రేమ వల్లో, భయం వల్లో, భర్తను మార్చుకోవచ్చునో, ఎక్కడికి వెళ్లలేకనో స్త్రీలు తమ పట్ల జరుగుతున్న హింసపై పెదవి విప్పడం లేదు. కొన్నిసార్లు పిల్లల భవిష్యత్తు కోసం రాజీ పడుతున్నారు. 2005 నాటి గృహహింసా నిరోధక చట్టం ప్రకారం ఒక స్త్రీ తన భర్త బంధువులు,కుటుంబ సభ్యుల నుండి ఎదుర్కొనే భౌతిక, లైంగిక, ఆర్థిక, ఉద్రేకపూర్వక, మానసిక హింసను 'గృహ హింస'గా చెప్పవచ్చు.**



తండ ప్రభాకర్ గౌడ్

గృహహింస, లైంగిక వేధింపుల గురించి మాట్లాడటం చాలా కష్టమైన విషయం. కానీవీటి గురించి ఎలాగైనా మాట్లాడండి అంటారు మారిస్కాహర్గటే. ఇటీవల విడుదలైన 'ఉమెన్ అండ్ మెన్ ఇన్ ఇండియా -2022' సర్వే ఫలితాలను గమనిస్తే గృహహింస పట్ల మన సమాజం పాటిస్తున్న ఉద్దేశపూర్వక నిశ్శబ్దాన్ని బద్దలు కొట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని చెప్పవచ్చు. సర్వే ప్రకారం 2021లో మహిళలపై దాడులకు సంబంధించి దేశంలో నమోదైన కేసుల సంఖ్య 21.22 లక్షలు. ఇందులో భర్త, అతని బంధువుల నుండి వేధింపులు కేసులు 1,36,234, అత్యాచార ఘటనలు 31,677, కిడ్నాప్‌లు 75,369, లైంగిక వేధింపులు 89,200, వరకట్న వేధింపులు 13,508, నమోదైన మొత్తం కేసులలో రాష్ట్రాల వారీగా అసోం, తెలంగాణ, ఢిల్లీలు తొలి మూడు స్థానాలలో ఉన్నాయి. ఆలుమగలకు స్వర్గసీమగా ఉండాల్సిన గృహం నిత్యహింసతో నేడు నరకానికి నకలుగా మారుతోంది. అవనిపైన ఉన్న అన్ని దేశాలలో నేడు స్త్రీలపై హింస నిత్యకృత్యమైంది. భారత్‌లో స్త్రీల పట్ల క్రైం రేటు అమెరికా లాంటి దేశాలతో పోలిస్తే తక్కువే అయినా, గృహహింసను గుర్తించడంలో మన సమాజంలో చైతన్యం లోపించింది. ప్రేమ వల్లో, భయం వల్లో, భర్తను మార్చుకోవచ్చునో, ఎక్కడికి వెళ్లలేకనో స్త్రీలు తమ పట్ల జరుగుతున్న హింసపై పెదవి విప్పడం లేదు. కొన్నిసార్లు పిల్లల భవిష్యత్తు కోసం రాజీ పడుతున్నారు. 2005 నాటి గృహహింసా నిరోధక చట్టం ప్రకారం ఒక స్త్రీ తన భర్త బంధువులు,కుటుంబ సభ్యుల నుండి ఎదుర్కొనే భౌతిక, లైంగిక, ఆర్థిక, ఉద్రేకపూర్వక, మానసిక హింసను 'గృహ హింస'గా చెప్పవచ్చు. గృహహింసకు గురవుతున్న బాధితులకు భర్త, భర్తతరపు బంధువులు, కుటుంబ సభ్యులు,మాజీ భర్తలు లేదా భాగస్వాముల నుండి కష్టాలు, హింస ఎదురవుతున్నాయి. ఈ హింస అనేక రూపాలలో కనిపిస్తోంది. మొదట చిన్న చిన్న మాటల ద్వారా తిట్టడం, విమర్శించడం, తదుపరి నేరుగా గాయపరచడం, ఆరోగ్యాన్ని దెబ్బతీసేలా కొట్టడం, స్త్రీ భద్రతకు హాని కలిగించడం, శారీరక వైకల్యం ప్రాప్తించేలా కొట్టడం మానసిక వేధింపులు, లైంగిక దాడి, ఆసిడ్‌దాడులు, చేతిలో ఉన్న పరికరాలు, వస్తువులతో కొట్టడం, కాల్చడం, పరువు హత్యలు, అంతిమంగా చంపడం వరకు అనేక రూపాలలో గృహహింస కనిపిస్తుంది. రాజ్యాంగంలోని 14వ నిబంధన స్త్రీ, పురుషులు సమానులు అని చెబుతున్నా స్త్రీలపై హింస, ఆధిపత్యం తరాలుగా కొనసాగుతూనే ఉంది. దీనికి అనేక సామాజిక, చారిత్రక, సాంస్కృతిక ప్రవర్తనా పరమైన కారణాలున్నాయి. కోపం, దురుసుప్రవర్తన, ఆర్థిక ఇబ్బందులు, పేదరికం, స్త్రీ పురుష హోదాలో తేడాలు, భార్యను నియంత్రించాలనే స్వభావం, సారాయి, మద్యం, డ్రగ్స్ సేవించడం, పనిఒత్తిడి మానసిక కుంగుబాటు, వివాహేతర సంబంధాలు కుటుంబ పోషణ బాధ్యత వహించకపోవడం, భాగస్వామిపై నమ్మకం లేకపోవడం, తరాలుగా వస్తున్న పితృస్వామ్య ఆధిపత్య భావజాలం, భార్య తన మతాచారాలు పాటించలేదనే కారణం, కొడుకు కావాలనే కోరిక, వరకట్న సమస్య, పరువు హత్యలు, ఆస్తితగాదాలు, వారసత్వంపై తలెత్తే సమస్యలు, దత్తత సమస్యలు, వృద్ధాప్యంలో పోషణ సమస్య, అనారోగ్యానికై గురవడం, లాంటి అనేక కారణాల వల్ల స్త్రీలు గృహహింసకు గురవుతున్నారు. ఐక్యరాజ్యసమితి జనాభా నిధి ప్రకారం భారతీయ మహిళల్లో మూడింట రెండువంతుల మంది గృహహింసకు గురవుతున్నారు. దేశంలోని 15 నుండి 49 సంవత్సరాల మధ్య వయస్సుగల 70 శాతం మంది వివాహిత మహిళలు భర్తల చేతిలో దెబ్బలు తినడం, లైంగిక దాడులు గురవుతున్నారు. దేశంలోని 55 శాతం మంది మహిళలు గృహహింసకు గురవుతున్నారు. 1995



నైనాసాహ్ని తాండూర్ హత్యకేసు, ఇటీవలి న్యూఢిల్లీ, శ్రద్ధావాకర్ హత్య దేశంలోని గృహహింసపై ఆందోళన రేకెత్తిస్తున్నాయి. రాజ్యాంగం ప్రసాదించిన స్వేచ్ఛా హక్కుకు విఘాతం కలగడంతో పాటు స్త్రీల మరణాలకు గృహహింస కారణమవుతుంది. భర్త, కుటుంబ సభ్యుల దాడులు, హింస వల్ల గాయలు కావడం, ఆస్పత్రులపాలు కావడం, వైకల్యం ప్రాప్తించడం, ఆరోగ్యం దెబ్బ తినడం, పనికి వెళ్లలేకపోవడం, స్నేహితులకు దూరంకావడం, మానసిక కుంగుబాటు,హింసను మరచిపోవడానికి మద్యం, డ్రగ్స్ ఇతర మత్తుపదార్థాలకు అలవాటుపడటం, అసురక్షిత, అక్రమ లైంగిక సంబంధాలకు అలవాటుపడటం వంటి ప్రభావాలు కలుగుతున్నాయి. భారతీయ శిక్షాస్మృతిలోని 498ఎ కింద గృహ హింస లేదా వరకట్నం వేధింపులు మొదలగు వానిపై ఒకే నివాసంలో ఉంటున్న భర్త, భర్తతరపు బంధువులపై బాధితులు కేసు పెట్టవచ్చు. 2018లో సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కేసులో కక్షిదారులుగా నేరారోపణలు ఎదుర్కొంటున్న భర్త తరపు బంధువులు, పెద్ద మనుషులపై భార్య కేసు వేసినట్లయితే వారు ప్రతి వాయిదాకు తప్పనిసరి రానవసరం లేదు. కేసులోని ప్రధాన నిందితుడు అన్ని నడపవచ్చు. 2005 నాటి గృహ హింసా నిరోధక చట్టాన్ని గృహహింసా నిరోధించడానికి చేసిన పటిష్ట చట్టంగా చెప్పవచ్చు. 2006 నుండి అమలవుతున్న ఈ చట్టం ప్రకారం ప్రతి జిల్లాలో ఒక రక్షిత అధికారి, ఒక కౌన్సిలర్, ఒక న్యాయవాదిని, ఒక పోలీసు అధికారిని నియమిస్తారు. గృహహింస దరఖాస్తు అందిన మూడు రోజుల్లోనే ఇరుపక్షాల వాదన తొలిసారి వినటం, 60 రోజులలో తుది తీర్పు వెలువరించేలా వేగంగా విచారణ చేపడుతున్నారు. ప్రొటెక్షన్ అధికారి మొదట కౌన్సిలింగ్ చేసి సర్దుబాటుచేసే ప్రయత్నం చేస్తారు.వినకపోతే న్యాయమూర్తికి కేసు పంపుతారు.ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్‌లు, సఖీ సెంటర్లు, భరోసా కేంద్రాలు, షీటీంలు,తదితర వేదికల ద్వారా గృహహింసా నిరోధానికి ప్రభుత్వం కృషిచేస్తున్నది. గృహ హింసపట్లస్త్రీలలోను, సమాజంలోను తగిన చైతన్యం లోపించింది. ఏది గృహహింస అన్న నిర్వచనం అర్థం చేసుకోవడంలో స్త్రీలకు స్పష్టత రావాల్సి ఉంది. కొద్దిపాటి హింస ఒకే, ఆమోదించతగినదే. వారసత్వంగా వస్తున్నదే. చూస్తున్నదే అన్న భావన సమాజంలో ఉంది. ఒకవేళ కొద్దిగా చదువుకొని స్వతంత్ర వ్యక్తిత్వం గల స్త్రీలు ఎదురు తిరిగి ప్రశ్నిస్తే ఇతర సమాజం ఇంటిగుట్టు బయటేసినట్టుగా తప్పుగా చూస్తున్నారు. భర్తపై కేసుపెడితే ఆనక ఇంట్లో ఉండటం కష్టం. ఇక పిల్లల పోషణ, నివాసం సమస్యగా మారుతుంది. చట్టం ప్రకారం 498ఎ కింద అదే ఇంట్లో స్త్రీ ఉండేలా జిల్లా అధికారులు ఏర్పాటుచేయాలి. కాని ఎక్కడా ఇది అమలు కావడం లేదు. కేసు నమోదు చేశక తగిన సహాయం అందకపోవడం, కేసుల సుదీర్ఘకాలం నడవడం ఈలోగా బెదిరింపులు, హత్యలు దాడులు జరుగుతున్నాయి. గృహహింస నిరోధానికి ఇప్పుడున్న చట్టాలకు మరింత పదును పెడుతూ నూతన మార్పులు కూడా తేవాలి. స్కాండినేవియన్ దేశాలలాగ గృహహింసను పసిగట్టి, వెంటనే కేసు నమోదు చేసే ప్రత్యేక పోలీసు అధికారులను నియమించాలి. ఈ పోలీసులు ప్రతినెలలో ఒకసారైనా ప్రతి ఇంటిని సందర్శించి గృహహింస జరుగుతుందా లేదా అన్నది రూఢీ చేసుకుని రిపోర్టు తయారు చేయాలి.గట్టిగా అరుస్తూ బెదిరించడం, కేకలు వేయడం, వస్తువులు విసరడం, స్త్రీలపైహింస ఆనవాళ్లు కనిపించడం ఇరుగు పొరుగు వారు హింసా ఆనవాళ్లు చెప్పడం అనుమానాస్పద శారీరక వైకల్యం మరణాలు సంభవించడం ఆకస్మాత్తుగా అనారోగ్యం పాలుకావడం తదితర విషయాలను పసిగట్టి తన విచక్షణ మేరకు వెంటనే పోలీసు అధికారి కేసు నమోదు చేసేలా చట్టంలో మార్పులు చేయాలి. దీని అమలుకు ఎక్కువ సంఖ్యలో పోలీసు అధికారులను నియమించాలి.గృహహింస కేసుల్లో బేయిల్ రద్దు చేయడం, ఫాస్ట్‌ట్రాక్ మహిళా కోర్టుల ఏర్పాటు,నిర్ణీత కాలవ్యవధిలో తుది తీర్పు వెలువరించడం, ఉద్యోగినుల కోసం సెలవుదినాల్లో విచారణ చేపట్టడం, గృహహింసను గుర్తించి ఎదుర్కొనే ధైర్యం, ఆత్మవిశ్వాసం, వచ్చేలా బాలికలను చిన్ననాటి నుంచే నేర్పించడం, స్త్రీలను గౌరవించేలా అబ్బాయిలకు ఇంట్లోపాఠశాలల్లో నేర్పించడం, గృహహింసపై పాటిస్తున్న నిశ్శబ్దాన్ని బద్దలు కొట్టి వెంటనే పోలీసులకు చెప్పేలా,ప్రశ్నించేలా ప్రజల్లో చైతన్యం వచ్చేలా ప్రచారం చేయడం చేయాలి.మీ ఇల్లు ఎంత బాగున్నా,మీరు ఎంత తెలివైనవారైనా, మీరు గృహహింసకు గురికావచ్చు.భాగస్వామి గృహహింసప్రారంభిస్తే వెంటనే నో చెప్పాలి. ప్రారంభంలోనే నిరోధించాలి. ప్రతి విషయాన్ని చర్చలద్వారా పరిష్కరించుకుందామని చెప్పాలి. సున్నితంగాఉండాలని,దుర్భాషలాడకూడదని పదేపదే చెప్పి చూడాలి.స్త్రీ, పురుషులు సమానులని నిజమైన పురుషులు స్త్రీలను బాధించరని, నిజమైన ప్రేమ ద్వేషాన్నికోరుకోదని బలమైన వాదన వినిపించాలి. నిశ్శబ్దం, సహించడం మరింత హింసకు దారితీస్తుంది. ●

# నేడు వైద్యం ఎందుకింత ఖరీదవుతోంది?

డాక్టర్ తాతా సేవకుమార్

మనదేశంలో నేడువైద్యం చాలా ఖరీదైపోయింది. అమెరికన్ డాలర్‌తో పోల్చుకుంటే ఇతర దేశాల కంటే నేటికీ మనదేశంలోనే వైద్యం చౌక అనిపించవచ్చు కానీ మనదేశ ప్రజలకు మాత్రం వైద్యం ఇప్పుడు బహుభారంగా మారిందనే చెప్పాలి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రెండు కూడా వైద్యరంగం అనేది సేవా రంగమా, వ్యాపార రంగమా అని తేల్చి చెప్పడం లేదు. సందర్భానుసారంగా ఆయా రంగాలను వాడుకోవడం జరుగుతోంది. ఏదేమైనా ఆరోగ్యరంగం, దాని ఆధారిత రంగాలైన ఫార్మారంగం, ఇంజక్షన్లు సూదుల దగ్గరనుండి నేటి అత్యాధునిక ఎంఆర్ఐ స్కాన్ల వంటి యంత్రాలవరకు, కాటన్ స్వాబ్ నుండి కట్లు కట్టే గాజువస్త్రం వరకు జిఎస్‌టిలతో కలిసి చాలా ఖరీదు అయిపోతున్నాయి. గతంలో మందులపై జిఎస్టీ ఐదు శాతం మాత్రమే ఉండేది. మోడీప్రభుత్వం 12 శాతానికి పెంచింది. ఇప్పుడు మళ్లీ మందుల రేట్లు పెంచే ప్రయత్నం చేస్తుంది. సూదులు, సిరంజిలు, డయాగ్నోస్టిక్ కిట్స్, దూది మొదలైన వాటిపై 12 నుంచి 18 శాతం జిఎస్టీ వసూలు చేయడం జరుగుతుంది. గతంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో వైద్యకళాశాలలు ఎక్కువగా ఉన్నాయి. ఇప్పుడు ప్రైవేట్ రంగంలో అన్ని రాష్ట్రాల్లో వైద్యకళాశాలలు పెరిగిపోయాయి. ప్రభుత్వ వైద్య కళాశాలలలో ఫీజు ఆయారాష్ట్రాలలో సంవత్సరానికి 15 నుంచి 20వేల వరకు ఉంటే, ప్రైవేట్ వైద్య కళాశాలలో కన్వీనర్ కోటా అయిన అన్ని ఫీజులు కలిపి లక్షకుపైగానే వసూలు చేయడం జరుగుతుంది. ఇక బి కేటగిరి సీట్లు లక్షల్లో ఉంటే ఎన్నారై సీట్లకు కోట్లల్లో ఫీజులు ఉంటున్నాయి. ప్రభుత్వ కళాశాలల్లో సీట్లు పొందిన వారు సరే, లక్షలకు లక్షలు కట్టి చదివిన వారు మళ్లీ వృత్తిలో ఆ లక్షలు సంపాదించుకోవాలనుకోరా? అందుకే మన దేశంలో ఎన్ని అవకాశాలు ఉంటే అన్ని అవకాశాల్ని, అక్రమమా, సక్రమమా అని చూడకుండా వినియోగించుకోక మానరు. అప్పుడు వైద్యం ఖరీదుగాక ఏమవుతుంది? లక్షలు పెట్టి చదివిన వారిని సంపాదించుకోవద్దని అనగలమా?ప్రభుత్వమే ఆలోచించాలి. ప్రైవేట్ వైద్య కళాశాల నిర్వహణ మాత్రం అంత తేలిక కాదు. ప్రైవేట్ వైద్యకళాశాలలో అవసరమైనంత మంది ఆచార్యులు దొరకటం లేదు. దొరికిన వారుకూడా ఎంతకాలం ఆ కాలేజీలో ఖచ్చితంగా పనిచేస్తారన్నదిచెప్పలేని విషయం.



ప్రస్తుతం ఎన్ఎంసి రూల్స్ కాస్త కఠినంగా ఉన్నాయి కనుక ఆ ధోరణికి కొంచెం కళ్లెం పడిందని చెప్పవచ్చు. ఐదు సంవత్సరాల్లోనే చదువుకు అయిన ఖర్చు హాస్పిటల్ ఎస్టాబ్లిష్ చేయడానికి అయిన ఖర్చు, హాస్పిటల్ పరికరాలకు అయిన ఖర్చు సంపాదించుకోవాలని ఏ వైద్యునికైనా ఉంటుంది. కాబట్టే అవకాశాలున్న ఏ ఒక్క అవకాశాన్ని వదలకుండా ఎడాపెడా సంపాదించాలనుకుంటున్నారు. వారికి కళ్లముందు పెట్టిన ఖర్చు కనబడుతోంది. కానీ రోగుల ఆర్థిక పరిస్థితి కనిపించడం లేదు. రోగులు కూడా ఏదో చిన్న ఆరోగ్యసమస్య వచ్చినా తోలుతే ఆయా స్పెషలిస్టులు, సూపర్ స్పెషలిస్టుల దగ్గరకే వెళ్లడం జరుగుతుంది. ఫ్యామిలీ డాక్టర్ లాగా పరీక్షలు లేకుండా, వ్యాధిని కచ్చితంగా నిర్ధారించకుండా వైద్యంచేయడం వారికి వైద్యశాఖపరంగాసాధ్యం కాదు. అందుకు అనుమానిత వ్యాధులు అన్నింటికీ పరీక్షలు తప్పనిసరి అవుతాయి. దీనినే ఎవిడెన్స్ బేస్‌డ్ ట్రీట్మెంట్ అంటారు. పరీక్షలు చేయకుండా వ్యాధి నిర్ధారించకుండా చికిత్స చేస్తేరోగులు ఊరుకునే పరిస్థితుల్లో లేరు. వినియోగదారుల చట్టంలో వైద్యుల్ని వైద్యసేవల్ని చేర్చాక పరీక్షలు మరీ తప్పని సరి అయ్యాయి. వ్యాధి ఏదో వైద్యునికి తెలిసినా, పరీక్షల్లో నిర్ధారణ చేయకుండా వైద్యం చేయడం సాధ్యంకావడంలేదు. ఒకవేళ వైద్యులు పరీక్షలు రాయకపోయినా రోగులే తమకు ఫలానా పరీక్షలు చేయాలని అడిగిమరీ రాయించుకునే వారు లేకపోలేదు. చిన్నతలనొప్పి కూడా సిటీస్కాన్, ఎమ్మారై అడుగుతున్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. వైద్యవిద్య దగ్గర నుండి ప్రతిదీ వ్యాపారమయమైన నేపథ్యంలో వైద్యసలహా,వ్యాధినిర్ధారణ పరీక్షలు,మందులు ప్రభుత్వ విధిస్తున్న వివిధరకాల పన్నులు, క్లినిక్‌లు, హాస్పిటల్లో రిజిస్ట్రేషన్ ఖర్చులు మొత్తం అన్నిరకాల ఖర్చులు రోగుల నుండి వైద్యులకు, వైద్య ఆధారిత అనుబంధ విభాగాలకు ప్రభుత్వానికి రావాలి. అందువల్లనే వైద్యం బాగా ఖరీదైపోయిందని చెప్పవచ్చు. ఇటీవల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన వెల్నెస్, ఫ్యామిలీ ఫిజిషియన్ క్లినికల్ వల్ల కాస్త పేద ప్రజలకు లాభం చేకూర్చవచ్చు. వైద్యం ప్రతిఒక్కరికి అనివార్యం. దాన్ని సాధ్యమైనంత వరకు పేదలకు సైతం అందుబాటులో ఉంచాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉంది. వైద్యవిద్య నుండి ప్రభుత్వాలు విధిస్తున్న జిఎస్టీ, ఇతర పన్నులు, విద్యుత్ రాయితీలు ఇస్తే వైద్యానికి అవుతున్న ఆర్థిక భారాన్ని కొంతవరకైనా తగ్గించవచ్చు. నేడు వైద్యానికి అవుతున్న ఖర్చులవల్ల లక్షలాది మంది దారిద్ర్య రేఖకు దిగువనకు చేరువవుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా హెచ్చరిస్తోంది. తొలుత ప్రభుత్వాల వైఖరిలో మార్పురావాలి. వైద్యులు కూడా వైద్యం అంటే సామాజిక బాధ్యత అని, వ్యాపారం కాదని గుర్తించాలి. ●

# సిద్ధాంత వైరుధ్యాల నడుమ 'హిందూత్వం'

జయసూర్య

వినాయక దామోదర సావర్కార్ ప్రస్తావన భారతీయ జనతాపార్టీ దేశాధిపత్యం చేపట్టిన ప్రస్తుతంలో తరచు రాజకీయ రంగంలో చర్చనీయాంశంగా భారత ప్రజలకు ఆసక్తిదాయకమైంది. గాంధీ, సావర్కార్‌ల స్వాతంత్ర్య పోరాట చరిత్రలో సిద్ధాంత వైరుధ్యం కారణంగా కాంగ్రెస్, బిజెపి పార్టీల నాయకులు, సావర్కార్ పట్ల ప్రతికూల, అనుకూల వైఖరిలు ప్రదర్శిస్తున్నారు. గాంధేయ వారసత్వం పుణికి పుచ్చుకొన్న రాహుల్ గాంధీ, పార్లమెంట్ సభ్యత్వం రద్దు, భారత జాతీయ కాంగ్రెస్ బిజెపి నాయకత్వంపై 'హిందుత్వ' మిషగా విరుచుకు పడుతూ సావర్కార్‌ను, తెరపైకి తెస్తోంది. గాంధీ జీవితమంతా హిందూయిజం అభిలషించినట్టే, సావర్కార్ జీవితాంతం హిందుత్వం (ప్రాతిపదికన హిందూ రాష్ట్రం (దేశం) వాంఛించారు. కేవలం హిందూమత సిద్ధాంత జీవన విధానాల ఔన్నత్య విలు వలకు ప్రాధాన్యత ఇస్తూ సత్యం, అహింస మతసహనం అన్ని మతాల సహజీవన లౌకిక, సర్వోదయం కోరుకున్నారు. మత ప్రమేయం లేని రాజ్యం, రాజ్యాంగ నిర్మాతలు నిర్దేశించారు.బ్రిటిష్ పాలనను పారద్రోలడానికి నాటి జాతి ఏకమై సంఘటి తమైంది. బ్రిటిష్ ప్రభుత్వం ద్విజాతి సిద్ధాంతం తలకెత్తుకొని, పాకిస్థాన్ ఏర్పాటు కారణంగా అఖండ భారతావనిని హిందుత్వ ప్రాతిపదికన ఒకే దేశంగా నిర్మించుకోవా లనే ఆశయంతో ఉన్న హిందుత్వ వాదానికి అవరోధమైంది. అఖండ భారత్ చీలిపోయింది. తప్పులేదు. గాంధీ, సావర్కార్‌లు ఇద్దరూ నిష్కళంక దేశభక్తులే. కాని స్వాతంత్ర్యసమర చరిత్ర పరిశీలిస్తే 1910నుంచే ఇద్దరూ పోరాటపంథాపై విభేదిస్తున్నారు. గాంధీజీ, సావర్కార్‌లు 1909 అక్టోబరు 24న లండన్‌లో ఒకే వేదికపై,మాతృదేశ విముక్తి లక్ష్యంతో కలుసుకొని భిన్న ధృవాలుగా స్వాతంత్ర్య సాధనా కార్యాచరణలు నాడే స్పష్టం చేశారు. సత్యం, అహింస గాంధీజీ ఆయుధాలుగా స్వాతంత్ర్య పోరాటానికి సారథ్యం వహించి జాతిపితగా గుర్తింపు పొందారు. వినాయక దామో దర సావర్కార్, హిందుత్వ దేశ లక్ష్య సాధన కోసం సాయుధ తిరుగుబాటు పోరాట దీప్తితో హిందుత్వపితగా అత్యంత త్యాగ, సాహస పోరాటాలకు సారథ్యం వహించారు. స్వాతంత్ర్యానంత రం కూడా హిందు రాష్ట్ర (దేశ)ఆవిర్భావ లక్ష్యంతో అవిశ్రాతంగా త్యాగశీలిగా గుర్తింపు పొందారు.గాంధీజీ రచన 'హింద్ స్వరాజ్' ను సావర్కార్ రచన '1857 స్వరాజ్య సంగ్రామం' రెండూ భారత స్వాతంత్ర్య సమర చరిత్రలో బ్రిటిష్ ప్రభుత్వ నిషేధానికి గురి అయినా భిన్నదృక్పథాలకు నాడే ఆజ్యం అందించాయి. బ్రిటిష్ ప్రభుత్వ ఆగ్రహానికి గురి అయినా దేశ విభజన వరకు ఒకే లక్ష్యసాధనలో అహింస అయినా సాయుధమైనా సుమారుగా నాలుగు దశాబ్దాలు స్వరాజ్య సాధనా లక్ష్యానికి అంకిత మయ్యాయి.స్వాతంత్ర్య వీర సావర్కార్ తొలిగా 1908లో మరాఠీలో రాసిన '1857 స్వరాజ్యం సంగ్రామం' భారత విప్లవ పోరాటానికి స్ఫూర్తిని చైతన్యాన్ని అందించింది. అమర్ షహీద్ భగత్‌సింగ్ ఆ గ్రంథాన్ని బ్రిటిష్ ప్రభుత్వం కళ్లుగప్పి సాహసం తో మళ్లీ ప్రచురింప చేసారంటే సావర్కార్ జీవన తొలిదశ స్వాతంత్ర్య సాయుధ విప్లవ వీరులను ఎంతప్రభావితం చేసిందో తెలుస్తోంది. 24ఏళ్ల వయసులో సావర్కార్ రాసిన ఆ గ్రంథం, అభినవ భారత్, గదర్, అజాద్ హింద్ ఫౌజ్ వంటి సమర యోధుల విప్లవ కరదీపికగా చరిత్ర సృష్టించింది. అండమాన్ ద్వీపాంతర వాస క్రూరశిక్షలు అనుభవించిన అజ్ఞాత పోరాట యోధుడైన వీరసావర్కార్,తాత్విక, సామాజిక రాజకీయ చారిత్రక సంఘర్షణలతో 24ఏళ్ల తర్వాత హిందుత్వ రాజ్యభావోద్దీపితుడై అఖిలభారత హిందూమహాసభ అధ్యక్షునిగా 1937 నుండి ఆరేళ్లు, హిందుస్తాన్ ఆవిర్భావానికి పోరాటం కొనసాగించారు. హిందూ జాతీయ ప్రవక్తగా సంఘ సంస్కర్తగా మూఢనమ్మకాలు, అంటరానితనంపై పోరాటం చేశారు. కానీ భారత జాతీయ కాంగ్రెస్ నాయకత్వం సావర్కార్ సిద్ధాం తాలను తిరస్కరించింది. స్వాతంత్ర్యానంతరం సుదీర్ఘకాలం దేశాధిపత్యం చేజిక్కించుకున్న భారత జాతీయ కాంగ్రెస్, తనదైన ఆశయాలతో దేశానికి సారథ్యం వహించింది. 1883 మే 28న జన్మించిన సావర్కార్ 1966 ఫిబ్రవరి 26న మరణించారు.ఆయన సజీవంగా ఉండగానే దేశ విభజన సృష్టించిన విషాద పరిణామాలు చూశారు.పాకిస్థాన్, చైనాల వెన్నుపోటు యుద్ధోన్మాదాన్ని తీవ్రంగా ఖండించారు. 21వ శతాబ్దం ద్వితీయ దశకంలో ప్రస్తుతభారతావని ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో పురోగమిస్తోంది. భారత జాతీయ కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా కూడా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొంటోంది. 83 సంవత్సరాలు జీవించి స్వాతంత్ర్యానంతర రాజకీయ స్థితిగతు లను సుమారు 19 ఏళ్లు స్వయంగా పరిశీలించే అవకాశం వినాయక దామోదర సావర్కార్ పొందారు. గాంధీజీ హిందూ యిజం, సావర్కార్ హిందుత్వం రెండింటి చారిత్రక నేపథ్యంలో రాహుల్ వెర్సస్ మోడీ రాజకీయం ఎన్నికల రణక్షేత్రంవైపు దూసుకుపోతోంది. ●

(రచయిత: సీనియర్ జర్నలిస్టు)

# అణుయుద్ధం అంచుల్లో ఉన్నాం: ఉత్తర కొరియా



**ప్యాంగ్యాంగ్, ఏప్రిల్ 6:** అమెరికా-దక్షిణ కొరియా సైనిక విన్యాసాలతో కొరియా ద్వీపకల్ప వాతావరణం గరంగరంగా ఉంటోంది. వీటిని ఎప్పటికప్పుడు ఉత్తర కొరియా అధినేత కిమ్ జోంగ్ ఉన్న ఖండిస్తూనే ఉన్నారు. దీనికి తోడు ప్రతిగా క్షిపణి ప్రయోగాలు కూడా నిర్వహిస్తున్నారు. తాజాగా ఉత్తరకొరియా తీవ్ర హెచ్చరికలు చేసింది. అమెరికా-దక్షిణ కొరియా విన్యాసాల ద్వారా ఉద్రికత్తతలు పెంచుతున్నాయని, అణుయుద్ధం అంచుకు నెడుతున్నాయని మండిపడింది. ఈ రెచ్చగొట్టే చర్యలకు తగినస్థాయిలో సమాధానం ఉంటుందని ఉత్తరకొరియా స్పందించింది. ఉత్తరకొరియాకు వ్యతిరేకంగా అమెరికా, దాని మిత్రదేశాల నిర్లక్ష్య సైనిక ఘర్షణలు, కొరియా ద్వీపకల్ప ప్రాంతాన్ని వినాశకర అణు యుద్ధం అంచుకు నడిపిస్తున్నాయి. ఈ ప్రాంతంపై వేలాడుతున్న అణుయుద్ధ మేఘాలు సాధ్యమైనంత త్వరగా తొలగిపోవాలని అంతర్జాతీయ సమాజం కోరుకుంటోంది. యుద్ధ విన్యాసాల వల్ల ఈ ప్రాంతం ఆయుధ సామగ్రితో నిండిపోయింది. అది ఏ క్షణమైనా పేలిపోతుంది అని వ్యాఖ్యానించింది. వాటిని దురాక్రమణకు సన్నాహాలుగా అభివర్ణించింది. యుఎస్, దక్షిణ కొరియా భారీ సైనిక విన్యాసాలపై కిమ్ పదునైన వ్యాఖ్యలతో అలజడి సృష్టించారు. అసలైన యుద్ధానికి సిద్ధంగా ఉండాలంటూ సైన్యాన్ని ఆదేశించారు. ఇరు దేశాల మధ్య యుద్ధ క్షేత్ర సమన్వయాన్ని మెరుగుపర్చుకోవడం, అమెరికా తన మిత్రపక్షాల రక్షణకు ఎంత అండగా ఉండనుందో చాటచెప్పడానికే ఈ విన్యాసాలను నిర్వహిస్తున్నట్లు దక్షిణ కొరియా గతంలో వెల్లడించింది.



## మంత్రిని బలి తీసుకున్న కరోనా

**జార్ఖండ్, ఏప్రిల్ 6:** జార్ఖండ్ విద్యాశాఖ మంత్రి జగన్నాథ్ మెహాతో కన్నుమూశారు అనారోగ్యంతో చెన్నైలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతన్న 56యేళ్ల మెహాతో గురువారం ఉదయం మరణించారు. నవంబరు 2020లో కొవిడ్ బారినపడిన తర్వాత జగన్నాథ్ మెహాతో ఊపిరితిత్తుల మార్పిడి చేయించుకున్నారు. జార్ఖండ్ ముక్తి మోర్చా (జెఎంఎం) సీనియర్ నాయకుడి మరణాన్ని ముఖ్యమంత్రి హేమంత్ సొరెన్ ధృవీకరించారు. ఇది కోలుకోలేని నష్టం. మా టైగర్ జగన్నాథ్ దా ఇక లేరు. ఈ రోజు జార్ఖండ్ ఒక గొప్ప ఉద్యమకారుడిని, పోరాట యోధుడిని, కష్టపడి పనిచేసే ప్రజాదరణ కలిగిన నాయకుడిని కోల్పోయింది. జగన్నాథ్ మెహాతో చెన్నైలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. చనిపోయిన వారి ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించాలని, ఈ కష్ట సమయాన్ని భరించే శక్తిని ఆ కుటుంబానికి ప్రసాదించాలని ఆయన ఆకాంక్షించారు. కాగా గిరిదిహ్‌లోఇన దుమ్రీ అసెంబ్లీ స్థానానికి ప్రాతినిధ్యం వహించిన మెహాతో గత నెలలో రాష్ట్ర బడ్జెట్ సెషన్‌లో అనారోగ్యం పాలవడంతో ఆయనను వెంటనే విమానంలో చెన్నైకి తరలించిన విషయం విదితమే.

## కోపంలో మొబైల్‌ఫోన్ మింగేసిన యువతి

**భోపాల్, ఏప్రిల్ 6:** ఇంట్లో పిల్లలు అలగడం, కోపడడం మనం చూస్తూనే ఉంటాం. ఈ క్రమంలో చిన్నారులు తొందరపడి ఏది పడితే అది చేస్తూ ఉంటారు. కొందరు తమను తామే గాయపరుచుకుంటే, ఇంకొందరు ఇతరులకు గాయం చేస్తుంటారు. ఏదేమైనా ఆ తర్వాత పరిణామాలను మాత్రం వాళ్ల ఊహించరు. సరిగ్గా ఈ తరహా ఘటనే మధ్యప్రదేశ్‌లో చోటు చేసుకుంది. సోదరుడిపై కోపంతో ఓ యువతి ఏకంగా ఫోన్ మొత్తాన్ని మింగేసింది. వివరాల్లోకి వెళితే, మధ్యప్రదేశ్‌లోని భింద్ జిల్లాలో 18 యేళ్ల యువతి తన సోదరుడితో చైనా మొబైల్ ఫోన్ విషయంలో గొడవ మొదలైంది. వీరిద్దరి మధ్య మొదలైన ఈ సమస్యకు ఎంతసేపటికి పరిష్కారం లభించలేదు. దీంతో ఆ యువతికి పట్టరని కోపం వచ్చింది. ఆవేశంలో గొడవకు కారణమైన ఫోన్‌ను తీసుకుని ఆ యువతి అమాంతం మింగేసింది. కోపంతో సెల్‌ఫోన్ మింగిన వెంటనే ఆమెకు విపరీతమైన కడుపునొప్పి, నిరంతరం వాంతులు అవుతూ ఉన్నాయి. దీంతో కుటుంబసభ్యులు హుటాహుటిన ఆమెను గ్వాలియర్స్‌లోని జయరోగ్య ఆసుపత్రికి తీసుకెళ్లారు. వైద్యులు అల్ట్రాసౌండ్, ఇతర పరీక్షలు నిర్వహించి యువతి కడుపులో మొబైల్ ఫోన్ ఉందని తేల్చారు. ఆ తర్వాత వైద్యుల బృందం ఆపరేషన్ చేసి ఆమె కడుపులో ఉన్న మొబైల్ ఫోన్‌ను విజయవంతంగా బయటకు తీశారు. వైద్యులు దాదాపు రెండు గంటల పాటు ఎమర్జెన్సీ సర్జరీ చేసి యువతి కడుపులోంచి మొబైల్‌ను బయటకు తీశారు. ప్రస్తుతం ఆమె నిలకడగా ఉందని జయరోగ్య ఆసుపత్రి వైద్యులు తెలిపారు.



## విదేశీ జైళ్లలో 8437 మంది భారతీయులు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** విదేశీ జైళ్లలో సుమారు 8437 మంది భారతీయ ఖైదీలు మగ్గుతున్నారని విదేశాంగశాఖ, హోంశాఖలు జాబితా రూపొందించాయి. అత్యధికంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లో 1966 మంది భారతీయులు ఖైదీలుగా మగ్గిపోతున్నట్లు తేలింది. వీరిలో కొందరు విచారణ ఖైదీలున్నారు. ఆ తర్వాత సౌదీ అరేబియాలో 1362 మంది, నేపాల్‌లో 1222 మంది ఖైదీలుగా ఉన్నట్లు విదేశాంగశాఖ వెల్లడించింది. కేంద్ర సహాయ మంత్రి వి.మురళీధరన్ మాట్లాడుతూ తమ వద్ద అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం భారతీయ ఖైదీలు, విచారణఖైదీలు విదేశీ జైళ్లలోప్రస్తుతం 8437 మంది ఉన్నట్లు తెలిపారు. కొన్ని దేశాల్లో కఠినమై,న చట్టాలు అమలులో ఉన్నందున స్థానిక అధికారులు కూడా ఈ సమాచారాన్ని సాధించలేక పోతున్నారని అన్నారు. 31 దేశ్రాలతో భారత్ శిక్షపడిన వ్యక్తులను బదలీచేసేందుకు ఒప్పందాలుచేసుకుందని, దీనివల్ల విదేశీ జైళ్లలో ఉన్న భారతీయులు భారత్‌కు వచ్చేందుకు వీలువుతుందని, అయితే వారి శిక్షాకాలం భారత్‌లో అనుభవించాల్సి ఉంటుందన్నారు.

31 దేశాలపరంగా ఒప్పందాలుజరిగిన వాటిలో ఆస్ట్రేలియా, బహ్రెయిన్, బంగ్లాదేశ్ బోస్నియా, హెర్జెగోవినా, బ్రెజిల్, బల్గేరియా, కంబోడియా, ఈజిప్టు, ఎస్తోనియా, ఫ్రాన్స్, హాంకాంగ్, ఇరాన్, ఇజ్రాయిల్, ఇటలీ, కజకిస్తాన్, కొరియా, కువైట్, మాల్దీవులు, మారిషస్, మంగోలియా, ఖతార్, రష్యా, సౌదీ అరేబియా, సోమాలియా, స్పెయిన్, శ్రీలంక, థాయిలాండ్, టర్కీ, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, బ్రిటన్, వియత్నాం దేశాలతో ఈ ఒప్పందాలుచేసుకున్నట్లు విదేశాంగమంత్రి వివరించారు. యూరోపియన్ కూటమిలోని దేశాలతో కూడా ఖైదీల బదలీలకు ఒప్పందంచేసుకుందని, వీటిద్వారా వారి సొంతదేశాలకు వెళ్లినప్పటికీ అక్కడ శిక్షాకాలం పూర్తిచేయాల్సి ఉంటుందని మురళీధరన్ వివరించారు.

## ప్రపంచదేశాల్లో పెరుగుతున్న వైరస్ కేసులు

### 68.45 కోట్లకు పెరిగిన బాధితులు- 68.35 లక్షలకు చేరిన మృతులు

**జెనీవా, ఏప్రిల్ 6:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతున్నాయి. భారత్‌లోనూ ఇదే తీరు కనిపిస్తోంది. గురువారం నాటికి మొత్తం ప్రపంచ వ్యాప్తంగా 68.45 కోట్లమందికికరోనాసోకి వారిలో 68.35 లక్షలమంది చనిపోయారు. మరో 39,780 మంది పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 65.74 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.03 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.80 కోట్లమందికి వైరస్‌సోకి వారిలో 20.32 లక్షలమంది చనిపోయారు. మరో 6427 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.37 కోట్లకుపైగా నమోదుకాగా మరో 22.90 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తరఅ మెరికా దేశాల్లో మొత్తం 12.58 కోట్లకుపైగా కేసులునమోదుకాగా 16.23 లక్షలమరణాలు సంభవించాయి. మరో 7038 కేసుల పరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 12.14 కోట్లవరకూ నమోదుకాగా మరో 27.78 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.54 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.41 లక్షలమంది చనిపోయారు. మరో 15,521 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.99 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.39 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.84కోట్లకుపైగా కరోనాబాధితులుంటే వారిలో 13.53 లక్షలమంది చనిపోయారు. మరో 10,185 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 6,31,166 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2,58,670 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,73,647 మందిపరిస్థితి విషమించింది. 19 ద్వీపకల్ప దేశాల్లో 1.40 కోట్లకుపైగా నమోదుకాగా 26,715 మంది చనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,52,725 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు ఆయా దేశాలు హెల్త్‌బులిటెన్లు విడుదలచేసాయి.

## హైకోర్టు జోక్యంతో ఇల్తిజాముఫ్తీకి పాస్‌పోర్టు జారీ



**శ్రీనగర్, ఏప్రిల్ 6:** జమ్ముకాశ్మీర్ నాయకురాలు మాజీ ముఖ్యమంత్రి పిడిపి అధినేత్రి మెహబూబా ముఫ్తీకుమార్తె ఇల్తిజా ముఫ్తీ ఎట్టకేలకు రెండేళ్ల కాలపరిమితి కలిగిన పాస్‌పోర్టు సాధించుకుంది. విదేశాల్లో ఆమె ఉన్నత చదువులు చదువుకునేందుకు దరఖాస్తుచేసుకుంటే సిఐడి అధికారులు ఆమెకు వ్యతిరేకంగా నివేదిక ఇచ్చినట్లు ఆమె ఆరోపించారు. 35 ఏళ్ల ఇల్తిజా జమ్ముకాశ్మీర్ హైకోర్టును ఆశ్రయించారు. ఉన్నతచదువులకోసం విదేశాలకు వెళ్లాలనుకుంటున్నానని, అందుకు అనుగుణంగా తన ప్రయాణ పత్రాలకు అవసరమైన క్లియరెన్సులు ఇవ్వకుండా జాప్యంచేస్తున్నారని ఆమె తెలిపారు. తన పాస్‌పోర్టు జనవరి రెండవ తేదీ కాలం తీరిందని, కొత్త పాస్‌పోర్టుకు ముందుగానే దరఖాస్తుచేసానని ఇప్పటికీ ఇవ్వలేదన్నారు. ఇందుకు సంబంధించి ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయం అధికారులు, అదనపు సొలిసిటర్‌జనరల్‌ఇల్తిజాలకు లేఖరాస్తూ ఇల్తిజా ఉన్నత చదవులకు పాస్‌పోర్టు జారీచేసామని, ఏప్రిల్ ఐదవ తేదీనుంచి 2025 ఏప్రిల్ నాల్గవ తేదీవరకూ చెల్లుబాటు అవుతుందని వెల్లడించింది. స్పెషల్ డైరెక్టర్‌జనరల్ ఆఫ్‌పోలీస్ సిఐడి విభాగం అధికారులు ఆమెకు పాస్‌పోర్టు జారీకి సుముఖంగా లేరని అందువల్లనే జాప్యంజరిగిందన్నారు. పాస్‌పోర్టు అధికారి దవీందర్‌కుమార్ ఒక సమగ్రనివేదికను సిఐడినుంచి కోరితే వారు ఇవ్వలేదని, ముందుగా ఇచ్చిన నివేదికనే ఇచ్చారని పాస్‌పోర్టు అధికారులు తెలిపారు. యుఎఇలో మాస్టర్స్ డిగ్రీచేసేందుకు వెళుతున్న ఇల్తిజాకు ఇపుడు పాస్‌పోర్టు జారీ అయిందని కుమార్ కోర్టుకుసైతం తెలిపారు. సిఐడి ఇచ్చిన ముందు నివేదిక పూర్తిగా అవాస్తవాలతో కూడి ఉందని, నా హక్కులను హరించివేస్తున్నారని, ప్రతికూల నివేదికలు ఇచ్చి నాకు పాస్‌పోర్టు రాకుండా అడ్డుకున్నారని ఇల్తిజా ఆరోపించారు. గడచిన ఏడాది మార్చిలో కూడా మెహబూబా ముఫ్తీ పాస్‌పోర్టు కాలపరిమితి తీరింది. ఆమె 80 ఏళ్ల తల్లి గుల్షన్ నజీర్‌కు కూడా పాస్‌పోర్టు జారీకి సిఐడి నివేదిక ప్రతికూలంగా ఇచ్చింది. మెహబూబా దరఖాస్తు ఇప్పటికీ పెండింగ్‌లోనే ఉంది. అయితే ఆమె తల్లికి మాత్రం ప్రయాణపత్రాలను మంజూరుచేసారు. అదికూడా హైకోర్టు ఆదేశాలతోనే జరిగిందని ఇల్తిజా చెప్పుకొచ్చారు.

# నియంతృత్వంవైపు నడిపిస్తున్న ప్రధాని మోడీ ధోరణులు

### విపక్షాల ఐక్యత సమావేశంలో మల్లికార్జున్ ఖర్గే



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** మోడీ ప్రభుత్వం నిర్వహించిన రెండో విడత బడ్జెట్ సమావేశాలు అర్థవంతమైన చర్చలులేకుండా అర్థాంతరంగా ఏకపక్షంగా ముగించారని, ఇదే వైఖరిని అధికారపక్షం కొనసాగిస్తే దేశం నియంతృత్వంపు వెళుతుందని 19 ప్రతిపక్ష పార్టీలనాయకులు హెచ్చరించారు. కాంగ్రెస్, టిఎంసి, బిఆర్‌ఎస్, సమాజ్‌వాదిపార్టీలతోసహా మొత్తం 19 పార్టీలు గురువారం ఢిల్లీలో మీడియా సమావేశం ర్వహించారు. పార్లమెంటునుంచి విజయ్‌చౌక్‌వరకూ పాదయాత్రను నిర్వహించారు. తర్వాత కనిస్టట్యూషన్ క్లబ్‌లో మీడియాతోమాట్లాడారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే ఇతర నాయకులు విపక్ష పార్టీల ఐక్యతను మరింత ముందుకు తీసుకెళ్లాలనినిర్ణయించారు. ఆదాని అంశంపై జెపిసి డిమాండ్‌ను పక్కదోవ పట్టించేందుకే మోడీప్రభుత్వం విపక్షాలపై సాకులు రుద్దుతోందని, సభకు అంత రాయం కలిగి స్తున్నట్లు చెప్పు కొస్తోందని ఆ రో వి ంచారు. టిఎంసి, బిఆర్ ఎస్, ఆమ్ ఆద్మీపార్టీ, సమాజ్‌వాది పార్టీలు ఈసారి ఒకేవేదికపైకి వచ్చాయి. అంతకుముందు జరిగిన సందర్భాల్లో ఈపార్టీలు తమ వైఖరిని స్పష్టం చేయలేదు ఇపుడు ఆదాని వ్యవ హారంలో ప్రభు త్వం అను సరిస్తు నన తాత్సా రవైఖరికి నిరసన గానే 19 పార్టీలు ఒకేతాటిపైకి వచ్చినట్లు సీనియర్‌నేతలు వెల్లడించారు. 50 లక్షలకోట్ల బడ్జెట్‌ను కేవలం 12 నిమిషాల్లోనే ఆమోదించారని, నిరంతరం ప్రతిపక్ష పార్టీలను విమర్శించడమే పనిగాపెట్టుకున్న బిజెపినేతలకు కీలకమైన బడ్జెట్‌పై చర్చించే ఆసక్తిలేదన్నారు. ఎప్పుడు నోటీసు ఇచ్చినా విపక్షాలను మాట్లాడేందుకు అనుమతించడంలేదని, తన 52ఏళ్ల ప్రజాజీవితంలో మొదటిసారి వింత అనుభవం ఎదుర్కొన్నట్లు తెలిపారు. ఈ సంఘటనలు గతంలో ఎప్పుడే జరగలేదని మోడీ హయాంలోనే జరుగుతోందన్నారు. భారత్‌జోడో యాత్ర తర్వాత బిజెపి రాహుల్ గాంధీ అంటేనే భయపడుతోందని తమిలనాడునేత టిఆర్‌బాలు విమర్శించారు. మొట్టమొదటిసారి అధికారపక్ష సభ్యులు సభను కొన సాగనీయకుండా అడ్డుకోవడంజరిగిందని అన్నారు. బిఆర్‌ఎస్ ఎంపి కేశవరావు మాట్లాడుతూ పార్టీలకు విధివిధానాలు వేరుగా ఉంటాయని అయితే అవన్నీ కలిసి ఒకేవేదికపైకి వచ్చాయని, మమ్మల్ని వేరుచేయాలన్న ప్రయత్నాలు అన్నీ బెడిసికొట్టాయని, ఇపుడు అన్ని విపక్ష పార్టీలు పటిష్టవేదికగా మారాయని అన్నారు. రేపు ఏంజరుగుతుందన్నది మాకు వదిలేయండి ఎంత సమిష్టిగా ప్రభుత్వ వ్యతిరేక విధానాలు ఎదుర్కొంటారో మీరే చూస్తారు అని ప్రకటించారు. 18నుంచి 19 పార్టీలు ఆదాని అంశాన్ని లేవనెత్తాయని, రెండున్నరేళ్లలోనే 12 లక్షలకోట్లకు ఎలా ఎదిగిందని వారు సమాధానం ఇవ్వాలన ఇపట్టుబట్టారు. జెపిసి దర్యాప్తు జరిపించాల్సిందేనని పేర్కొన్నారు. ఆదాని అంశంలో ప్రభుత్వం కుంటిసాకులు చెపుతోందని, ఆదానికి మోడీకి ఏదో రహస్యం దాగి ఉందని ఖర్గే అన్నారు. ఎప్పుడు పార్లమెంటులో ఆదాని అంశం లేవనెత్తినా రాహుల్‌గాంధీ క్షమాపణ చెప్పాలంటే బిజెపి సభ్యులు ముందుకువచ్చారని గుర్తుచేసారు. జెపిసి దర్యాప్తునకు ఆదేశిస్తే విపక్షపార్టీల ఎంపిలకు అందుకు సంబంధించిన పత్రాలు చూసేందుకు వీలవుతుందన్నారు. రాహుల్ అనర్హత వేటుపై స్పందించిన అన్ని పార్టీలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆదాని అంశంపైనా, కులగణన చేపట్టాలన్న డిమాండ్లతో ప్రనతిపక్షాలు ముందుకు వెళతాయన్నారు. భవిష్యత్తు కార్యాచరణపై అన్ని పార్టీల అధ్యక్షులతో చర్చలుజరిపి నిర్ణయిస్తామని, ముందు కులగణన మా అజెం డాలో కీలకమని అన్నారు. సిపిఐ, సిపిఎం, ఆర్జేడి, ఐయు ఎంఎల్, జెడియు పార్టీలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 5328, మృతి 6 మంది దేశంలో మొత్తం కరోనా బాధితుల సంఖ్య 4,47,39,054

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్6:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 5328 కేసులు నమోదయ్యాయి. మృతి ఆరుగురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,39,054 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,82,538 మంది కోలుకోగా 25,587 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,929కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.76 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,46,870కి చేరగా, 79,94,545 మంది వరకు కోలుకున్నారు. 1,48,451మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,42,466కి చేరింది. అందులో 67,62,594మంది కోలుకున్నారు. 71,643మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,78,661కి చేరింది. అందులో 40,36,856 మంది కోలుకున్నారు. 40, 328మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,97,744కి చేరింది. అందులో 35,58,478 మంది కోలుకున్నారు.

# బిజెపిలో చేరిన ఎకె ఆంటోని కుమారుడు

### ఒక్క కుటుంబంకోసం కాదు దేశం కోసం పనిచేస్తా

### పియూష్ గోయల్ సమక్షంలో పార్టీలోచేరిన అనిల్ కె ఆంటోని



**తిరువనంతపురం, ఏప్రిల్ 6:** కాంగ్రెస్ పార్టీనుంచి నిష్క్రమిస్తున్నట్లు ప్రకటించిన కొన్నరోజులకే కాంగ్రెస్ వృద్ధనేత, గాంధీ కుటుంబానికి విధేయుడుగా ఉన్న ఎకె ఆంటోని కుమారుడు అనిల్ ఆంటోని భారతీయ జనతాపార్టీలో చేరారు. అనిల్ ఆంటోని తండ్రియుపిఎ హయాంలో రక్షణశాఖ మంత్రిగా కూడాపనిచేసారు. కేంద్ర మంత్రులు పియూష్‌గోయాల్; వి మురళీధరన్‌ల సమక్షంలో ఆయన పార్టీలోచేరారు. గురువారం అనేక మంది కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు కూడా ధర్మాన్ని అనుసరించి వ్యవహాతీస్తున్నారని, ఒక కుటుంబం కోసం కాదని, దేశం కోసం పనిచేయాలన్నదే తన ధర్మమని అనిల్ పేర్కొన్నారు. ఆంటోని తిరువనంతపురానికి వచ్చిన తర్వాత ఈ తండ్రీ కుమారులిద్దరూ వేరపడినట్లు తెలుస్తోంది. ఎకె ఆంటోని రాజ్యాసభ పదవీకాలం పూర్తికావడంతో ఆంటోని తిరువనంతపురానికి చేరుకున్నారు. బిజెపిలో చేరిన అనిల్ మాట్లా డుతూ తన రాజకీయ కెరీర్ వృద్ధికి తన తండ్రి ఎంతమాత్రం ఉప యోగపడలేదని అన్నారు. ఆంటోని కుమారుడి వైఖరికి పూర్తిగా అసంతృప్తికి గురయినట్లు తెలిపారు. అయితే అనిల్‌మేజర్ అయినందున ఏంచేయాలన్న నిర్ణయం తీసుకునే హక్కు స్వేచ్ఛ ఆతడికి ఉన్నాయన్నారు. 36 ఏళ్ల అనిల్ కె ఆంటోని నాలుగురోజులక్రితమే బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలను ఢిల్లీలో కలిసి చర్చలుజరిపారు. జనవరిలోనే ఆయన కాంగ్రెస్ పార్టీకి రాజీనామాచేసారు. బిబిసి డాక్యుమెంటరీపై విమర్శలుచేసారు. పార్టీనుంచి రాజీనామాచేస్తూ ప్రధానిమోడీనే లక్ష్యంగాచేసుకుని ఈ డాక్యుమెంటరీ తీసారన్నారు. పార్టీకి సంబంధించిన అన్నివిభాగాల పదవులనుంచి వైదొలుగుతున్నట్లు సోషల్‌మీడియాలో చెప్పిన ఆంటోని ఇపుడు బిజెపి తీర్థం పుచ్చుకున్నారు. రాహుల్ గాంధీ పట్ల అపారమైన గౌరవాభిమానాలున్నాయని, అయితే ఆయన చుట్టూ ఉన్న నాయకులతో ఎప్పటికైనా ముప్పు ఉంటుందన్నారు. కేరళ యూనిట్ కాంగ్రెస్ తనను పక్కనపెడుతోందని, 2017లో పార్టీలో చేరినప్పటినుంచి కేరళ కాంగ్రెస్ యూనిట్ తనను పట్టించు కోలేదన్నారు. రాష్ట్ర నాయకత్వానికి తనపై సైబర్ విమర్శలు చేస్తున్నట్లు ఫిర్యాదులుచేసినా పట్టించుకోలేదన్నారు. అందువల్లనే నేను పార్టీలోచేరి తప్పుచేసినట్లు భావించానని అన్నారు. రాష్ట్రపతి ఎన్నికల్లో శశిథరూర్‌కే మద్దతిచ్చానని అన్నారు. చంచాలు, సైకోపంత్‌లు కొందరితోనే పనిచేసేందుకు పార్టీ కట్టుబడి ఉందని విమర్శలుచేసారు. గడచిన కొన్నేళ్లుగా పార్టీనుంచి వెల్లువలా నేతలు బయటికిపోతున్నా టాప్ నాయకత్వం గమనించడంలేదని అన్నారు. అనేకమంది సీనియర్ నాయకులు, మాజీ మంత్రులు, మాజీ ముఖ్యమంత్రులు, ఎంతో నైపుణ్యం ఉన్న యువత కూడా పార్టీని వీడుతున్నారని అయినా హైకమాండ్‌కు ఈవలసలు చేరడంలేదన్నారు.

# ఆక్స్‌ఫామ్ స్వచ్ఛంద సంస్థపై సిబిఐ దర్యాప్తునకు సిఫారసు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** ప్రపంచస్థాయిలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఎన్‌జిఒ సంస్థ ఆక్స్‌ఫామ్ భారతీయ యూనిట్ విదేశీ నిధుల క్రమబద్దీకరణ చట్టం నిబంధనలు ఉల్లంఘించిందని కేంద్ర హోంశాఖ సిబిఐ దర్యాప్తునకు ఆదే శించింది. ఆక్సఫామ్ ఇండియా తన విదేశాలనుంచి వచ్చిన నిధులను విభిన్న సంస్థలకు బదలాయించిందని,




ఇతర ఎన్‌జిఒలకు సైతం పంపిణీచేసిందని, ఎఫ్‌సిఆర్ఎ కింద రిజిష్టరు అయినా కూడా ఇలాంటి బదలీఉ జరక్కూడదని ఇందుకు సంబంధించి చట్టసవరణ జరిగిందని హోంశాఖ వెల్లడిస్తోంది. ఎఫ్‌సిఆర్ఎ చట్టానికి 2020 సెప్టెంబరు 29న సవరణలు జరిగాయని, ఇవన్నీ అమలుకు వచ్చిన తర్వాతనే ఆక్స్‌ఫామ్ విదేశీ నిధులను పలుసంస్థలకు బదలాయించిందని హోంశాఖ అనుమానించింది. ఆక్స్‌ఫామ్‌కు వచ్చిననిధులను చట్టంలో ఉన్న లొసుగులను ఆధారంచేసుకుని ఇతర రిజిష్టరు అయిన సంస్థలకు బదలాయించిందని, లాభదాయక సంప్రదింపుల మార్గంలో ఈ నిధుల బదలాయింపు కొనసాగిందన్నారు. ఆక్స్‌ఫామ్ ఇండియా భారత్‌లో సామాజిక కార్యకలాపాలకు రిజిష్టరు అయింది. ఢిల్లీ కేంద్రంగా ఉన్న మేధావుల కేంద్రం పోలిసీ రీసెర్చ్ సెంటర్‌కు నిధులు బదలాయించింది. తన అనుబంధ విభాగాలు, కమిషన్ ఫోరమ్‌లోపనిచేస్తున్న సభ్యుల ద్వారా పంపిణీచేసిందని అంచనా. ఆక్స్‌ఫామ్ ఇండియా టిడిఎస్ గణాంకాలు చూస్తుంటే 12,71,188 రూపాయలు సిపిఆర్‌కు 2019:20లో చెల్లించినట్లు రిటర్నుల్లో చూపించింది. ఆక్స్‌ఫామ్ ఇండియాకు రూ.1.50 కోట్ల విదేశీ నిధులు తన విదేశీ నిధుల ఖాతాకు రాబట్టింది. అయితే ఎఫ్‌సిఆర్ఎ ఖాతాకు రావాల్సిన నిధులు నేరుగా విదేశీ ఖాతాలో జమచేసుకుందని హోంశాఖపరిశీలనలో తేలింది. తద్వారా ఎఫ్‌సిఆర్ఎ నిబంధనలు ఉల్లంఘించి నట్లు తెలుస్తోంది. గతనెల 20వ తేదీ హోంశాఖ సిబిఐ దర్యాప్తునకు ఆదేశించింది. మానవహక్కుల కార్యకర్త హర్ష్ మందిర్, మరో ఎన్‌జిఒ వ్యవస్థాపకుడు అమన్ బిరాదరిలపై దర్యాప్తునకు ఆదేశించింది. గత ఏడాది జనవరి 22వ తేదీ ఆక్స్‌ఫామ్ లైసెన్సును సస్పెండ్‌చేసింది. దీనితో హోంశాఖవద్ద సంస్థ రివిజిన్‌పిటిషన్ దాఖలుచేసింది. చట్టాలను ఉల్లంఘించిందని మార్చి ఒకట వతేదీ ఆరునెలలపాటు సస్పెండ్‌చేసింది. విదేశీ విరాళాలు అందుకుంటున్న స్వచ్ఛంద సంస్థలన్నీ కూడా విధిగా హోంశాఖ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకుని ఉండాలి. ఆదివాసిలు, దళితులు, ముస్లింలు, అసంఘటిత రంగ కార్మికులు, మహిలలు, బాలికల రక్షణకోసం పనిచేస్తున్నామని, హింసలేని జీవితాలు కొనసాగించేవిధంగా కృషిచేస్తున్నట్లు ఆక్స్‌ఫామ్ ప్రకటించింది. 2018నుంచి 2022 మధ్యకాలంలో 1827 ఎన్‌జిఒల లైసెన్సులను రద్దుచేసినట్లు తేల్చింది. 2023 మార్చి 10వ తేదీన మరో 16,383 సంస్థల లైసెన్సులు రద్దుచేసింది. అంతేకాకుండా 44,549 కోట్ల విదేశీ నిధులు ఇప్పటివరకూ భారతీయ ఎన్‌జిఒలు గడచిన మూడేళ్లలోనే సాధించుకోగలిగాయి. 2019:20లో 16,306.04 కోట్లు, 2020:21లో 17,058.64 కోట్లు, 2021:22లో 22,085 కోట్లు విరాళాలు సేకరించినట్లు రాజ్యసభకు హోంశాఖ గతనెలలోనే నివేదిక ఇచ్చింది. ఆదాయపుపన్నుశాఖ సిపిఆర్, ఆక్స్‌ఫామ్ ఇండియాలపై ఇప్పటికే సర్వేలునిర్వహించింది.




## ముగిసిన పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

### లోక్‌సభ 45 గంటలు, రాజ్యసభ 31 గంటలు

### షెడ్యూల్‌కన్నా అతి తక్కువ సమయం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు సోమవారం ముగిశాయి. ప్రతిపక్షాల ఆందోళనలతో వాయిదాల పర్వం కొనసాగింది. దాంతో, ఉభయసభల్లో ఏ అంశంపైనా చర్చ జరగకుండానే రెండో విడత సమావేశాలు ముగిశాయి. షెడ్యూల్‌కన్నా తక్కువ సమయమే పని చేశాయి. మలివిడత బడ్జెట్ సమావేశాల్లో లోక్‌సభ మొత్తంగా 45 గంటలు, రాజ్యసభ 31 గంటలు పని చేశాయని ఓ థింక్‌ట్యాంక్ సర్వే వెల్లడించింది. పార్లమెంట్ రెండో విడత సమావేశాలు మార్చి 13న ప్రారంభమయ్యాయి. అదానీ గ్రూప్‌పై హిండెన్‌బర్గ్ పరిశోధక సంస్థ ఇచ్చిన నివేదిక అంశం ఉభయసభలను కుదిపేసింది. అదానీ గ్రూప్‌పై వచ్చిన ఆరోపణలపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ ఏర్పాటుకు ప్రతిపక్షాలు పట్టుపట్టాయి. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉభయసభల్లో ఆందోళనలకు దిగాయి. దాంతో, సభలు స్తంభించిపోయాయి. షెడ్యూల్ ప్రకారం మలివిడత లోక్‌సభ సమావేశాలు 133 గంటలు నిర్వహించాల్సి ఉండగా, కేవలం 45 గంటలు(34.28 శాతం) మాత్రమే జరిగాయి. రాజ్యసభను 130 గంటలు నిర్వహించాల్సి ఉండగా, 31 గంటలు(24 శాతం) మాత్రమే పని చేసిందని పిఆర్‌ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్ డేటా తేల్చింది. లోక్‌సభలో 4.32 గంటలు, రాజ్యసభలో 1.85 గంటలు ప్రశ్నోత్తరాల కోసం కేటాయించారు. గురువారం ఉదయం లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లా బడ్జెట్ సమావేశాలు ముగిసినట్లు ప్రకటిస్తూ సభను నిరవధికంగా వాయిదా వేశారు. 14.45 గంటలపాటు సాధారణ బడ్జెట్‌పై చర్చించగా, 145మంది ఎంపీలు అందులో పాల్గొన్నట్లు తెలిపారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై 13.44 గంటలపాటు చర్చించగా, 143మంది ఎంపీలు పాల్గొన్నట్లు వెల్లడించారు. ఈ సమావేశాల్లో మొత్తం 8 బిల్లులను ప్రవేశపెట్టగా.. ప్రతిపక్షాల ఆందోళనల నడుమ ఆరు బిల్లులకు లోక్‌సభ ఆమోదం తెలిపింది.

## రూ.50 లక్షల కోట్ల బడ్జెట్‌ను 12 నిమిషాల్లోనే ఆమోదిస్తారా!: ఖర్గే



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువల గురించి చాలా మాట్లాడుతుందే తప్పా. పాటించదని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. పార్లమెంటు హౌస్ నుంచి విజయ్ చౌక్ వరకు నిర్వహించినో తిరంగా మార్’ అనంతరం మీడియా సమావేశంలో ఖర్గే మాట్లాడారు. బడ్జెట్ సెషన్‌ను సాఫీగా నడవనీయకుండా చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆరోపించారు. పార్లమెంటులో ఎటువంటి చర్చ లేకుండానే 12 నిమిషాల్లోనే రూ.50 లక్షల కోట్ల బడ్జెట్‌ను ఆమోదించింది. పైగా ప్రతిపక్ష పార్టీలు సహకరించడం లేదని ఆరోపించింది అని బిజెపి ప్రభుత్వంపై ఖర్గే మండిపడ్డారు. అధికార పార్టీ ప్రతినిధులే పార్లమెంటులో గందరగోళం సృష్టించారని ఆరోపించారు. ప్రతిపక్షాలకు సభలో మాట్లాడేందుకు అనుమతించలేదని, తన 52యేళ్ల ప్రజాజీవితంలో ఎప్పుడూ ఇలా జరగలేదని పేర్కొన్నారు. అదానీ వ్యవహారంలో సంయుక్త పార్లమెంటరీ సంఘం విచారణకు ప్రభుత్వం ఎందుకు భయపడుతోందని ఖర్గే ఈ సందర్భంగా ప్రశ్నించారు. దీని వెనుక ఏదో మతలబు దాగుందని, అందుకే జెపిసి విచారణకు అంగీకరించడం లేదని ఆరోపించారు.

## కర్ణాటకలో కాంగ్రెస్ రెండో జాబితా ఖర్గే కుమారుడుసహా 42 మందికి టికెట్లు

**బెంగళూర్, ఏప్రిల్ 6:** కర్నాటక అసెంబ్లీకి పోటీ చేసే 42మంది అభ్యర్థుల రెండో జాబితాను కాంగ్రెస్ గురువారం విడుదల చేసింది. మొదటి జాబితాలో 124 నియోజకవర్గాలకు కాంగ్రెస్ తమ అభ్యర్థులను ఖరారు చేసిన విషయం తెలిసిందే. రెండో జాబితాలో ఇటీవలే ఇతర పార్టీల నుంచి కాంగ్రెస్‌లోకి చేరిన నలుగురికి టికెట్లు కేటాయించింది. వారిలో ముగ్గురు బిజెపి నుంచి, ఒకరు జెడిఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. బుధవారమే రెండో జాబితాను విడుదల చేయాల్సి ఉండగా, టికెట్ల కోసం పోటీ తీవ్రంగా ఉండటంతో ఒకరోజు ఆలస్యమైందని చెబుతున్నారు. ఆ రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు డికె శివకుమార్, మాజీ సిఎం సిద్ధరామయ్య వర్గాల మధ్య పోరు తీవ్రంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇరువురు నేతలు తమకు అనుకూలురైనవారికి టికెట్లు ఇప్పించుకునేందుకు లాబీయింగ్ చేస్తున్నారు. బిజెపికి రాజీనామా చేసి ఇటీవలే కాంగ్రెస్‌లో చేరిన బాబూరావు చించన్‌సూర్‌కు గురుమిత్కల్ స్థానం టికెట్ ఇచ్చారు. బేలూర్ నుంచి బి.శివరామ్‌కు, మాండ్య నుంచి రవికుమార్‌కు, ఉడుపి నుంచి ప్రసాద్‌రాజ్ కచన్‌కు, తుముకూర్ సిటీ నుంచి ఇక్బాల్ అహ్మద్‌లకు టికెట్లు కేటాయించారు. మాజీ సిఎం సిద్ధరామయ్యకు వరుణ, డికె శివకుమార్‌కు కనకపుర, మల్లికార్జునఖర్గే కుమారుడు ప్రియాంక్‌ఖర్గేకు చితాపూర్(ఎస్‌సి రిజర్వ్‌డ్) స్థానం కేటాయించారు. బిజెపికి రాజీనామా చేసి, కాంగ్రెస్‌లో చేరిన పుట్టన్నకు రాజాజీనగర్ టికెట్ కేటాయించారు.

# సీపీఐ తొలితరం నేత కామ్రేడ్ గంగిశెట్టి జీవితం అందరికీ ఆదర్శం...



భీమవరం, ఏప్రిల్ 6 ప్రభాతవార్త : కమ్యూనిస్టు ఆశయ సాధనే లక్ష్యంగా కష్టజీవుల అభ్యున్నతికి నిస్వార్థంగా జీవితాంతం శ్రమించిన తొలితరం కమ్యూనిస్టు కడలి గంగిశెట్టి జీవితం అందరికీ ఆదర్శం కావాలని సీపీఐ పశ్చిమ గోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు అన్నారు. ఇటీవల నవుడూరులో వృద్ధాప్యంతో మృతి చెందిన సీపీఐ తొలితరం నేత కడలి గంగిశెట్టి సంతాపసభ గురువారం భీమవరం ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ కార్యాలయం నందు నిర్వహించారు. ఈసందర్భంగా భీమారావు గంగిశెట్టి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడుతూ సమాజంలో అసమానతలు,దోపిడీలేని సమసమాజ స్థాపన లక్ష్యంగా గంగిశెట్టి మొక్కవోని ధైర్యంతో విరామమెరుగని పోరాటాలు చేశారన్నారు. భూమి కోసం భుక్తి కోసం శ్రమజీవుల విముక్తి కోసం సీపీఐ నిర్వహించిన అనేక ఉద్యమ, పోరాటాల్లో గంగిశెట్టి క్రియాశీలక పాత్ర నిర్వహించారన్నారు. పోలీసుల అక్రమ నిర్బంధాలు, అణచివేతను లెక్కచేయకుండా పనిచేశారన్నారు. కల్లు గీత కార్మికులు హక్కుల సాధనకు ఉద్యమించారన్నారు. పార్టీ పట్ల అచంచలమైన విశ్వాసం, అంకితభావంతో పనిచేసిన గంగిశెట్టి చివరి శ్వాస వీడేవరకూ సీపీఐని వీడలేదన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం.సీతారాం ప్రసాద్ సంతాపసభకు అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఎన్నో కమ్యూనిస్టు ఉద్యమ పోరాటాల్లో అమరజీవి యాళ్ళబండి పోలిశెట్టితో కలసి ఉద్యమించారన్నారు. నీతి, నిజాయితీతో వుంటూ సీపీఐ ఉద్యమాభివృద్ధికి గంగిశెట్టి ఎనలేని కృషి చేశారన్నారు. ప్రజానాట్యమండలి ద్వారా అనేక కళారూపాలు ప్రదర్శించి ప్రజలను చైతన్య వంతులను చేయడంలో తన వంతు కృషి చేశారన్నారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఎం.వైకుంఠం మాట్లాడుతూ గంగిశెట్టిప్రజా సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటాలు సాగించారన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళింగ లక్ష్మణరావు,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సనపల శ్రీనివాస్,ఛాన్ భాషా, రాంబాబు తదితరులు పాల్గొని గంగిశెట్టి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## ట్రిపుల్ ఐటీలో ప్రమాదవశాత్తు సానిటరీ కార్మికుడు మృతి






నూజివీడు పట్టణంలోని ట్రిపుల్ ఐటి క్యాంపస్ లో శానిటరీ కార్మికునిగా విధులు నిర్వర్తిస్తున్న ఎలమందల గ్రామానికి చెందిన ముళ్లపూడి. ప్రసాదరావు (30) ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందాడు. అప్పటివరకు క్లీనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించి భోజనానికి వచ్చి కూర్చోగా, హఠాత్తుగా పడిపోవడంతో సమీపంలోని వారు నూజివీడు ఏరియా ఆసుపత్రికి తరలించారు. మార్గమధ్యలో మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారిస్తున్నారు. మృతునికి భార్య,ఇద్దరు కుమార్తెలు,ఏడు నెలల బాబు ఉన్నట్లు స్థానికులు తెలియజేశారు. ఈ సంఘటనకు సంబంధించి పట్టణ సీఐ ఎంవీవీఎస్ఎన్ మూర్తి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సంఘటన ట్రిపుల్ ఐటి క్యాంపస్లో తీవ్ర భయాందోళన కలిగిస్తోంది.

# అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

తణుకు– ప్రభాత వార్త: తణుకు మండలం వెంకటరాయపురం గ్రామానికి చెందిన వేల్పూరి దుర్గాప్రసాద్ (22) అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. తాపీ పని చేసుకుంటూ గ్రామంలో దుర్గాప్రసాద్. జీవిస్తున్నారు రాజమండ్రి కి చెందిన ట్రాన్స్ జెండర్ రెజీనాతో గత కొంతకాలంగా దుర్గాప్రసాద్ కు పరిచయం ఏర్పడింది. ఈ క్రమంలో ఈ నెల 4న మండపాక యల్లారమ్మ జాతర సందర్భంగా గ్రామానికి రెజీనా వచ్చింది. అదే రోజు రాత్రి కాలువ పక్కనే రేకుల షెడ్డులో దుర్గాప్రసాద్, రెజీనా కలిసి మద్యం తాగారు .అనంతరం అక్కడే దుర్గాప్రసాద్, రెజీనాలు నిద్రించారు. తెల్లారేసరికి దుర్గాప్రసాద్ కనిపించకపోవడంతో తల్లి మహాలక్ష్మి రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది .కేసు నమోదు చేసి



దర్యాప్తు చేపట్టిన పోలీసులకు యర్రనీలిగుంట వద్ద కాల్వలో దుర్గ ప్రసాద్ మృతదేహం లభ్యం అయింది. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి తణుకు రూరల్ ఎస్సై గుర్రయ్య దర్యాప్తు చేస్తున్నారు.


# క్రమశిక్షణతో కూడిన విద్యతోనే ఉన్నత శిఖరాలు సాధ్యం : ప్రిన్సిపాల్ బలరాం


## -శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా స్నాతకోత్సవ వేడుకలు



ప్రభాతవార్త–ఏలూరు : పాఠశాల దశ నుండే విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించడం ద్వారా భవిష్యత్తులో ఉన్నత శిఖరాల అధిరోహించడం పెద్ద కష్టమేమి కాదని శ్రీ చైతన్య ఒలంపియాడ్ ప్రిన్సిపల్ ఎం.బలరాం అన్నారు. గురువారం స్థానిక విద్యానగర్లోని శ్రీ చైతన్య ఒలింపియాడ్ పాఠశాలలో ప్రాథమిక విద్యను పూర్తి చేసుకుని 6వ తరగతికి వెళ్ళే విద్యార్థినీ విద్యార్థులకు స్నాతకోత్సవాన్ని (గ్రాడ్యుయేషన్ డే) ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి పాఠశాల స్థాయిలో విద్యాభ్యాసం అనేది పునాది వంటిదని అటువంటి సమయంలోనే విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తే లక్ష్యాలను చేరుకోవడానికి మార్గం సుగమం అవుతుందన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు విద్యాభ్యాసంతో పాటు క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభకు పదును పెట్టినట్లు అవుతుందన్నారు. ఈ సందర్భంగా 5వ తరగతి దిగ్విజయంగా పూర్తిచేసుకుని 6వ తరగతిలోనికి ప్రవేశించే విద్యార్థినీ విద్యార్థులను అభినందించి, శుభాశీస్సులు అందించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు పట్టాలు, ప్రశంసాపత్రాలు, మెడల్స్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల రీజనల్ ఇన్చార్జి పార్థసారథి, కో– ఆర్డినేటర్ సిహెచ్.ఉదయ్ భాస్కర్, డీన్ కె.వి.లక్ష్మణ్ కుమార్, సి–బ్యాచ్ ఇన్చార్జీ ఈజేకే.వర్మ, ప్రైమరీ ఇన్చార్జి సిహెచ్.యశోద రాణి, ప్రీ ప్రైమరీ ఇన్చార్జి రుఖాన్సీ లక్ష్మీ, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నిందితులు అరెస్ట్ ఎస్సై కానిస్టేబుల్స్ కు రివార్డులు డి.ఎస్.పి అశోక్ కుమార్ గౌడ్





నూజివీడు ఏప్రిల్06 ప్రభాతవార్త: బొద్దనపల్లి హత్య కేసులో నిందితులను బుధవారం అరెస్టు చేసినట్లు నూజివీడు డిఎస్పి ఈడే అశోక్ కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం నూజివీడు సీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో నిందితులను అరెస్ట్ చేసినట్లుగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల నాలుగో తేదీ అర్ధ రాత్రి 02.30 గం,, ల సమయంలో ఆగిరిపల్లి మండలం బొద్దనపల్లి మామిడి తోటలో పట్టాలతో కప్పిన పాక ఇంటిలో గొడ్డలితో నరికి ఒక మగవ్యక్తిని చంపిన హత్య కేసులో ముద్దాయిలను అరెస్టు చేయాలని ఏలూరు జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ శర్మ ప్రతిష్టాత్మకంగా తీసుకొని, నూజివీడు డీఎస్పీ అశోక్ కుమార్ గౌడ్ కు ఇచ్చిన ఆదేశాలమేరకు వారి పర్యవేక్షణలో నూజివీడు రూరల్ సర్కిల్ సిఐ అర్.అంకబాబు అధ్వర్యంలో అగిరిపల్లి ఎస్సై యన్.చంటిబాబు ,సిబ్బంది సహాయముతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి బుధవారం నూజివీడు మండలం యనమదల చెక్ పోస్ట్ వద్ద ఇద్దరు ముద్దాయిలను నూజివీడు రూరల్ సర్కిల్ సిఐ అర్.అంకబాబు చాకచక్యముగా పట్టుకొని అరెస్టు చేసినట్లు వారు వివరించారు. ముద్దాయి నాగమణి అను ఆమెకు 2014 వ సం,, రం లో మైలవరానికి చెందిన ఆంజనేయులు అను అతని తో వివాహం జరిగి వారిరువురికి ఇద్దరు పిల్లలు జన్మించినారు. తరువాత వారి మధ్య మనస్పర్ధలు వచ్చి విడిపోయినట్లు పేర్కొన్నారు. 4 సంవత్సరాల క్రితం ఆగిరిపల్లి మండలం సీతారామపురం గ్రామానికి చెందిన,పాలకుర్తి గోపి తో నాగమణి కి అక్రమసంభందం ఏర్పరచుకోగా ఆవిషయం తెలిసిన గోపి భార్య తనను విడిచి వెళ్ళిపోయినది. గోపి నాగమణిలు ఇద్దరు బ్రతుకుదెరువుకు ఈదరలో ఒక కోళ్ళ దొడ్డిలో పనిచేసుకొనుచున్న సమయంలో ఈ కేసులో హత్యకు గురైన గోళ్ళ కోటయ్య(32) అనే కోటేశ్వర రావు నాగమణి కి పరిచయం అయ్యి తరచూ వారు మాట్లాడుకోవటం చేసేవారు. అప్పటి నుండి నాగమణి కోటేశ్వరరావుతో కూడా అక్రమ సంభందము ఏర్పరచుకుంది. ఆ తరువాత నాగమణి తన పిల్లలతో సహ కోటేశ్వరరావు దగ్గరకు వచ్చి కోటేశ్వరరావు నివశిస్తున్న బొద్దనపల్లి గ్రామంలో నివసిస్తున్నది. కొంత కాలం తరువాత మళ్ళీ నాగమణి కి గోపీకి మధ్య సానిహిత్యం పెరిగి అతనితో శారీరక సంభందము కొనసాగిస్తూవుండటం వలన, కోటేశ్వరరావు తో గొడవపడుతూ తిరిగి గోపి దగ్గరకు వెళ్లిపోవాలని అనుకుంది. దానికి కోటేశ్వరరావు ఒప్పుకోనందున గోపి , నాగమణి ఇద్దరు కలిసి ముందుగా వేసుకున్న పథకం ప్రకారం ఈనెల4 న అర్ధ రాత్రి సమయంలో బొద్దనపల్లి మామిడి తోటలో కోటేశ్వర రావు నివశిస్తున్న పట్టాలతో కప్పిన పాక ఇంటిలో నిద్రిస్తున్న కోటేశ్వరరావు పై గోపి, నాగమణి లు గొడ్డలితో దాడిచేసి నరికి చంపి పారిపోయి,ఎవరికి కనిపించకుండా మామిడి తోటలలో దాక్కున్నారు. బుధవారం జీలకరగూడెం గ్రామానికి వెళ్ళటానికి గోపి కి చెందిన టీవీఎస్ ఎక్సెల్ వాహనం పై ముద్దాయిలు అయిన గోపి,నాగమణి ప్రయాణిస్తుండగా నూజివీడు మండలం యనమదల గ్రామ చెక్ పోస్ట్ వద్దకు రాగా పోలీసులు పట్టుకున్నారు. ఈ కేసులో చాకచక్యముగా వ్యవరించిన నూజివీడు రూరల్ సిఐ ఆర్.అంకబాబు,ఆగిరిపల్లి ఎస్సై.చంటిబాబు సిబ్బంది పి. వాసు ను నూజివీడు డి.ఎస్.పి ప్రత్యేకంగా అభినందించారు.

## నేడు గుడ్ ఫ్రైడే




పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

# జంగారెడ్డిగూడెంలో రైస్ మిల్లుపై విజిలెన్స్ దాడులు



జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంలోని శ్రీలక్ష్మీగణపతి మోడరన్ రైస్ మిల్లుపై జిల్లా విజిలెన్స్ అధికారులు గురువారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా రూ. 35లక్షలు విలువైన ధాన్యాన్ని, పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఏలూరు జిల్లా విజిలెన్స్ సీఐ విల్సన్‌బాబు మాట్లాడుతూ జిల్లా విజిలెన్స్ ఎస్పీ కరణం కుమార్‌కు అందిన సమాచారం మేరకు తాము ఈ రైస్ మిల్లుపై దాడులు నిర్వహించామన్నారు. బుట్టాయగూడెంకు చెందిన ఒక వ్యక్తి పీడీఎస్ బియ్యాన్ని కిలోకి రూ. 8లు చొప్పున కొనుగోలు చేసి, ఈమిల్లులో రూ. 15లు చొప్పున అమ్మడానికి తీసుకురాగా, అతని వద్ద నుంచి 33 క్వింటాళ్ళ పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనపర్చుకున్నామని తెలిపారు. అతనికి చెందిన 1065 నెంబరు గల బడా బస్తీ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఏఎస్సై లక్ష్మణబాబు, జంగారెడ్డిగూడెం సీఎస్ డీటీ కె.రమేష్, ఎస్సై తదితర అధికారులు మిల్లును పూర్తిగా పరిశీలించడం జరిగిందన్నారు. ఈ మిల్లుకు యలమర్తి సత్యకిరన్ అనే వ్యక్తి లీజుకు తీసుకుని మిల్లును నడుపుతున్నారని తెలిపారు. ఈ మిల్లు సీఎంఆర్ రైస్ మిల్లుగా నమోదైందని, ధాన్యాన్ని కొని ప్రభుత్వానికి చౌక డిపోల ద్వారా అందజేసే రేషన్ బియ్యాన్ని తయారు చేసి ఇచ్చే విధంగా నమోదైందన్నారు. తమ పరిశీలనలో రిజిస్టర్లలో నమోదు కాని 1370 క్వింటాళ్ళ ధాన్యం, 65 క్వింటాళ్ళ రేషన్ బియ్యాన్ని గుర్తించి, వీటిని స్వాధీనపర్చుకున్నామని, వీటి విలువ రూ. 35లక్షలు వరకు ఉంటుందని అంచనాగా తెలిపారు. ఈ మిల్లు యజమానిపై 6ఏ, 7(1) సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేశామన్నారు. సివిల్ సప్లయిస్, విజిలెన్స్ అధికారులు సంయుక్తంగా ఆధ్వర్యంలో ఈ దాడులు నిర్వహించడంతో పట్టణంలో సంచలనంగా మారింది.



# ప్రసూతి సమస్యలకు ప్రత్యేక మెగా వైద్య శిబిరాలు భేష్

భీమవరం.ఏప్రిల్ 6 ప్రభాతవార్త : మహిళల్లో వచ్చే ప్రసూతి సమస్యల గుర్తించేందుకు ఉచిత వైద్య శిబిరాలు , మెగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం అభినందనీయమని శాసన మండలి చైర్మన్ కోయ్యేమోషేన్ రాజు అన్నారు గురువారం భీమవరం పురపాలక సంఘం పరిధిలో శ్రీకృష్ణ దేవరాయ కళ్యాణ మండపంలో భీమవరం ఆబ్స్టెట్రిక్స్ గైనిక్ సొసైటీ (బోగస్సి) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని శాసన మండలి చైర్మన్ కోయ్యే. మోషేన్ రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పట్టణంలో ఉన్న పేద ప్రజలకు సేవ చేయాలని మంచి దృక్పథంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఈ కార్యక్రమంలో మహిళలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని వినియో గించుకోవాలని ఆయన కోరారు. ఈ ఉచిత మెగా శిబిరం ఏర్పాటు చేసిన భీమవరం ఆబ్స్టెట్రిక్స్ గైనిక్ సొసైటీ (బోగస్సి) వారిని శాసన మండలి చైర్మన్ కోయ్యే. మోషేన్ రాజు అభినందించారు . ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా రెవిన్యూ అధికారి శ్రీమతి కె. కృష్ణ వేణి మాట్లాడుతూ మహిళలు వారి ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని ఆమె అన్నారు. మహిళలకు బ్రెస్ట్ క్యాన్సర్ పై స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం చాలా మంచి కార్యక్రమం అని ఆమె అన్నారు . ఈ రోజుల్లో క్యాన్సర్ చిన్న వయసులో కూడా రావడం జరుగు తుంద న్నారు. కాబట్టి ఇలాంటి క్యాంపులను ఉపయోగించుకుని క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేసుకోవడం ఉత్తమం అన్నారు . చాలామంది క్యాన్సర్ చివర దశలో వైద్య సేవలో పొందుతున్నారని దానివల్ల క్యాన్సర్ వ్యాధి తీవ్రత వల్ల ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. క్యాన్సర్ ను తొలి దశలను గుర్తించి వైద్యం అందిస్తే పూర్తిగా నయం అవుతుందని వైద్యులు చెబు తున్నారని గమనించాలని ఆమె కోరారు. ఈ సంస్థ ప్రెసిడెంట్ పద్మావతి ఆమె తల్లిదండ్రుల



జ్ఞాపకార్థం భీమ వరంలో ఈ ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసి మహిళలకు ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని డి ఆర్ వో శ్రీమతి కె. కృష్ణ వేణి అన్నారు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా డి. మహేశ్వర రావు మాట్లాడుతూ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలపై ఉచిత క్యాంపు బోగస్సి సంస్థ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.

# విధి నిర్వహణలో నిర్లక్ష్య వహించే అధికారులపై చర్యలు తప్పవు : ఎస్పీ శర్మ

ప్రభాతవార్త–ఏలూరు :విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే అధికారులపై శాఖపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ ఎం.రాహుల్ దేవ్ శర్మ హెచ్చరించారు. అదేవిధంగా సెబ్ అధికారులు గ్రామాల్లో పరివర్తన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు నాటు సారాయి వల్ల కలిగే అనార్థాలు, ఆరోగ్య సమస్యలపై అవగాహన కల్పిస్తూ నాటు సారాయి నిర్మూలనకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని ఆదేశించారు. గురువారం ఏలూరులోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఏలూరు జిల్లాలో గల ఏలూరు, చింతలపూడి, జంగారెడ్డిగూడెం, పోలవరం, కైకలూరు మరియు నూజివీడు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్స్పెక్టర్లతో, సేబ్ మరియు పోలీస్ అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ శర్మ మాట్లాడుతూ జిల్లాలో గంజాయి అక్రమ రవాణాను అరికట్టుట కొరకు నిత్యం రహదారులపై వాహన తనిఖీలను నిర్వహించాలని సూచించారు. స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు చెక్పోస్టుల వద్ద ప్రతి వాహనాన్ని నిశితంగా పరిశీలించి అక్రమ రవాణా నిర్మూలన కోసం పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో క్రికెట్ బెట్టింగ్ మాఫియా కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడంతో పాటు క్రికెట్ బెట్టింగ్ నిర్వహణపై అధికారులు ముందస్తు సమాచారాన్ని సేకరించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటి వరకు జిల్లాలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారులు సాధించిన ప్రగతిని గురించి నమోదు చేసిన కేసుల వివరాలను, గంజాయి అక్రమ రవాణా జరగకుండా తీసుకుంటున్న చర్యల గురించి అధికారులను అడిగి తెలుసుకొని నాటు సారాయి కేసుల్లో దర్యాప్తును వేగవంతం చేయడానికి అధికారులకు తగిన సూచనలు, సలహాలు అందించారు. కాగా గత మార్చి నెలలో గంజాయి అక్రమ రవాణా చేస్తున్న వారిపై కేసులు నమోదు చేయడంలో అత్యంత ప్రతిభ కనబరిచిన జిల్లా టాస్కోర్స్ ఇన్స్పెక్టర్ కృష్ణ ధనరాజ్ కీ, ఎస్ఐ అల్లురయ్య, పోలీస్ కానిస్టేబుల్ లకు మరియు చింతలపూడి ఎస్ఇబి పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్, కోర్ట్ లో



ఎక్కువ కేసులలో సిసి నెంబర్ లు తీసుకొన్న ఇన్స్పెక్టర్ సాయి స్వరూప్ కి ఎస్ఈబి కమిషనర్ ఇచ్చిన ప్రశంసాపత్రాలు, నగదు బహుమతిలను ఎస్పీ శర్మ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అదనపు ఎస్పీ ఎన్.సూర్యచంద్ర రావు, అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస చౌదరి, సూపరింటెండెంట్ అరుణ కుమారి, అసిస్టెంట్ సూపరింటెండెంట్ అమర బాబు, ఎస్ఇబి ఇన్స్పెక్టర్ ప్రసాద్ కుమార్, జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్, ఏలూరు ఇన్స్పెక్టర్ శ్రీనివాస రెడ్డి, మరియు ఇన్స్పెక్టర్ లు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎవరు ఎన్ని కుట్రలు చేసినా జగన్ జనపక్షమే

## మర్రి తిప్ప సభలో ప్రసాదరాజు



నరసాపురం రూరల్ ప్రభాతవార్త : ప్రతిపక్ష పార్టీలు వైయస్సార్ ప్రభుత్వంపై జగన్ పైఎన్ని కుట్రలు చేసినా ఎంతగా నిరా ధార ఆరోపణలు గుప్పించిన వెనకడుగు వేయరని ఆయన నుఎన్ని ఇబ్బందులకు గురిచేసినా జగన్ జనపక్ష మేనని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరు ప్రసా రాజు అన్నారు. శుక్రవారం ఆసరా మూడో విడత కార్యక్రమంలో భాగంగా నర్సాపురం మండలం మర్రి తిప్ప గ్రామంలో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. దర్బరేవు వేముల దేవి మర్రి తిప్ప తదితర గ్రామాల్లో కంపెనీ భూములు ఒక్క పైసా ఖర్చు లేకుండా రైతులకు 2000 మందికి పక్కా దస్తావేజులు తయారు చేయించి వారికి పూర్తి హక్కులతో అన్యాక్రాంతం చేసుకునే సమస్త హక్కులు కలిగి ఉండేలా దస్తావేజును లంచం అనేది లేకుండా తయారు చేయించిన ఘనత జగన్మోహన్ రెడ్డి దే అన్నారు. స్వాతంత్రం ముందు నుంచి ఈ భూములు కలిగి ఉండి కూడా తరతరాలుగా రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని అలాంటి వారికి దస్తావేజు తయారు చేయించి ఎవరైతే భూమి హక్కు దారో వారికి టైటిల్ ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వా నిదే అన్నారు .ఆసరా కింద 322 మందికి నాలుగు కోట్ల 20 రెండు లక్షలు చెక్ అందజేశారు. వైయస్సార్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



## కైకలూరు లో ఘనంగా బిజెపి 43 వ ఆవిర్భోత్సవ దినోత్సవ వేడుకలు



కైకలూరు ఏప్రిల్ 6 (ప్రభాతవార్త): భారతీయ జనతాపార్టీ 43 వ ఆవిర్భోత్సవ దినోత్సవ వేడుకలు కైకలూరు పట్టణంలో మండల అధ్యక్షులు కట్టా వీర రాఘవులు ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యవక్త సీనియర్ బిజెపి రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ 1951 సం?నుండి భారతీయ జనసంఘ్ గా మనుగడలో ఉండి 1977 లో ఎమర్జన్సీ విధించి దేశం లో పౌరహక్కులను కాలరాసిన అప్పటి ప్రధాని శ్రీమతి ఇందిరకు మరియు కాంగ్రేస్ పార్టీకు వ్యతిరేకంగా జయప్రకాశ్ నారాయణ్ నేతృత్వంలో అన్ని విపక్షాలు ఒకే గొడుగు క్రిందకు చేరి జనతాపార్టీ గా రూపాంతరం చెంది తదనంతర రాజకీయ పరిణామాలు జనతాపార్టీ ప్రయోగం విఫలం అయిన కారణంగా 1980 సం?ఏప్రిల్ 6 తేదీన అటల్ బిహారీ వాజ్ పాయ్ వ్యవస్థాపక అధ్యక్షులు గా భారతీయ జనతాపార్టీ అవిర్భవించిందన్నారు. ప్రజాక్షేత్రం లో 1984 సం?జరిగిన ఎన్నికలలో 2 సీట్లతో ప్రారంభమయిన బిజెపి ప్రయాణం ఈరోజు 303 స్థానాలతో కేంద్రం లో అధికారం లో ఉండి అన్ని వర్గాల ప్రజలకు లబ్ధిచేకూరేలా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు. ప్రపంచ దేశాల నాయకులు భారత ప్రధాని ప్రపంచ నాయకత్వం వహించాలని కోరుకునే విధంగా పరిపాలన చేస్తున్నారు. భారత దేశం కాంగ్రేస్ ప్రభుత్వ హయాంలో స్కాంగ్రేస్ గా కుంభకోణాల మయం గా ఉండి ప్రపంచ దేశాల లో భారత ప్రతిష్ఠ మసకబారగా, నేడు సుపరిపాలనతో అవినీతి రహిత మరియు స్వయం సమృద్ధి లక్ష్యం గా భారత్ లో వ్యవసాయ ,పారిశ్రామిక,రక్షణ, ఆర్థిక ,విద్యా,వైద్య తదితర అన్నిరంగాల లో చాల పటిష్టమైన స్థితిలో ఉండి విశ్వగురువుగా ఆవిర్భవించే స్థాయిలో ఆవశ్యకత ఉంది . కార్యకర్తలందరూ క్షేత్ర స్థాయిలో నిరంతరం ప్రజాసమస్యలపై ప్రభుత్వ అక్రమాలపై ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా ఉద్యమాలు చేస్తూ పోలింగ్ బూత్ స్థాయినుండి పార్టీ బలోపేతానికి కృషి చేయడం ద్వారా రానున్న రోజుల లో కేంద్రం లో మరియు రాష్ట్రంలో భారతీయ జనతాపార్టీ నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడేందుకు సంకల్పంచేసి పనిచేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ కోటప్రోలు కృష్ణ ,నియోజకవర్గ కన్వీనర్ శ్రీ పైడిపాటి శివశంకర్ ,నియోజకవర్గ జాయింట్ కన్వీనర్ శ్రీ పామర్తి రాంబాబు, ముదినేపల్లి మండల అధ్యక్షురాలు నాగలక్ష్మీ ,మండల ప్రధాన కార్యదర్శి వేంపాటి గోవింద చంద్రశేఖర్ ,మైనారిటీ మోర్చా అధ్యక్షులు శ్రీ షేక్ బాషా , బుర్లబాలకృష్ణ , ఓ.బి.సి.మోర్చా జిల్లా నాయకులు డా?వెంకటరాజు, ఆశీర్వాదం ,సత్యనారాయణ,రెడ్డి నాగ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ డిజిపిని కలిసిన ఎమ్మెల్సీ జయమంగళ



కైకలూరు ఏప్రిల్ 6(ప్రభాతవార్త): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి కెవి రాజేంద్రనాథ్ రెడ్డి ని కైకలూరు ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ గురువారం విజయవాడ డిజిపి క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రధమంగా డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి కి శాలువా కప్పి పుష్ప గుచ్చాలు అందజేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ జయ మంగళ వెంకటరమణకు డిజిపి శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా ఏలూరు జిల్లా ఎస్పీ కార్యాలయం నందు ఎస్పీ రాహుల్ దేవ్ శర్మను ఎమ్మెల్సీ జయమంగళ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చాలు అందజేశారు. ఆయన వెంట సయ్యపరాజు గుర్రాజు తదితరులు పాల్గొన్నారు

### టెన్త్ పరీక్షలలో రెండో రోజు 6290 మంది హాజరు

తణుకు – ప్రభాత వార్త : టెన్త్ పరీక్షలలో రెండో రోజు తణుకు డివిజన్ లో 6269 మందికి 6290 మంది పరీక్షలు రాసారు .అత్తిలి మండలం లో 496 మందికి 489 మంది పరీక్ష రాసారు .ఇరగవరం మండలం లో 444 మందికి 429 మంది పరీక్ష రాసారు .తణుకు మండలం లో 2272 మందికి 2265 మంది పరీక్ష రాసారు .తణుకు డివిజన్ లో 39 కేంద్రాలనుండి 79 మంది హాజరుకాలేదని అధికారులు తెలిపారు .

## బీజేపీ ఆవిర్భావదినోత్సవం

.అత్తిలి – ప్రభాత వార్త : బీజేపీ ఆవిర్భావ దినోత్సవం అత్తిలి మండలం లో ఘనంగా నిర్వహించారు .పార్టీ కార్యాలయంవద్ద మండల శాఖ అధ్యక్షుడు బాలం మహేష్ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు .ప్రధాన కార్య దర్శి పెరికెల రామాంజనేయులు , కర్రి శ్రీధరరెడ్డి , స్టేట్ కౌన్సిల్ మెంబర్ తోట త్రిమూర్తులు తులసే ప్రసాద్ , లంకలపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు .

### రోడ్ ప్రమాదంలో వృద్ధునికి గాయాలు

తణుకు– ప్రభాత వార్త :తణుకు జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన వృద్ధుడు ఉండ్రాజవరం మండలం కె.సావరం గ్రామానికి చెందిన తోట కృష్ణయ్య గా గుర్తించారు. జాతీయ రహదారిపై మోపెడ్ పై వెళుతున్న కృష్ణయ్యను వెనుక నుంచి దోస్తు వాహనం ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో గాయపడిన కృష్ణయ్యను చికిత్స నిమిత్తం తణుకు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తణుకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సంతాపం

.అత్తిలి – ప్రభాత వార్త : అత్తిలి మండల జిల్లాపరిషత్ కోఆప్టెడ్ సభ్యుడు మహమ్మద్ హబిబుద్దీన్ సోదరుడు నజీముద్దీన్ ఆకస్మిక మృతి పట్ల మండలంలో పలువురు సంతాపాన్ని తెలిపారు .శివాలయ కమిటీ చైర్మన్ బండి అంజన్న , బుడంపాటి వెంకటరమణ , బుంగా పద్మారావు , బుడితి సుజన్ కుమార్ , భీమవరపు నాగేశ్వరరావు,కంచుమర్రు వైసీపీ అధ్యక్షుడు ఎం. వెంకట్రాజు తదితరులు సంతాపం తెలిపారు .

### ఇరగవరం లో అభివృద్ధి పనులపై సమీక్ష

.అత్తిలి – ప్రభాత వార్త: ఇరగవరం మండల పరిషత్ కార్యాలయం లో మండల పరషత్ అభివృద్ధి అధికారి పి. శ్రీనివాసరావు వెల్ఫేర్ అసిస్టెంట్స్ , ఫీల్డ్ అసిస్టెంట్ల, వాలంటీర్లు తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశంలో ప్రభుత్వ పథకాలు అమలు నూరు శాతం లక్ష్యాలను పూర్తి చేయడం లో ప్రతీ ఉద్యోగి భాద్యతా యుతం గా పని చేయాలని కోరారు. వచ్చే వారం రోజులలో పురోగతి సాధించాలని కోరారు. ఉపాధి హామీ పని దినాలు 1400 వందల నుంచి 5000 వేల వరకూ పెంచుతూ లక్ష్యాలను నిర్దేశిం చారు. లక్ష్యాలను సాధించని వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మండల సచివాలయాల కన్వీనర్ గా భోగరాజు చిన్న



ద్వారక తిరుమల,ప్రభాతవార్త: మండలంలోని తిరుమలంపాలెం గ్రామానికి చెందిన భోగరాజు చిన్ని ద్వారకాతిరుమల మండల సచివాలయల కన్వీనర్ గా నియమితులైన సందర్భంగా గురువారం ఉదయం గోపాలపురం నియోజకవర్గం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి అభినందనలు తెలియజేశారు.

## రేవు పాట ఆల్ టైం రికార్డ్

ప్రభాతవార్త నర్సాపురం : నర్సాపురం రేవు పాట చివరకు ఖరారైంది .గత సంవత్సరం కన్నా ఈ ఏడాది రూ 80 లక్షల పెరిగింది. వైయస్సార్ పార్టీ నాయకుడు చిన్న రెడ్డప్ప దవ్వేజి సీల్డ్ టెండర్ ద్వారా రేవు పాట పొందారు . ఈసారి కూడా వాయిదా పడుతుందని ప్రచారం జరిగినా ఆయన అనూహ్యంగా3.61 కోట్లు కోడ్ చేయడంతో ఆయనకి రేవు పాట దక్కింది. ఇదే రేవు కు ఆదాయంలో రికార్డు.

## కుటుంబ డాక్టర్ పథకం పేదలకు వరం ముసునూరు ఎంపీపీ కృష్ణకుమారి



ముసునూరు ఏప్రిల్06 ప్రభాతవార్త: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన కుటుంబ డాక్టర్ విధానం చారిత్రాత్మక మని ఎంపీపీ రాపర్ల కృష్ణకుమారి అన్నారు. బుధవారం మండల పరిధిలోని గోపవరం గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ ఆరోగ్యమే మహాభాగ్యం కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 70 రకాల రోగాలకు మందులు, 15 రకాల వైద్య పరీక్షలు ప్రతి గ్రామంలోనూ పేద ప్రజలకు అందుబాటులో ఉంటాయన్నారు.108, 104 ద్వారా ఇప్పటికే ప్రజలకు ఎంతో మేలుకు జరుగుతుందన్నారు. ఈ పథకం పేద ప్రజలకు ఒక వరం గా పేర్కొన్నారు . ఏ ముఖ్యమంత్రి పాలనా కాలంలో ఇటువంటి సంక్షేమ పథకాలు లేవని, జగన్మోహన్ రెడ్డి ద్వారా రాష్ట్రం ఎంతగానో అభివృద్ధి చెందుతుంది అన్నారు. వైద్య, విద్యా రంగాలలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించేందుకు ఈ ఆరోగ్య కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని వివరించారు. వారంలో రెండు రోజులు వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోటగిరి గోపాలకృష్ణ, రాపర్ల సుబ్బారావు సర్పంచ్ కంచర్ల వాణి, డాక్టర్ కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ ఎస్ఐగా అప్పలరాజు



ప్రభాతవార్త నరసాపురం : నరసాపురం పట్టణంలో ట్రాఫిక్ ఎస్ఐగా అప్పలరాజు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్ర ప్రభుత్వం చీఫ్ విప్ ప్రసాద్ రాజు ను వారి నివాసం వద్ద కలిసారు. నూతన ట్రాఫిక్ ఎస్ ఐ అప్పలరాజు భాధ్యతలను తీసుకుని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## ఎవరు ఎన్ని కుట్రలు చేసినా జగన్ జనపక్షమే మర్రి తిప్ప సభలో ప్రసాదరాజు



నరసాపురం రూరల్ ప్రభాతవార్త : ప్రతిపక్ష పార్టీలు వైయస్సార్ ప్రభుత్వంపై జగన్ పైఎన్ని కుట్రలు చేసినా ఎంతగా నిరా ధార ఆరోపణలు గుప్పించిన వెనకడుగు వేయరని ఆయన నుఎన్ని ఇబ్బందులకు గురిచేసినా జగన్ జనపక్ష మేనని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరు ప్రసా రాజు అన్నారు. శుక్రవారం ఆసరా మూడో విడత కార్యక్రమంలో భాగంగా నర్సాపురం మండలం మర్రి తిప్ప గ్రామంలో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. దర్బరేవు వేముల దేవి మర్రి తిప్ప తదితర గ్రామాల్లో కంపెనీ భూములు ఒక్క పైసా ఖర్చు లేకుండా రైతులకు 2000 మందికి పక్కా దస్తావేజులు తయారు చేయించి వారికి పూర్తి హక్కులతో అన్యాక్రాంతం చేసుకునే సమస్త హక్కులు కలిగి ఉండేలా దస్తావేజును లంచం అనేది లేకుండా తయారు చేయించిన ఘనత జగన్మోహన్ రెడ్డి దే అన్నారు. స్వాతంత్రం ముందు నుంచి ఈ భూములు కలిగి ఉండి కూడా తరతరాలుగా రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని అలాంటి వారికి దస్తావేజు తయారు చేయించి ఎవరైతే భూమి హక్కు దారో వారికి టైటిల్ ఇచ్చిన ఘనత ఈ ప్రభుత్వా నిదే అన్నారు .ఆసరా కింద 322 మందికి నాలుగు కోట్ల 20 రెండు లక్షలు చెక్ అందజేశారు. వైయస్సార్ పార్టీ నాయకులు పాల్గొన్నారు



## అధికారంలోకి రావాలంటే యువత కీలకం....



పెనుగొండ ఏప్రిల్ 6 ప్రభత వార్త:జగన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులకు వివక్షకు నిర్లక్ష్యానికి గురివుతున్నారని వైకాపా ప్రభుత్వం కుట్రలు, కుతంత్రాలు ఎదుర్కొనాలంటే యువత పాత్ర కీలకమని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. పెనుగొండలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానం సమీపంలో ఎన్ ఆర్కె విల్లా పంక్షన్ హాలు నందు బీసీ సెల్ మరియు పట్టణ తెలుగు యువత కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పితాని మాట్లాడుతూ డ్రగ్ మాఫియాతో ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తూ యువత భవిష్యత్తుతో ఆడుకుంటుందన్నారు. యువత చదువుకునేందుకు స్కాలర్ షిప్ సైతం తొలగించారన్నారు. బీసీ, ఎస్సీ విద్యార్థులను సైతం ఈ ప్రభుత్వం అణగదొక్కిందంటూ మండిపడ్డారు. ఎస్సీ, బీసీ సబ్ ప్లాన్ నిధులు ఎగ్గొట్టారన్నారు. తెలుగుదేశం పార్టీ రానున్న రోజుల్లో అధికారం చేపట్టాలి అంటే యువత కీలకమన్నారు. ప్రధానంగా యువత పోత్సాహంతో తెలుగుదేశం పాంర్టీ రానున్న రోజుల్లో అధికారం చేపట్టేందుకు ప్రధాన భూమిక అవుతుందన్నారు. అధికార పార్టీ కుట్ర రాజకీయాలను ఎదుర్కొనాలంటే యువత రాజకీయాల్లోకి రావాలన్నారు. అనంతరం పట్టణ తెలుగు యువత, మండల బీసీ కమిటీ ప్రమాణస్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నక్కా శ్యామలా సోని, నక్కా వేద వ్యాస శాస్త్రి, గంధం వెంకటరాజు, కటికిరెడ్డి నానాజీ, వేంద్ర రాము, మండా ప్రసాద్, పులుగోరు రవి కుమార్ పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను సందర్శించిన గ్రామ సర్పంచ్, ప్రజా-ప్రతినిధులు



ద్వారకా తిరుమల ప్రభాతవార్త : గురుకుల పాఠశాల బాలికలకు వున్న సమస్యలు తమ దృష్టికి రావడంతో గురువారం ఉదయం సర్పంచ్ ప్రజాప్రతినిధులతో కలిసి పాఠశాలకు వెళ్లి స్కూల్ పిల్లలకు ఉన్న సమస్యలను అడిగి తెలుసుకుని ప్రిన్సిపాల్ బెజవాడ రాణి తో తక్షణమే ఆపనులన్నీ పూర్తి చేస్తానని మాట ఇచ్చిన మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువనేత బొండాడ వెంకన్నబాబు ఇక్కడ పిల్లలు వాటర్ ప్రాబ్లం వల్ల కొద్దిగా ఇబ్బంది కలుగుతుందన విషయాన్ని ప్రిన్సిపాల్ ఆయనకు వివరించారు. వెంటనే యువనేత వెంకన్న బాబు స్పందించి నూతన మంచి నీటి బోరు ఏర్పాటుకు సర్వం సిద్ధం చేయమని ఆదేశించారు. అలాగే ఇక్కడి పిల్లలకు ఎటువంటి ఇబ్బంది ఉన్న వెంటనే నాకు ఒక ఫోన్ కాల్ చేస్తే చాలు నేను మా నాయకులతో కలిసి వచ్చి మీ సమస్యను పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. వారు మధ్యాహ్నం తినే భోజనాన్ని స్వయంగా వారు తిని ఎంతో చక్కగా పిల్లలకు వండి పెడుతున్నందుకు అక్కడి వంటవారిని వారికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్న ప్రిన్సిపాల్ పై ప్రశంసలు కురిపించారు. మన జగనన్న ప్రభుత్వం మనకు అన్ని సదుపాయాలు కల్పిస్తుంది అలాగే మీరు పిల్లలకి ఏమీ లోటు లేకుండా పూర్తి సదుపాయాల అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలం యువనేత బొండాడ వెంకన్నబాబు, గ్రామ సర్పంచ్ కుంటం స్వర్ణలత, టౌన్ ప్రెసిడెంట్ ఉక్కుర్తి వెంకట్రావు, ఎంపిటిసి1: పెద్దిరెడ్డి రమ్య కుసుమ నాగేశ్వరరావు,ఎంపిటిసి2 : రుద్ర సూర్య కళ శివాజీ పాల్గొన్నారు.




ఇంటింటికి వైద్యం ప్రతి మనిషికి భాగ్యం మొగల్తూరు పట్టణం సచివాలయం–3 కుక్కలవారితోట శివారు లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ఇంటింటికీ వైద్యం" అనే కార్యక్రమంలో భాగంగా104 వాహనం ద్వారా



"ఫ్యామిలీ ఫిజిషియన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో" పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు . ప్రభాతవార్త మొగల్తూరు

## డ్రగ్ మాఫియాలో ప్రభుత్వం కీలక పాత్ర

### - మాజీ మంత్రి పితాని సత్యనారాయణ



పెనుగొండ, ఏప్రియల్ 6, ప్రభాతవార్త : డ్రగ్ మాఫియాతో ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తూ యువత భవిష్యత్‌తో ఆడుకుంటుందని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ ఘాటుగా విమర్శించారు. గురువారం పెనుగొండలోని ఆర్కె విల్లా ఫంక్షన్ హాలులో బీసీ సెల్, పట్టణ తెలుగు యువత కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఈస ందర్భంగా మాజీ మంత్రి పితాని సత్యనారాయణ మాట్లాడుతూ యువత చదువుకునేందుకు స్కాలర్ షిప్ సైతం తొలగించారన్నారు. బీసీ, ఎస్సీ విద్యార్థులను అణగదొక్కిందంటూ విమర్శించారు. అధికార పార్టీ కుట్ర రాజకీయాలను ఎదుర్కోవాలంటే యువత రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం తెలుగు యువత పట్టణ, మండల బీసీ కమిటిలతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నక్కా శ్యామల సోని, నక్కా వేదవ్యాస శాస్త్రి, గంధం వెంకటరాజు, కటికిరెడ్డి నానాజీ, వేంద్ర రాము, మండా ప్రసాద్, పులుగోరు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే ప్రభుత్వ వైద్య సేవలు : కలెక్టర్ వెంకటేష్

### -ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం-104 సేవలు సద్వినియోగం చేసుకోండి



ప్రభాతవార్త–ఏలూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు చేరువలో ఆధునిక వైద్య సేవలను ఉచితంగా అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి పల్నాడు జిల్లా చిలకలూరిపేట మండలం లింగం గుట్ల గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించిన సందర్భంగా స్థానిక ఏలూరు పట్టణంలోని శనివారపుపేటలో ఉన్న వైయస్సార్ హెల్త్ క్లినిక్ వద్ద గురువారం ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాంని, 104 వాహనాన్ని కలెక్టర్ వెంకటేష్ ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందరికీ మంచి ఆధునిక వైద్యం అందించాలనే సహృదయంతో తాము ఉంటున్న ఊర్లోనే వైద్య సేవలు అందించే ప్రక్రియలో భాగంగా ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్ ని ఏర్పాటు చేసిందని తెలిపారు. ప్రతి మండలానికి రెండు పీహెచ్సీలు ఇద్దరు డాక్టర్లు ఒక 104 వాహనంతో అనుసంధానం చేసి ప్రతిరోజు వారికి కేటాయించిన గ్రామాల్లోని డాక్టర్ వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి వైద్య సేవలు అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి 44 మొబైల్ మెడికల్ యూనిట్లను (104 సేవలు) వైయస్సార్ విలేజ్ క్లినిక్ తో అనుసంధానం చేయడం ద్వారా ఫ్యామిలీ డాక్టర్ వైయస్సార్ విలేజ్ క్లినిక్ లోని సిహెచ్ఓ, ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు సహకారంతో వైద్య సేవలు అందిస్తారన్నారు. ప్రతి డాక్టర్ వైయస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ లో 16 రకాల టెస్టులు, 67 రకాల మందులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ముందుగా వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ లో ఉంచిన మందులు, పేషంట్ రూములు, వైద్య పరంగా తీసుకోవలసిన జాగ్రత్తలపై ముద్రించిన పోస్టర్స్ లను కలెక్టర్ పరిశీలించారు. 104 సేవల వాహనాన్ని ప్రారంభించిన కలెక్టర్ వాహనంలో అమర్చిన వైద్య పరికాలాలను పరిశీలించి స్వయంగా డాక్టర్లచే బీపీ పరీక్షను చేయించుకున్నారు. తదుపరి 104 వాహనం ద్వారా 11 రోడ్లో ఉన్న వీఎంపీ కాంతమ్మ 83 సంవత్సరాల వృద్ధురాలు ఇంటికి కలెక్టర్ వెంకటేష్ డాక్టర్లతో కలిసి ఆమె నివాస గృహానికి వెళ్లి ఆమె అనారోగ్య పరిస్థితులపై ఆరా తీసి డాక్టర్లతో ఆమెకు పరీక్షలు చేయించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మెడికల్ బోర్డు కౌన్సిల్ మెంబర్ డాక్టర్ దిరిసాల ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డా. ఆశ, డిఐఓ నాగేశ్వరరావు, డాక్టర్లు మంజుషా, జోషి రాయ్, పూర్ణచంద్ర, 104 వాహన జిల్లా కోఆర్డినేటర్ గణేష్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎస్. వెంకటకృష్ణ,104 వాహన సిబ్బంది, సి హెచ్ఓలు, ఆశ, ఏఎన్ఎంలు, ప్రజా ప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### 11న తెలుగుదేశం పార్టీ భారీ ర్యాలీ



ద్వారకా తిరుమల ప్రభాతవార్త: మండలంలోని తిరుమల పాలెం గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు సమావేశం మండల పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ అధ్యక్షతన గురువారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గోపాలపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి మద్దిపాటి వెంకటరాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఇదేం కర్మ ఈ రాష్ట్రానికి,అనే కార్యక్రమానికి ద్వారకా తిరుమల మండల ముగింపు కార్యక్రమం ఈనెల 11 వ తారీకు అనగా మంగళవారం సాయంత్రం 4 గంటలకు తిమ్మాపురం గ్రామం నుంచి ర్యాలీగా ప్రారంభమై ద్వారకాతిరుమల లో ముగింపు కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన తెలిపారు.. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్రస్థాయి నాయకులు, మాజీ శాసనసభ్యులు, మాజీ ఎమ్మెల్సీలు, జిల్లా పార్టీ అధ్యక్షులు పాల్గొంటారని ఆయన తెలిపారు. సుమారు 10వేల మందితో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన అన్నారు. కావున మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ పాకలపాటి గాంధీ,మాజీ ఎంపీపీ మాజీ జడ్పిటిసి ఏపూరి దాలయ్య, డి వి యస్ చౌదరి, మాసిరెడ్డి హరిబాబు, మొగతడకల శ్రీనివాసరావు, గంట శ్రీనివాసరావు,పోలిన శ్రీను, వాసిరెడ్డి ప్రవీణ్, ఇమ్మడి రత్నాజీ, మట్టపర్తి రూపేష్ కుమార్ (బద్రి), పోతన ధర్మరాజు,తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### టీడీపీ కార్యకర్తకు సాయం అందజేత




జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : కామవరపుకోట మండలం కొండగూడెం (నాయకులపేట)కు చెందిన టీడీపీ కార్యకర్త నల్లమోతుల నాగమల్లేశ్వరరావు గత కొంతకాలంగా కేన్సర్‌తో బాధపడుతున్నాడు. అతని ఆపరేషన్ నిమిత్తం టీడీపీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆకుమర్తి రామారావు రూ. 10వేలు నగదు, 25 కిలోలు బియ్యాన్ని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ కార్యకర్త కష్టాల్లో ఉంటే తాము అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కామవరపుకోట మండల అధ్యక్షుడు కిలారు సత్యనారాయణ, మాజీ జెడ్పీటీసీ ఘంటా సుధీర్‌బాబు, జి.మధు, హరిచంద్ర, మల్లెల్లి కాంతారావు, బిరుదగడ్డ రవి, మల్లెల్లి నాగరాజు, రాధాకృష్ణ, ప్రేమ్‌కుమార్, బొబ్బిలి డాన్, దివాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ కు తెలుగుదేశం పార్టీ యే దిక్కు బొరగం



టి. నర్సాపురం, ఏప్రిల్–06, ప్రభాతవార్త: రాబోయేఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయ దంకామ్రోగిస్తుందని ఈ రాష్ట్రానికి టిడిపియే దిక్కని పోలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కన్వీనర్ బొరగం శ్రీనివాస్ అన్నారు. ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి మండలంలోని బంధం చర్ల గ్రామానికి విచ్చేసిన సందర్భంగా ఆయన ప్రభాతవార్తతో ముచ్చటించారు. ఆంధ్ర ప్రజలు చంద్రబాబును మళ్లీ ముఖ్యమంత్రిగా కోరుకుంటున్నారని అన్నారు .ఒకసారి జగన్ కు అవకాశం ఇచ్చామని ఇక ఇవ్వలేమని ప్రజలు అంటున్నారని తెలిపారు. రాష్ట్రంలో దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని జగన్ ను ప్రజలు ఇంటికి పంపించాలని చూస్తున్నారని అన్నారు. సాధ్యంకాని హామీలు ఇచ్చి వాటికి అమలు చేయటానికి ఇబ్బందులు పడుతున్నాడని అన్నారు .రాష్ట్రాన్ని కాపాడాలంటే చంద్రబాబు అవసరమని అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీలు అన్నీ కూడా తెలుగుదేశానికి రావటం శుభసూచికమని, రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ భారీ విజయానికి సూచికని అన్నారు. వైసీపీ నుండి అనేక మంది ఎమ్మెల్యేలు తెలుగుదేశం పార్టీలోకి రావడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. జగన్ చేస్తున్న సంక్షేమ పథకాలు కేవలం 100 మందిలో 20 మందికి 30 మందికి మాత్రమే ఇస్తున్నాడని మిగిలిన 70 మంది కూడా పథకాలు అందక చాలా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు పోలవరం ప్రాజెక్టును 70% తెలుగుదేశం గవర్నమెంట్ ఆధ్వర్యంలో నిర్మాణం చేపట్టారని, జగన్ ప్రభుత్వం కనీసం ఐదు శాతం కూడా నిర్మాణం చేపట్టలేక పోయిందన్నారు. యువగళం ద్వారా లోకేష్ బాబు ఆంధ్రప్రదేశ్ మొత్తం పర్యటిస్తున్నారని లోకేష్ నాయకత్వం పట్ల ప్రజలు విశ్వసనీయతతో ఉన్నారన్నారు. పోలవరం నియోజకవర్గంలోతెలుగుదేశం పార్టీ బలోపేతం కోసం తనవంతు కృషి చేస్తున్నట్లు కార్యకర్తల మధ్య ఐక్యత కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు . పార్టీని అన్ని వర్గాల వారికి చేరువ అయ్యే ప్రయత్నం చేస్తున్నట్లు వివరించారు .రాష్ట్రంలో యువతకు ఉద్యోగ కల్పన జరగాలన్న రాష్ట్రంలో రోడ్లు బాగుపడాలన్న రాష్ట్రంలో ఆకాశం నంటిన ధరలు నేలగ దిగాలన్న చంద్రబాబు అవసరమని ప్రజలు గుర్తించారు అన్నారు. పోలవరం నియోజవర్గం నుండి టిడిపి అసెంబ్లీ అభ్యర్థిగా పోటీకి తాను సిద్ధంగా ఉన్నట్లు పార్టీ కూడా తనకు అండగా ఉన్నట్లు ఒకప్రశ్నకు సమాధానం గాతెలిపారు. ఈ కార్యక్రమంలో జయవరపు శ్రీరామూర్తి నాయుడు రామకృష్ణ గౌడ్ బొంతు సత్యనారాయణ నార్ని వెంకట్రావు గంట సతీష్ పెద్దిని సత్యనారాయణ ఆచంట సూర్యనారాయణ పిన్నమనేని మధు జోనుబోయిన సోంబాబుతదితరులు పాల్గొన్నారు

## పది పరీక్షా కేంద్రాల వద్ద సురక్షిత త్రాగునీరు అందుబాటులో ఉంచండి : కలెక్టర్



ప్రభాతవార్త–ఏలూరు : వేసవి కాలం దృష్ట్యా జిల్లాలో నిర్వహిస్తున్న పదో తరగతి పరీక్షా కేంద్రాల వద్ద సురక్షిత మంచినీరును ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అధికారును ఆదేశించారు. గురువారం స్థానిక కస్తూరిభా నగరపాలక బాలిక ఉన్నత పాఠశాలలో జరుతుగున్న పదోతరగతి పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీలో పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లను పరిశీలించి పరీక్షకు హాజరైన విద్యార్థుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సెంటర్లను పటిష్టమైన ఏర్పాట్లను సంబంధిత అధికారులు తనిఖీలు చేయాలని అధికారులను ఆదేశించారు. కస్తూరిభా బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులకు త్రాగడానికి ఏర్పాటు చేసిన సురక్షిత త్రాగునీరు క్యానును కలెక్టర్ ఓపెన్ చేసి వాటర్ త్రాగి సంతృప్తిని వెల్లబుచ్చారు.

## గర్భిణీ స్త్రీ కి ఆర్థిక సహాయం




కామవరపుకోట, ఏప్రిల్ –6, ప్రభాత వార్త : కామవరపుకోటకు చెందిన నిరుపేద ముస్లిం గర్భిణీ స్త్రీ కి కొత్తూరు జామియా మసీద్ ముస్లిం సేవా సంఘం ఆధ్వర్యంలో పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సంఘ అధ్యక్షులు లాల్ జాన్ బాషా చేతుల మీదుగా అంద జేశారు. పవిత్ర రంజాన్ మాసంలో ఆపదలో ఉన్న గర్భిణీ స్త్రీ కు సహాయం చేయడం సంతృప్తికరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జామియా మసీద్ సంఘ సభ్యులు షేక్ ఇబ్రహీం, అన్వర్, నూర్ ఖాన్, వజీర్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణగూడెం గ్రామంలో రోడ్డు ప్రమాదం...

చాగల్లు,ఏప్రిల్06, ప్రభాత వార్త : గ్రామానికి చెందిన ఊబ గమనియేలు(62) టీ తాగడం కోసం తన ఇంటి వద్ద నుండి సైకిల్ పై సెంటర్కు వెళుతున్న సమయంలో నిడదవోలు నుండి పంగిడి వైపు వెళుతున్న క్వారీ లారీ అపసవ్య దిశలో వచ్చి డీ కొట్టడంతో వృద్ధుడికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనలో వృద్ధుడు కాలికి బలమైన గాయం కాగా స్థానికులు నిడదవోలు ప్రభుత్వ ఆసుపత్రికి వైద్య సహాయం నిమిత్తం తరలించారు. బంధువులు మెరుగైన వైద్య సహాయం కోసం ప్రైవేట్ ఆసుపత్రికి తరలించనున్నారు. సమాచారం అందుకున్న చాగల్లు పోలీసులు జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. వారం రోజుల గడువులో ఒకే చోట ప్రమాదాలు జరుగుతుండడం పట్ల గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. క్వారీ లారీల వేగనిరోధానికి రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లు వేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## తెదేపా పరామర్శ



కామవరపుకోట, ఏప్రిల్ –6, ప్రభాత వార్త.: కామవరపు కోట ముదురాజుల కాలనీకి చెందిన తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు సూరిపోయిన రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం స్థానిక తెదేపా నాయకులు మృతుడు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమం చింతలపూడి మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి రామకృష్ణ, మండల టిడిపి అధ్యక్షులు కిలారు సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి ఘంటా సుధీర్ బాబు, పొయ్యిగూర వెంకటేష్, బొల్లుబోయిన కళ్యాణ్, పండు, రామారావు, రమేష్, దుర్మి, శివ తదితరులు పాల్గొన్నారు.

## తెదేపా ఆర్థిక సహాయం



కామవరపుకోట, ఏప్రిల్ –6, ప్రభాత వార్త.: కామవరపు కోట శివారు నాయకుల పేటకు చెందిన తెలుగుదేశం పార్టీకి చెందిన నల్లమోతుల నాగమల్లేశ్వరరావు గత కొంతకాలంగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. గురువారం మండల తెలుగుదేశం పార్టీ బాధితుడు మల్లేశ్వరరావుని పరామర్శించారు. రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆకుమర్తి రామారావు ద్వారా బాధితుడికి వైద్య ఖర్చుల నిమిత్తం పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని, 25 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆకుమర్తి రామారావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు తమ వంతు ఆర్థిక సహాయం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కిలారు సత్యనారాయణ, ఘంటా సుదీర్ బాబు, గోధు%శీ% మధు, నన్నా హరిచంద్ర, బిరుదు గడ్డ రవి, మల్లెల్లి కాంతారావు, డాన్ దివాకర్, గోధుం రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిర్ రహిత పట్టణంగా తీర్చిదిద్దాలి



జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : ప్లాస్టిక్ రహిత పట్టణంగా జంగారెడ్డిగూడెంను తీర్చిదిద్దడానికి అందరూ సహకరించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి అన్నారు. గురువారం జంగారెడ్డిగూడెం మున్సిపల్ కార్యాలయంలో ప్లాస్టిక్ కవర్లు, సింగిల్ యూజ్, ప్లాస్టిక్ నిషేధంపై విస్తృత సమావేశం నిర్వహించారు. సమావేశంలో వైసీపీ పట్టణాధ్యక్షుడు పిపిఎన్.చంద్రరావు,పట్టణ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు వందనపు వెంకటేశ్వరరావు, కౌన్సిలర్లు నంబూరి రామచంద్రరావు, వలవల తాతాజీ, కరుటూరి రమాదేవి, జ్యోతి, పెసరగంటి గంగ, వైసీపీ నాయకులు బత్తిన చిన్న, కంచర్ల విష్ణు, మున్సిపల్ ఏఈ సంధ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ రమణ, సచివాలయ కార్యదర్శి ఏసురత్నంలతో పాటు వర్తక సంఘాల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## నూతన సంస్కరణలకు బీజేపీ శ్రీకారం




గోపాలపురం ఎప్రిల్ 06, (ప్రభాతవార్త) : భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం గోపాలపురం మండల బీజేపీ అధ్యక్షులు గెల్లా శ్రీను బాబు ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. గోపాలపురం, వెళ్ళచింతలగూడెం, పెద్దాపురం, చిట్యాల గ్రామాలలో బీజేపీ జండా స్థూపాలను ఏర్పాటు చేసి జండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీను బాబు మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం దేశంలో అనేక నూతన సంస్కరణలకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. దేశ ప్రజలకు ఎన్నో సేవలందిస్తూ అంచలంచలుగా ఎదిగి ప్రస్తుతం తిరుగులేని పార్టీగా 300పైగా ఎంపీలను గెలుచుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి సమర్ధవంతంగా పాలిస్తున్నారని శ్రీను బాబు చెప్పారు. జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు నిడమర్తి సత్యకుమార్ మాట్లాడుతు.. వాజపేయ్, ఎల్కే ఆధ్వానిల నేతృత్వంలోని జనసంగ్ పార్టీ ఏప్రిల్ 6న బీజేపీగా రూపాంతరం చెందిందన్నారు. రెండు సీట్లతో ఉద్భవించిన బీజేపీ.. నేడు 303 సీట్లను కైవసం చేసుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి దేశాన్ని శుభిక్షంగా పాలిస్తుందని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలలో ఏ దేశానికైన సాయం చేసే సత్తా కలిగిన దేశంగా భారతదేశాన్ని నరేంద్ర మోడీ తీసుకెళ్ళారని సత్యకుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కాట్రగడ్డ రవీంద్ర, ఇల్లూరి పెంటలరాజు, ఉండవల్లి షణ్ముక మార్కేండేయ చౌదరి, కోయ శేఖర్, బెలం సహాదేవ్, కొండేపాటి రత్నాజి చౌదరీ, వేములపల్లి నరేంద్ర, సయ్యద్ వలి తదితలు పాల్గొన్నారు.

## శేరేపాలెం గ్రామంలో ఇదేమి కర్మ రాష్ట్రానికి పొత్తూరి

మొగల్తూరు ఏప్రిల్ 6 ప్రభాతవార్త : మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ఇదేమి కర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని నియోజకవర్గ తెలుగుదేశం దేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామ రాజు గురువారం మొగల్తూరు మండలం శేరేపాలెం గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఇదేమి కర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మన రాష్ట్రంలో జరుగుతున్న అవినీతి పాలనపై ఆయన మండిపడ్డారు గ్రామాల్లో ఏ ఇంటికి వెళ్లిన తాగునీరు సమస్య, రోడ్ల సమస్య మరుగుదొడ్ల వంటి మౌలిక సదుపాయాలు లేక ఈ నాలుగు సంవత్సరాలలో ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని ఆయన అన్నారు రానున్న రోజుల్లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ 175 స్థానాల్లో 175 స్థానాలు గెలవడం ఖాయం అని ఆయన జోస్యం చెప్పారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుబ్బల నాగరాజు, గ్రామ పార్టీ పార్టీ అధ్యక్షులు దోసనపూడి రమేష్, నరసాపురం పట్టణం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జక్కం శివన్నారాయణ, కత్తిమండ



ముత్యాలరావు, కత్తుల సత్యనారాయణ, పులపర్తి త్రిమూర్తులు , ఆకల రామకోటేశ్వరరావు, లోకం శ్రీనివాస్, గూదూరి నాగమణి, అద్దాల రామాంజనేయులు, అద్దాల బాబ్జి, గుబ్బల జగన్నాధ రావు, కొల్లాటి బాలకృష్ణ, డీఎస్, పాలపర్తి కామేశ్వరావు పాల రాంబాబు, కొల్లాటి నాగేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## రానున్న ఎన్నికలలో విజయమే లక్ష్యంగా పనిచేయాలి
## కన్వీనర్ బండి సత్యనారాయణ

నిడదవోలు ఏప్రిల్ 6 ప్రభాతవార్త : రానున్న ఎన్నికలలో రాష్ట్రంలో బిజెపిని అఖండ మెజారిటీతో గెలిపించేందుకు కార్యకర్తలు అందరూ కృషి చేయాలని నిడదవోలు నియోజకవర్గ బిజెపి కన్వీనర్ బండి సత్యనారాయణ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిడదవోలులో నియోజకవర్గ కన్వీనర్ బండి సత్యనారాయణ అధ్యక్షతన పార్టీ జెండాను ఎగరవేసి పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం విశ్వ విజేతగా అభివృద్ధి పథంలో పయనిస్తుందని వారు అన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికలలో విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సుంకర నరసింహం జిల్లా నాయకులు కట్టుంగా అచ్చయ్య పల్లి రాఘవులు సిహెచ్ భీమేశ్వరరావు మల్లాది శ్రీనివాస్ కే రవి విజయ్ కుమార్ ఉమాదేవి వెంకటేశ్వరరావు రమేష్ మోహన్ రావు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



పట్టణ కమిటీ ఆధ్వర్యంలో

బిజెపి పట్టణ కమిటీ అధ్యక్షులు నీలం రామారావు ఆధ్వర్యంలో పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ అరుణ పతాకాన్ని ఆవిష్కరించి సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మనోహర్‌కు శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు

నిడమర్రు, ఏప్రియల్ 6, ప్రభాతవార్త : జనసేన రాజకీయ వ్యవహారాల కమిటి చైర్మన్ నాదెండ్ల మనోహర్ పుట్టిన రోజు సందర్భంగా తెనాలిలోని ఆయన స్వగృహంలో ఆ పార్టీ ఉంగుటూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పత్సమట్ల ధర్మరాజు, నిడమర్రు మండలానికి చెందిన పలువురు జనసైనికులు పొత్తూరి కృష్ణంరాజు, తోట పవన్, సూరత్తుల అయ్యప్పలు స్వయంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



## మహిళల మోములో చిరునవ్వే సీఎం జగనన్న లక్ష్యం ఎమ్మెల్యే చెరుకువాడ


పెనుమంట్ర, ఏప్రిల్ 6 ప్రభాతవార్త: మహిళల మోములో చిరునవ్వే సీఎం జగనన్న లక్ష్యమని ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీ రంగనాథరాజు అన్నారు. మండలంలోని నెగ్గిపూడి, మార్టేరు,వెలగలేరు, సత్యవరం, కోయేటిపాడు పంచ గ్రామాల వైయస్సార్ ఆసరా మూడవ విడత సంబరాలు నెగ్గిపూడి రెడ్డి కళ్యాణ మండపం నందు ఆలమూరు గ్రామంలో ఆలమూరు, ఓడూరు, నెలమూరు, బ్రాహ్మణ చెరువు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో పెనుమంట్ర,వెలగల వారి పాలెం,గరువు గ్రామాల డ్వాక్రా మహిళలకు మూడో విడతగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విడుదల చేసిన వైయస్సార్ ఆసరా మూడో విడత సంబరాలు ఘనంగా జరిగాయి. మాజీ మంత్రి, శాసనసభ్యులు చెరుకువాడ శ్రీరంగనాథరాజు ముఖ్య అతిథిగా ఆసరా చెక్కుల పంపిణీ చేశారు. అనంతరం ఆలమూరు గ్రామంలో వైయస్సార్ విలేజ్ క్లినిక్ లో ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమంలో పాల్గొని 104 వెహికల్ ను ప్రారంభోత్సవం చేసి విలేజ్ క్లినిక్ హాస్పిటల్స్ రూమ్స్ ని ప్రారంభించారు. ఈ . కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు కర్రి వెంకట నారాయణరెడ్డి, ఏఎంసీ చైర్మన్ పెనుగొండ వెలగల మిస్సమ్మ, జడ్పిటిసి గౌరీ సుభాషిని, సర్పంచులు కొవ్వూరి వాణి, మట్టా కుమారిరాము, మామిడిశెట్టి ధనలక్ష్మి, బుర్ర రవికుమార్,



కుచ్చర్లపాటి మంగతాయారు,మేడపురెడ్డి వెంకటరమణ,బయ్య సుగుణమ్మ, తాడిపర్తి ప్రియాంక, వెలగల సుగుణ,ఎంపీటీసీలు కర్రి అనురాధ జోగిరెడ్డి, గుడిమెట్ల లక్ష్మణరెడ్డి, గడ్డం ఈశ్వరరావు,పెనుగొండ లక్ష్మి,పలివెల ఆశాలతజ్యోతి ప్రేమ్,ఈది అనిత,నాగరాజు లక్ష్మి, చింతపల్లి మంగాదేవి,ఆయా గ్రామాల వైసిపి అధ్యక్షులు,కమిటీల నాయకులు,స్థానిక గ్రామాల ప్రజా ప్రతినిధులు,ఇన్చార్జి ఏపిఎం ఆలపాటి రామకృష్ణ ,సీసీ విజయకుమారి, వి.సత్యవతి, సీఏలు కుడిపుడి పద్మ, తానేటి సువర్ణ కుమారి, కొవ్వూరి రమ్య, మేరీ, రూప, భాగ్యలక్ష్మి, అరుణ, పంచాయతీ కార్యదర్శులు కావేటి సత్యనారాయణ, సుధారాణి, శేఖర్,కే.పాండురంగారావు, వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ గూడూరు దేవేంద్రుడు, భూపతిరాజు శ్రీనివాసరాజు, పెనుమంట్ర గ్రామ వైఎస్ఆర్సిపి ప్రెసిడెంట్ తేతలి సుధీర్ రెడ్డి, మండల,గ్రామాల వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం స్వర్ణాంధ్రప్రదేశ్ అవుతుంది

టి. నర్సాపురం, ఏప్రియల్–06, ప్రభాతవార్త: ఆంధ్ర ప్రదేశ్ స్వర్ణాంధ్రప్రదేశ్ గా మారాలంటే చంద్రబాబు నాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి కావాలని పోలవరం నియోజకవర్గం టిడిపి కన్వీనర్ బోరగం శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆయన మండలంలో బంధం చర్ల గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి వైఎస్ఆర్ పాలనలో జరుగుతున్న అన్యాయాలను అక్రమాలను వివరించారు చంద్రబాబు నాయుడు మళ్ళీ ముఖ్యమంత్రి అయితే ప్రతి ఒక్కయువతకు ఉద్యోగ కల్పన జరుగుతుందని ఆంధ్ర రాష్ట్రంఅన్ని రంగాలలో ముందుంటుందని అన్నారు. ఒక్కసారి ఒక్కసారి అని ప్రజలను మోసం చేసిన జగన్ ను ప్రజలుఈసారి ఓడిస్తారని అన్నారు.ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇది రుజువైందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి జయవరపు శ్రీరామమూర్తి మండలపార్టీ అధ్యక్షులు నాయుడు రామకృష్ణ గౌడ్ బొంతు సత్యనారాయణ ఆచంట సూర్యనారాయణ పిన్నమనేని మధు గంట సతీష్ కొండపల్లి రవి సిద్ధ శీను అనిల్ కుమార్ పెదిన సత్యనారాయణ జోనుపోయిన సోంబాబు తదితరులు వందలాది మంది పాల్గొన్నారు



## మక్కినవారిగుడెం కోలాట బృందం విజయకేతనం

టి.నర్సాపురం, ఏప్రిల్–06, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని అన్నపురెడ్డిపల్లి గ్రామ వాస్తవ్యులు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మతల్లి అలయ కమిటివారు నిర్వహించిన కోలాటా భజనపోటీలలో యాభైకి పైగా కోలాటా బృందాలు పాల్గొనగా అందులో మన ఏలూరు జిల్లా టి.నరసాపురం మండలంలోని మక్కినవారిగూడెం గ్రామంలోని నూతన కోలాటా బృందం అయినటువంటి "శ్రీ లక్ష్మీ చెన్న కేశవ కోలాటా భజన బృందం" వారు విజేతగా ప్రథమ బహుతి గెలవడం జరిగినది అని కోలాటా బృందం గురువులు భోగి రవి మరియు వనమ ముత్యాలరావు తెలియజేయడమైనది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు వారికి వారి బృందనికి హర్షం వ్యక్తం చేయడమైనది.



## విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత

గోపాలపురం ఎప్రిల్ 06, (ప్రభాతవార్త) : రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలకు సీఎం జగన్ ఎంతో ప్రాధన్యత ఇచ్చి కార్పొరేట్లకు ధీటుగా అభివృద్ధి చేసేందుకు కంకణం కట్టుకున్నారని ఎమ్మెల్యే తలారి వెంకట్రావు అన్నారు. మండలంలోని కరిచర్లగూడెంలో కుటుంబ వైద్య విధానాన్ని ఆయన ప్రారంభించారు. ఆ గ్రామ సర్పంచ్ పఠాన్ ఆన్సర్ బాషా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంకట్రావు మెడికల్ షాపులను, 104 వాహనాన్ని జండా ఊపి ప్రారంభించారు. గ్రామంలో 140 మంది లబ్దిదారులకు ఇళ్ల స్థలాల పట్టలు అందజేశారు. ఈ సందర్భంగా మహిళలు సీఎం చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఎమ్మెల్యే తలారి మాట్లాడుతూ.. పేద ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టి 108 వాహనాల ద్వారా మెరుగైన వైద్య సేవలకు ఆసుపత్రులకు తక్షణమే తరలించి ఎంతో మంది ప్రాణాలు నిలబెట్టారని పేర్కొన్నారు. అదే తరహాలో ఆయన తనయుడు జగన్మోహన్ రెడ్డి మరో అడుగు ముందుకు వేసి వైద్య విధానంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి ప్రజల వద్దకే వైద్య సేవలను అందించేందుకు కుటుంబ వైద్య విధానాన్ని ప్రవేశ పెట్టి దేశానికే ఆదర్శంగా నిలిచారని




చెప్పారు. గత ప్రభుత్వ హయంలో ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది కొరత అధికంగా ఉండేదని, మందులు కూడా ఉండేవి కాదని, కాని జగన్ అధికారంలోకి వచ్చాక 49వేల వైద్యులు, వైద్య సిబ్బందిని నియమించి కోరత లేకుండా చేసారని చెప్పారు. ప్రస్థుత కుటుంబ వైద్య విధానంలో 14 రాకల వైద్య పరిక్షలు నిర్వహించడంతో పాటు 105 రకాల మందులు కూడా రోగులకు ఇచ్చేందుకు సిద్దంగా ఉన్నాయని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అతిరాశ కార్పొరేషన్ చైర్మన్ ఇళ్ల భాస్కరరావు, ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ, తహసీల్దాడు బి. రవీంద్రనాథ్, ఎంపీడీఓ ఆర్,శ్రీదేవి సిహెచ్సి చైర్మన్ ముల్లంగి శ్రీనివాస్ రెడ్డి, అన్నదేవరపేట పిహెచ్సి డాక్టర్ కరిష్మా బేగంతో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రిలో పింఛన్ అందజేత

జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : మండలంలోని మైసన్నగూడెం గ్రామ పంచాయతీకి చెందిన వలంటీర్ కాంచనదేవి తన సొంత ఖర్చులతో ఆర్టీసీ బస్సుపై 140 కిలో మీటర్లు ప్రయాణం చేసి విజయవాడ చేరుకుని, చావు బతుకుల మధ్య వైద్యం పొందుతున్న తోణం మంగరాజుకు గురువారం పింఛన్ అందజేశారు. మైసన్నగూడెంలో ఒకే కుటుంబానికి చెందిన భార్య, భర్తలు శివ, చిన్ని, వారి కుమారుడు మంగరాజులను వేగవరానికి చెందిన కొప్పర్తి రామకృష్ణ ఇనుప రాడ్డుతో తీవ్రంగా గాయపర్చాడు. భార్యాభర్తలు మృతి చెందగా, వారి కుమారుడు మంగరాజు (12) తలసేమియా వ్యాధితో పది సంవత్సరాలుగా బాధపడుతున్నాడు. ఇతని వ్యాధి నివారణకు రాష్ట్ర ప్రభుత్వం రూ.10వేలు పింఛన్ మంజూరు చేయడంతో ఆ పింఛన్‌ను ఇతను పొందుతున్నాడు.



తీవ్రగాయాలతో చికిత్స పొందుతున్న మంగరాజుకు పింఛన్ సొమ్మును వలంటీరు కాంచన దేవి ఆసుపత్రిలో అందించారు. దీంతో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు వలంటీరు కాంచన దేవిని అభినందించారు.

## చిన్నారులకు వ్యాక్సినేషన్ తో ఆరోగ్యం - కౌన్సిలర్ గోపిరెడ్డి శ్రీనివాస్

నిడదవోలు ఏప్రిల్ 6 ప్రభాతవార్త : ప్రభుత్వం అందిస్తున్న అన్ని సౌకర్యాలను వినియోగించుకుని చిన్నారులకు సకాలంలో వ్యాక్సినేషన్ వేయించడం ద్వారా వారిని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దవచ్చునని ఒకటో వార్డు కౌన్సిలర్ గోపిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఎమ్మెల్యే జి శ్రీనివాస్ నాయుడు ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ పర్యవేక్షణలో బాలాజీ నగర్ సచివాలయం నెంబర్ 4 నందు చిన్నారులకు నిర్వహించిన వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ పరిధిలోని పలువురు చిన్నారులకు వ్యాక్సినేషన్ నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో, హెల్త్ సెక్రటరీ బి. అంజలి, ఆశ వర్కర్ కనకదుర్గ, అంగన్వాడి టీచర్, సచివాలయ సిబ్బంది, చిన్నపిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు....

## ఇంటి వద్దకే వైద్య సేవలు

నిడమర్రు, ఏప్రియల్ 6, ప్రభాతవార్త : సాధారణ వ్యాధికి సైతం వైద్యం ఇంటి వద్దనే అందించేలా రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని ప్రవేశఫెట్టిందని ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) అన్నారు. గురువారం నిడమర్రు మండలం బువ్వనపల్లి సచివాలయం–2 ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా వ్యాధినివారణ సేవల్లో రోల్ మోడల్‌గా ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు కె.భాగ్యశ్రీ, డాక్టర్ పి.తేజశ్రీ, సీహెచ్‌వో డి.సంజీవ, ఆరోగ్య విస్తరణాధికారులు



ఎం.జగ్గారావు, జి.వెంకటేశ్వర్లు, ఎంఎల్‌హెచ్‌పీ శ్రీలత, నిస్సీ, ఏఎన్ఎంలు వెంకటలక్ష్మి, ఫ్లోరెన్స్ నైటింగేల్, ఆశా వర్కర్లు పి.హరికుమారి, ఎ.కనకదుర్గ, కె.లక్ష్మి, జి.రమణ, ఎం.మంగ, పి.జ్యోతి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగనన్న మా భవిష్యత్తు..

లింగపాలెం ప్రభాతవార్త ఏప్రిల్ 6...పాలెం మండలం ధర్మాజీగూడెం సొసైటీ నందు జగనన్న మా భవిష్యత్తు ఈ కార్యక్రమంలో రాష్ట్ర లేబర్ బోర్డు వైస్ చైర్మన్ దయాల నవీన్ బాబు మాజీ ఏ.ఎం.సి చైర్మన్ మందలపు సాయిబాబు, సచివాలయ కన్వీనర్ అన్నపనేని.శాంతారావు వెంకటేశ్వరరావు, తదితర నాయకులు పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నవీన్ బాబు మాట్లాడుతూ ఈనెల ఏడో తారీకు నుంచి 20వ తారీకు వరకు గ్రామాల్లో చేపట్టిన ఇంటింటి స్టిక్కరింగ్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రెసిడెంట్ ఉప్పలపాటి వరప్రసాద్,వైస్ ఎంపీపీ మట్టా సురేష్,నాయకులు కొత్తూరు రమేష్,ఎం.పి.టి.సి మేకల రాజు,ముడిచర్ల సర్పంచ్ రావి.కొండయ్య,నరసింహారావు బోగోలు



సర్పంచ్ శాంతారావు వై.సి.పి యువనాయకులు సొంగా.సందీప్, ఏఎంసీ డైరెక్టర్ కుప్పాల.రామకృష్ణ నూతలపాటి శ్రీనువాసరావు, వైసీపీ నాయకులు చీదరాల.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పోలవరంలో వైయస్సార్ ఆసరా చెక్కు ను డ్వాక్రా మహిళలకు అందజేస్తున్న ఎమ్మెల్యే తెల్లం బాలరాజు

పోలవరం ప్రభాత వార్త 06 రాష్ట్రంలో జగనన్న ప్రభుత్వం మహిళా పక్షపాత ప్రభుత్వమని,మహిళలే కుటుంబాన్ని తీర్చిదిద్దగలరు అనే నమ్మకంతో ప్రతి ఒక్క సంక్షేమ పథకాన్ని మహిళల పేరుమీదనే ఇచ్చి వారిని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి అని పోలవరం ఎమ్మెల్యే తెల్లం.బాలరాజు కొనియాడారు. పోలవరం మండలం ఐకెపి కార్యాలయం ఆవరణలో మూడవ విడత వైఎస్సార్ ఆసరా కార్యక్రమంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పాల్గొని మహిళా సంఘాల సభ్యులకు ఆసరా చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పోలవరం మండలంలో943 డ్వాక్రా గ్రూపులకు సంబంధించి 8999 మంది లబ్ధిదారులకు రూ.7 కోట్ల 33 లక్షల రూపాయలు లబ్ధిచేకూరిందన్నారు. ఏ ముఖ్యమంత్రి చేయనన్నీ సంక్షేమం పథకాలు ముఖ్యమంత్రి వైయస్ జగన్ చేపట్టారని చేప్పాట్టారన్నారు. మహిళా సాధికారతకు కృషి చేస్తున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో ఉందని



అన్నారు. గత ప్రభుత్వాలన్నీ కూడా మహిళలందరినీ ఒక ఓటు బ్యాంకుగా మాత్రమే చూశాయన్నారు. మహిళల భద్రత, ఆరోగ్యం, మహిళా సాధికారత కోసం జగనన్న తప్ప ఏ ముఖ్యమంత్రి కూడా ఆలోచన చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా డి.ఆర్.డి.ఎ. పి.డి.విజయరావు, జెడ్.పి.టి.సి. కలుం.హేమ కుమారి,ఎం.పి.పి. సుంకర.వెంకట రెడ్డి, ఏ. పీ.డి నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ మీడియం సింగరాజు, శ్రీదేవి, వైసీపీ మండల కన్వీనర్ బుగ్గ మురళీకృష్ణ,ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ నవీన్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ , ఎస్సై పవన్ కుమార్,ఎంపీటీసీలు, సర్పంచులు, వైఎస్ఆర్సిపి నాయకులు, ఎంజిఎన్ఆర్జిఎస్ సిబ్బంది, కార్యకర్తలు, డ్వాక్రా సంఘాల సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

## ఆర్టీసి బస్సు డీ కొట్టి ముగ్గురికి తీవ్రగాయలు



గోపాలపురం ఎప్రిల్ 06, (ప్రభాతవార్త) : ఆర్టీసీ బస్సు డీకొని ముగ్గురికి తీవ్ర గాయలైన సంఘటన గోపాలపురం, కరిచర్లగూడెం గ్రామాల మధ్య గురువారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గోపాలపురంలోని ఇందిరమ్మ కాలనీకు చెందిన ప్రత్తిపాటి నిహారిక, ప్రత్తిపాటి దేవి అనే వారు జగన్నాధపురంలోని శ్రీనివాస పౌల్ట్రీలో నిత్యం పనికి వెళ్లి వస్తుంటారు. ఈ నేపథ్యంలోనే పని అనంతరం ఆ పౌల్ట్రీలో పని చేస్తున్న పిడుగు శివ ప్రసాద్ అనే వ్యక్తిని స్కూటీపై గోపాలపురంలో దించమని కోరడంతో ముగ్గురు గోపాలపురం వైపుకి వస్తుండగా.. హైదరాబాద్ వైపు వెళ్తున్న టీఎస్ 08జెడ్0057 అనే నంబర్ గల బస్సు ఎదురుగా వచ్చి బలంగా డీ కొట్టింది. దింతో శివ ప్రసాద్ కు తీవ్ర గాయాలు కాగా, దేవి, నిహారికలకు కుడి వైపు కాళ్ళు విరిగినట్లుగా పోలిసులు చెప్పారు. దింతో వారిని కొందరు స్థానికులు ఆటో ఎక్కించుకుని గోపాలపురం ప్రభుత్వాసుపత్రిలో చేర్పించి ప్రథమ చికిత్స చేయించారు. మెరుగైన వైద్యం కోసం 108 వాహనంలో ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నామని పోలీసులు చెప్పారు.

# అమ్మో.. పిల్లలు !

గర్భందాల్చిన చిన్నారి, నీలిచిత్రాలు చూస్తున్న టీనేజర్లు, రోజు రోజూ ఇలాంటి వార్తలు చూస్తుంటే ఒళ్లు గగుర్పొబడుస్తోంది కదూ! గుండె దద్దరిల్లినా, మెదడు మొద్దుబాలినా.. తేరుకుని హమ్మయ్య మన పిల్లలు కాదని ఊపిరి పీల్చుకుంటాం. మనమేం చేయగలం లెమ్మని ఆలోచనల్ని అక్కడితో తెంపేసి మరో పనిలో మునిగిపోతాం. కానీ ఇది కాల్లో ముల్లు గుచ్చుకోవడం లాంటి చిన్న విషయం కాదు. కాలిబాటే తెగిపోయి జీవనం స్తంభించేంత భయానక పరిస్థితి. ఆ చీడ, పీడలు మరింత పెచ్చరిల్లి మరెందరో రక్కసులుగా మారకుండా, అభంశుభం తెలీని ప్రసూనాలు బలైపోకుండా చూడాల్సిన మరెందరో రక్కసులుగా మారకుండా, అభంశుభం తెలీని ప్రసూనాలు బలైపోకుండా చూడాల్సిన బాధ్యత అమ్మలుగా మనందరి మీదా ఉంది. ఇలాంటి పరిణామాలు చోటు చేసుకోకుండా మానసిక వైద్యులు కొన్ని సూచనలు చేస్తున్నారు. మరి పాటించి మన చిన్నారుల్ని కాపాడుకుందామా..

- కథలనేవి కాలక్షేపానికే అనుకుంటారు చాలామంది. నిజానికవి కౌన్సెలింగ్ మాత్రలు. అందుకే పిల్లకి చక్కటి నీతికథలు చెప్పండి. అలాగే ప్రపంచ ప్రముఖుల గాథలు లేదా వాళ్ల జీవితాల్లో స్ఫూర్తిదాయక సన్నివేశాలు చెప్పండి. అవెంతో ప్రభావం చూపుతాయి. అద్భుతాలు జరిగి పిల్లలు మహోన్నత స్థాయికి చేరినా చేరకున్నా అధమ స్థితి మాత్రం వాటిల్లదు. ఈ పని మొగ్గదశలోనే చేయాలి.



- ఒకసారి తప్పుదారి పట్టారంటే అది ఎంత దూరమైనా తీసుకెళ్లొచ్చు. ఘోర పతనావస్థలోకి నెట్టేయొచ్చు. కనుక గాడి తప్పకుండానే, చెడు రుచి చూడకుండానే జాగ్రత్తపడండి. లేదంటే చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందమౌతుంది.
- మన పిల్లలు బోల్డన్ని విషయాలు నేర్చుకోవాలనే ఉద్దేశంతో ల్యాప్‌టాప్, స్మార్ట్‌ఫోన్‌లు ఇచ్చేయడం సాధారణమైంది. కానీ సాంకేతిక నిపుణుల సాయం తీసుకుని అశ్లీల వెబ్‌సైట్లు ఓపెన్ కాకుండా చూడండి. అలాగే వాళ్లు ఎలాంటి అంశాలను చూస్తున్నారో బ్రౌజింగ్ డేటా గమనిస్తుండండి.
- మీ చిన్నారుల చూపులు, చేష్టలు, ప్రవర్తనా శైలిని కనిపెడుతూ ఉండండి. ఏదైనా తేడా కనిపిస్తే చూసీ చూడనట్టు వదిలేయొద్దు. ఫలానా వ్యక్తి చెడు పని చేయడం వల్ల జైల్లో మగ్గిపోతున్నారు. లాంటి సంఘటనలు గుర్తుచేయండి. పరిణామాలు ఎంత తీవ్రమో చెప్పండి. అవి భయాన్ని కలిగిస్తాయి. పశ్చాత్తాపమూ మొదలవుతుంది.
- వాళ్ల ప్రవర్తన వికృతంగా ఉందని అనుమానం వచ్చినా, స్పష్టంగా తెలిసినా నిర్లక్ష్యం చేయొద్దు. క్లినికల్ సైకాలజిస్టును సంప్రదించి మార్పుకు యత్నించండి. లేదంటే భీరీ మూల్యం చెల్లించాల్సి వస్తుంది. ❑



# సర్వమానవాళికై బలైన ప్రభువు

**నేడు గుడ్‌ఫ్రైడే సందర్భంగా**

**నేడు** 'గుడ్‌ఫ్రైడే'. యేసుక్రీస్తు సర్వ మానవాళి కోసం తన ప్రాణాన్ని బలిగా ఇచ్చిన దినాన్ని 'శుభశుక్రవారం' అంటారు. ఆయన మరణం ద్వారా మానవుడికి పాపం నుంచి విముక్తి లభించింది. మనందరి దోషాలను తనపై వేసుకుని, మనకు రావాల్సిన శిక్షను ఆయన పొందారు. పిల్లలు పుట్టినప్పటి నుంచి ఎవరూ అబద్ధాలు చెప్పమని, దొంగతనం చేయమని, ఇతరులను హింసించమని బోధించరు. కానీ ఏదైనా తప్పు చేసినప్పుడు వారిని అడిగితే వెంటనే 'లేద'ని అంటారు. ఎందుకని? మనలో ఉండే పాప స్వభావం బట్టి మనలో ఏదీయు మంచిది లేదు. మనం ఎప్పుడూ ఇతరులను విమర్శిస్తూ, మనల్ని మనమే గొప్పగా చెప్పుకుంటూ, హెచ్చించుకుంటూ ఉంటాం. ఇది మానవ సహజ లక్షణం. ఇది తప్పని తెలిసినా, మళ్లీ మళ్లీ పొరపాట్లను చేస్తూనే ఉంటాం. మనల్ని ప్రేమించే వారినే మనం ప్రేమిస్తాం. మనల్ని హింసించేవారిని, విమర్శించేవారిని ప్రేమించలేం. ఇది మనకెంతో కష్టం కూడా. అయితే యేసుక్రీస్తు ఏ తప్పు చేయలేదు. ఆయన జన్మమే పరిశుద్ధమైనది. ఆయన జీవించిన ముప్పై మూడున్నర సంవత్సరాలు నీతిగా, నిజాయితీ బతికారు. రోగులను స్వస్థపరిచారు. చనిపోయిన వారిని బతికించారు. ఎవరికీ అన్యాయం కానీ కీడుకాని తలపెట్టలేదు. చివరికి మనకోసం తన ప్రాణాలను ఇచ్చారు. అందుకే ఇది గుడ్‌ఫ్రైడే అయింది. ఆయన మరణం ద్వారా పాపపు లోకం నుంచి ప్రభువుకు విడుదల, మనకు 'రక్షణ' అనే ధన్యత లభించింది. అందుకే ఇది 'శుభశుక్రవారం'గా కీర్తించబడింది. గుడ్‌ఫ్రైడే నాడు క్రైస్తవులు యేసుక్రీస్తు సిలువపై పలికిన ఏడుమాటల్ని ధ్యానిస్తారు. ఆ మాటలు ఎంతో అర్థంతో కూడినవే కాదు, అవి మనకూ ఆదర్శమైనవి, కాబట్టి ప్రతి సంవత్సరం గుడ్‌ఫ్రైడే నాడు 'ఏడు' మాటల్ని ధ్యానిస్తారు. ఆ మాటలు, వాటి అర్థం గురించి మనం తెలుసుకుందాం.

**1. యేసు 'తండ్రీ, వీరెమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుమని చెప్పెను' (లూకా 23:34).** దేవాదిదేవుడైన యేసుక్రీస్తును సిలువ వేసి హతమార్చడం ఎంతటి ఘోరపాపమో ప్రజలు గ్రహించలేని స్థితిలో ఉండడం బట్టి ప్రభువు క్షమించమని వేడుకున్నాడు. ఆనాటి యూదులు ప్రభువును సిలువ వేశారు. కానీ ప్రభువే తన ప్రాణాల్ని మనకోసం త్యాగం చేశారు. 'ఎవడును నా ప్రాణము తీసికొనడు, నా అంతట నేనే దాని పెట్టుచున్నాను. దాని పెట్టుటకు నాకు అధికారము కలదు, దాని తిరిగి తీసుకొనుటకును నాకు అధికారము కలదు, నా తండ్రి వలన ఈ ఆజ్ఞ పొందితిననెను' (యోహాను 10:18). మనకోసం చనిపోయేందుకే ప్రభువు ఈలోకానికి వచ్చాడు. ఆయన మరణం ద్వారా మనకు నిత్యరాజ్యభాగ్యం లభించింది.

**2. 'నేడు నీవు నాతోకూడ పరదైసులో ఉందువని నిశ్చయముగా నీతో చెప్పుచున్నాననెను' (లూకా 23:43).** యేసుప్రభువుతోపాటు ఇద్దరి దొంగలను కూడా సిలువ వేశారు. కుడివైపున ఒకరిని, ఎడమవైపున ఒకరిని సిలువ వేశారు. వారిలో ఒక దొంగ పశ్చాత్తాపంతో ప్రభువును క్షమాపణ వేడుకున్నాడు. మొదట ఇద్దరు దొంగలు ప్రభువును అపహాసిం చారు. అయితే వీరిలో ఒకరికి కనువిప్పు కలిగింది. మనం చేసిన దొంగ తనం, పాపాలకు తగిన శిక్షను అనుభవిస్తున్నాం. అయితే ఈయన (యేసుక్రీస్తు) ఏపాపం చేయలేదు అని మనసులో పశ్చాత్తాపంతో కూడిన భావన మెదిలింది. దీంతో ఆ దొంగ ప్రభువును క్షమించమని వేడుకున్నాడు. తన రాజ్యంలో జ్ఞాపకం చేసుకోమని కోరాడు. దీంతో ప్రభువు ఆ దొంగను క్షమించడం మాత్రమే కాదు, తనతోపాటు పరదైసులో ఉంటావని అభయమిచ్చాడు.

**3. 'అమ్మా, ఇదిగో నీ కుమారుడు అని తన తల్లితో చెప్పెను, తరువాత శిష్యుని చూచి-యిదిగో నీ తల్లి అని చెప్పెను' (యోహాను 19:26,27).** యేసుక్రీస్తు ఇంటికి పెద్దకుమారుడు కావున, తన బాధ్యతల్ని మరణించే సమయంలో కూడా మర్చిపోలేదు. మరియ, యోసేపులకు కుమారులు ఉన్నారు. యోసుపు అప్పటికే మరణించాడు. దీంతో ప్రభువు తల్లి పోషణబాధ్యతల్ని తన ప్రియశిష్యుడైన యోహానుకు అప్పగించాడు. ఇది నేటి కుమారులకు తమ తల్లిదండ్రుల బాధ్యతల్ని విస్మరించకుండా ప్రభువు ఆదర్శవంతంగా మనకు చూపించాడు.

**4. 'ఏలోయీ, ఏలోయీ, లామ సబక్తానీ' ఈ మాటకు అర్థం 'నా దేవా, నా దేవా, నన్ను ఎందుకు చెయ్యివిడిచితివని' (మార్కు 15:34)** అన్నాడు. యేసుప్రభువు తాను జీవించనంత కాలం ప్రతిచోట కూడా 'నా తండ్రి' అని చెప్పేవాడు. తన శిష్యులతోకాని, యూదులు, యాజకులతో 'నా తండ్రి' అని సంబోధించేవాడు. అయితే సిలువలో మాత్రం తండ్రి, కుమారుల అనుబంధం తెగిపోయింది. మన దోషాన్ని ప్రభువు తనపై వేసుకోవడం వల్ల ఆయన నేరస్తుడిగా మార్చబడ్డాడు. అందుకే తండ్రి అయిన దేవుడు తన కుమారుడి చేయిని విడిచిపెట్టి, ధర్మశాస్త్రం ప్రకారం శిక్షను విధించాడు. అందుకే ప్రభువు ఈ ఒక్కచోట మాత్రం 'నా దేవా' అని అన్నాడు.

**5. 'నేను దప్పిగొనుచున్నాననెను' (యోహాను 19:28).** మనందరి నిమిత్తం యేసుప్రభువు సిలువలో దాహంతో అలమటించాడు.

**6. 'సమాప్తమైనదని చెప్పి' (యోహాను 19:30).** యేసుప్రభువు తన ప్రాణాల్ని మనకోసం అర్పించేందుకు వచ్చాడు కాబట్టి, తాను వచ్చిన పనిని పూర్తిచేసి, తన తండ్రిని మహిమపర్చినందుకు సంతృప్తితో సమాప్తమైందని చెప్పాడు.

**7. 'తండ్రీ, నీ చేతికి నా ఆత్మను అప్పగించుకొనుచున్నాననెను' (లూకా 23:46).** ప్రభువు తన ఆత్మను తన తండ్రి చేతికి అప్పగించి, ప్రాణాల్ని వదిలాడు. గుడ్‌ఫ్రైడే సందర్భంగా క్రైస్తవ విశ్వాసులు ఈ ఏడు మాటల్ని ధ్యానిస్తారు. ప్రభువు త్యాగం బట్టి ప్రజలకు గొప్ప రక్షణ భాగ్యం లభించింది. యేసుక్రీస్తు మూడవరోజు సమాధిలో నుంచి లేచి, నలభైరోజులు తన శిష్యులకు, మరికొందరికి కనిపించి, పరలో కానికి ఆరోహణమయ్యారు. అంతేకాదు ఈ సత్యసువార్తను ప్రజలకు చెప్పి, వారిని శిష్యులుగా చేయమని తన శిష్యులకు ఆజ్ఞాపించి, వెళ్లిపోయాడు. ఆనాటి నుంచి నేటి వరకు ప్రభువు జన్మ, మరణ, పునరుత్థానం గూర్చి సత్యసువార్త ప్రకటించబ డుతూనే ఉంది. ఈ సత్యాన్ని అంగీకరించేవారు మాత్రం పరలోక భాగ్యాన్ని పొందగలరు. లేకపోతే నిత్యనరకం వారి కోసం ఎదురుచూస్తోంది. క్రైస్తవులు బలవంతంగా మతమార్పిడుల కు పాల్పడేవారు కారు. కేవలం ప్రభువు ఆజ్ఞను బట్టి, సువార్తను ప్రకటిస్తున్నారే తప్ప బలవంతంగా దేవుడిని నమ్ముకోమని చెప్పరు. ఏది ఏమైనా నేటికీ క్రైస్తవ కుటుంబాల్లో జన్మించి, దేవుడి రక్షణ సువార్తను గ్రహించలేని స్థితిలో అనేకులు ఉన్నారు. ఇదెంతో విచారకరం. ఇకనైనా దేవుడి వెలుగులో పయనిస్తే, సదా ప్రభువును స్తుతించే భాగ్యం లభిస్తుంది.

**- పి.వాణిపుష్ప**



మనలో కొందరికి నిద్ర సరిగా పట్టదు. ఇంకొందరికి పొట్ట దగ్గర కొవ్వు పేరుకుంటుంది. ఇంకొందరు స్థూలకాయంతో బాధపడుతుంటారు. ఇలాంటి అనేక సమస్యల నుంచి బయటపడేందుకు అర్థ మత్స్యాసనం ప్రయత్నించండి.

# ఎన్నో సమస్యలకు పరిష్కారం..




**ఇలా చేయాలి...** మొత్తం శరీరమంతా సౌఖ్యంగా, సదుపాయంగా ఉండేలా కూర్చుని కాళ్లను తిన్నగా ముందుకు చాపాలి. ఎడమ కాలిని మడిచి, మడాన్ని కుడి పిరుదు వద్దకు తీసుకెళ్లాలి. ఎడమ మోకాలిని కుడి పాదానికి తాకించాలి. అంటే కుడి కాలి పాదం ఎడమ మోకాలి వద్ద నేలమీద ఉంటుంది. వెన్నెముక నిటారుగా బిగపట్టినట్టు కాకుండా రిలాక్స్‌డ్‌గా ఉండాలి. ఎడమ చేతిని కుడి మోకాలి పక్కనుంచి తీసుకెళ్లి కుడి పాదపు చీలమండను పట్టుకోవాలి. మొదట్లో ఇలా చేయడం కష్టమనిపిస్తేకంగారుపడొద్దు. కొన్ని రోజుల తర్వాత చేయడం తేలికవుతుంది. వీపు పై భాగాన్ని కుడివైపునకు తిప్పండి. మీకు వీలైనంత వరకూ మాత్రమే చేయండి. కుడిచేతిని వెనుకవైపు పెడుతున్నప్పుడు కుడి భుజం మీది నుంచి చూడండి. మామూలుగా శ్వాస తీసుకుని వదులుతూ శరీరమంతటినీ సౌఖ్యంగా ఉంచుతూ ఈ భంగిమలో కొన్ని నిమిషాలు ఉండి నెమ్మదిగా యథాస్థితికి రండి. ఇదే విధంగా రెండో కాలితో చేయండి.

**ఇవీ ప్రయోజనాలు...**
- నిద్రలేమికి చెక్ పెట్టొచ్చు. పొట్ట, నడుము దగ్గర పేరుకున్న కొవ్వు కరుగుతుంది.
- ఊబకాయం నుంచి బయటపడి సన్నగా, నాజూగ్గా ఉండొచ్చు.
- హృద్రోగాలు, టైప్-2 డయాబెటిస్, మూత్రపిండాలకు సంబంధించిన సమస్యలు, ఆస్టియో ఆర్థరైటిస్‌ల నుంచి ఉపశమనం లభిస్తుంది.
- కొన్ని రకాల క్యాన్సర్లను నిరోధిస్తుంది. నీ ఉబ్బసం లాంటి శ్వాస ఇబ్బందులు తగ్గుతాయి.
- వెన్నెముక బలంగా ఉంటుంది. నడుం నొప్పి రాదు. నీ శరీరమంతా దృఢంగా తయారవుతుంది.

**ఎవరు చేయకూడదు...** జీర్ణాశయంలో అల్సర్లు ఉన్నవాళ్లు వెన్నెముక సమస్యలతో బాధపడు తున్నవాళ్లు, గర్భిణీలు ఈ ఆసనం జోలికి వెళ్ల కూడదు. ❑

# రీహైడ్రేట్ అవ్వండిలా..

వేసవిలో బయటికి వెళ్లా లంటే నే భయమే స్తుంది. చిన్న పిల్లల్ని, పెద్దవాళ్లని కంటికి రెప్పలా కాపాడు కోవాలి. బయటి కెళ్లొచ్చిన వెంటనే రీహైడ్రేట్ అవ్వా లంటే కొన్ని చిట్కాలను పాటిస్తే సరి. . అవేంటంటే..



**నీళ్లు...** శరీరాన్ని హైడ్రేట్ చేసే నీటితో ఈ సమస్య నుంచి బయటపడొచ్చు.

**కాఫీ, టీ...** మితమైన మోతాదులో కాఫీ, టీలతో శరీరానికి శక్తి వస్తుంది. అలాగే బాదంపాలు, టీలో దాల్చినచెక్క, లెమన్‌గ్రాస్, జాజికాయ వంటివి చేర్చడం ద్వారా హైడ్రేట్ అవొచ్చు.

**లోఫ్యాట్ మిల్క్...** పాలల్లో అధిక ఎలక్ట్రోలైట్స్ ఉంటాయి. ఇవి శరీరంలోని నీటినిల్వలను సమతుల్యం చేయడానికి ఉపయోగపడతాయి.

**పండ్లు, కూరగాయలు..** కొన్ని పండ్లు కూరగాయల్లో 80-90 శాతం నీరు ఉంటుంది. డీహైడ్రేట్ అయ్యేటప్పుడు పండ్ల రసాలవల్ల ఉపశమనం పొందొచ్చు. విటమిన్ సి ఉన్న పండ్లు, కూరగాయలకు ప్రాధాన్యతనిస్తే సత్వర ఫలితాన్ని పొందొచ్చు.

**ఓరల్ హైడ్రేషన్ సొల్యూషన్స్...** సమస్య ఎక్కువై వాంతులు, విరేచనాలు వంటివి వస్తే.. ఓరల్ హైడ్రేషన్ సొల్యూషన్స్ వినియోగించాలి. ఇందులోఎక్కువ శాతం సోడియం, క్లోరైడ్, ఎలక్ట్రోలైట్స్ ఉండటం వల్ల అలసట, నీరసం తగ్గుతాయి. ఇవి అందుబాటులో లేనప్పుడు లీటర్ నీళ్లలో, 6 చెంచాల చక్కెర, అర చెంచా ఉప్పు కలిపి తాగవతే ఎండ దెబ్బ నుంచి బయట పడొచ్చు. ❑

**చెలి చిట్కా**



కొవ్వొత్తులని కొద్దిసేపు ఫ్రిజ్‌లో ఉంచి ఆపై వెలిగిస్తే ఎక్కువ సేపు వెలుగు తాయి. ❑

# చిట్టి ముత్యాల లడ్డు

**కావలసిన పదార్థాలు...**
శనగపిండి - 2 కప్పులు, యాలకులపొడి - 1 టీ స్పూన్, లెమన్ ఎల్లోకలర్ - చిటికెడు, పంచదార-2 1/2 కప్పులు, ఆరెంజ్ కలర్ - చిటికెడు, రిఫైండ్ నూనె- వేయించటానికి తగినంత

**తయారు చేసే విధానం ...**
శనగ పిండిలో 2 కప్పుల నీళ్లు కలిపి దీనిలో కొంత భాగానికి ఆరెంజ్ కలర్ మరియు ఇంకొంత భాగానికి లెమన్ రంగును చేర్చి చిన్న రంధ్రాలు జల్లిడ సహాయంతో దోరగా వేయించుకోండి. మందపాటి గిన్నెలో పంచదారకు కప్పు నీళ్లు చేర్చి తేతపాకం తయారు చేసుకున్న బూందీని పాకంలో సుమారు ఒక గంటసేపు ఉంచి యాలకుల పొడి, కలిపి లడ్డుగా చుట్టుకోండి. ❑



# ఒత్తిడి తగ్గించే మొక్కలు

కొందరు మొక్కల పెంపకం పెద్ద శ్రమ అనుకుంటారు. పొద్దున్నే కూరలు తరగడం దగ్గర్నుంచి రాత్రి ఖాళీ అయిన వంటపాత్రలను శుభ్రపరిచే వరకూ నిరంతరం ఏదో పని చేస్తూనే ఉంటాం. వీటితో పోలిస్తే మొక్కల్ని పెంచడంలో అలసటే కలగదు. మనకు నచ్చే మంచి వ్యాపకం. మీరూ ప్రయత్నించి ఆనందాలను మీ ఖాతాలో జమచేసుకోండి. ప్రత్యేక పోషణ అవసరం లేని ఈ ఔషధ మొక్కలతో పని మొదలుపెట్టండి. చిన్న కుండీల్లో సైతం వీటిని సునాయాసంగా పెంచేయొచ్చు.



**ఖస్ ఖస్...** గడ్డిని పోలిన ఈ మొక్కలో యాంటీ ఇన్ ఫ్లమేటరీ, యాంటీ సెప్టిక్ గుణాలున్నాయి. మంట, గాయాలను తగ్గిస్తుంది. నరాల వ్యవస్థను క్రమబద్ధం చేస్తుంది. అర్థరైటిస్, కీళ్లరోగాలు, కండరాల నొప్పులు చర్మం పగుళ్ల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. కోపం, ఆందోళన, హిస్టీరియాల చికిత్సలో దీన్ని ఔషధంగా ఉపయోగిస్తారు.



**లెమన్ బామ్...** పుదీనాను పోలి ఉండే లెమన్ బామ్ ఆకులు నిమ్మ సువాసనలు వెదజల్లుతాయి. వేసవిలో పూలు పూసి తేనెలా మధురంగా ఉంటాయి. పురుగూపుట్రా, దోమకాటుతో వచ్చే దద్దుర్లు, బొబ్బలకు లెమన్ బామ్ ఆకు లేపనం ఔషధంలా పనిచేస్తుంది. ఈ ఆకుల కషాయంతో జలుబు, జ్వరాలు, అజీర్ణం, నరాల ఒత్తిడి, థైరాయిడ్ సమస్యలు, ఆందోళన, నిద్రలేమి, వాతరోగం, తలనొప్పులు తగ్గుతాయి. ఇంత ఉపయుక్త మైన మొక్క ఇంట్లో ఉంటే ప్రయోజనమేగా! ఇంత మంచి మొక్కను పెంచుకోవడం సంతోషమే కదా ! ❑


# పుచ్చకాయ కేకు

పుట్టినరోజు, పెళ్లిరోజు, వస్తే మనకి ముందుగా గుర్తుకొచ్చేది కేక్. కోయడం వరకూ సరదానే కానీ ఆ క్రీంతో వచ్చే కెలొరీలు మొయ్యడం కష్టమే. అందుకే కెలొరీలు, కొవ్వులేని కేకులని కోయడం ట్రెండుగా మారింది. పుచ్చకాయ ముక్కలని కేక్‌బేస్‌గా ఏర్పాటు చేసి దానిపై వివిధ రకాల పండ్లని అచ్చంగా కేక్ తరహాలోనే అలంకరించి కేక్‌లా కోస్తున్నారు. అటు ఆరోగ్యానికీ మంచిది కావడంతో ఇదో ట్రెండుగా మారుతోంది. ❑



ముఖానికి కళ్లు అందాన్నిస్తే.. వాటికి వన్నె తెచ్చేవి కనురెప్పలు. అవి అందంగా కనిపించడం కోసం ఎన్నో రకాలుగా ప్రయత్నిస్తుంటాం. ఇటీవలి కాలంలో అయితే కృత్రిమ కనురెప్పలను కూడా ఉపయోగిస్తున్నారు. అయితే ఇలాంటి పద్ధతుల జోలికి వెళ్లకుండా సహజమైన చిట్కాలను ఉపయోగించడం ద్వారా కూడా కనురెప్పలను ఒత్తుగా, అందంగా, కర్వీగా కనిపించేలా చేయచ్చు. దీనికోసం పెద్దగా కష్టపడాల్సిన అవసరం కూడా లేదు. వంటగదిలో మన చేతికి అందుబాటులో ఉండే పదార్థాలతోనే కనురెప్పలు ఒత్తుగా పెరిగేలా చేయచ్చు.

# కనురెప్పలు పెరగాలంటే..



- ఆముదంలో కనురెప్పలను అందంగా తీర్చిదిద్దే గుణాలున్నాయి. ఈ ఫలితాన్ని పొందడానికి శుభ్రమైన బ్రష్ లేదా దూదిని తీసుకొని దాన్ని ఆముదంలో ముంచి నిద్రపోయే ముందు కనురెప్పలకు రాసుకోవాలి. మరుసటి రోజు ఉదయాన్నే గోరువెచ్చటి నీటితో కడిగేస్తే చక్కటి ఫలితం కనిపిస్తుంది. ఈ చిట్కాను క్రమం తప్పకుండా రెండు నెలల పాటు పాటిస్తే. ఒత్తయిన కనురెప్పలు సొంతమవుతాయి. అయితే ఆముదం వల్ల కొందరిలో దద్దుర్లు, ఇతర ఎలర్జీలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి ఈ చిట్కాను పాటించే ముందు ప్యాచ్ టెస్ట్ చేసుకోవడం తప్పనిసరి.
- గ్రీన్‌టీలో ఉన్న ఫ్లేవనాయిడ్స్ కనురెప్పల వెంట్రుకలు ఒత్తుగా పెరిగేందుకు దోహదపడతాయి. వేడి నీటిలో గ్రీన్‌టీ బ్యాగ్‌ను ఉంచి చల్లారనివ్వాలి. ఆ తర్వాత టీ బ్యాగ్‌ను బయటకు తీసేయాలి. ఈ నీటిలో దూది ఉండను ముంచి బాగా పిండాలి. దాంతో కనురెప్పల వెంట్రుకలకు మొదళ్ల నుంచి చివరి దాకా రాయాలి. పావుగంట తర్వాత చల్లటి నీటితో కడిగేస్తే సరిపోతుంది.
- కొబ్బరి పాలలో దూదిని ముంచి ఐలాషెస్‌కు రాసుకుని పది నిమిషాల అనంతరం చల్లటి నీటితో కడిగేస్తే సరిపోతుంది. ఈ చిట్కాను రోజు పాటించడం ద్వారా మంచి ఫలితం కనిపిస్తుంది.
- కొబ్బరి పాలే కాదు.. కొబ్బరి నూనె కూడా కనురెప్పల వెంట్రుకలు ఒత్తుగా పెరిగేలా చేస్తుంది. దీనిలో ఉండే సహజకొవ్వులు, ప్రొటీన్లు, లారిక్ ఆమ్లం, విటమిన్ ఇ, ఐరన్ వంటివి కనురెప్పల వెంట్రుకలు ఒత్తుగా పెరిగేందుకు దోహదం చేస్తాయి. రోజూ కనురెప్పలకు ఈ నూనె రాసుకొని కాసేపు మర్దన చేసుకొంటే చక్కటి ఫలితం కనిపిస్తుంది.

**.. ఇవి గుర్తు పెట్టుకోవాలి....**

- పై చిట్కాలను పాటించేటప్పుడు మీరు ఉపయోగించే మిశ్రమం కళ్లలోకి వెళ్లకుండా జాగ్రత్తపడాలి. దీనికోసం వాటిని అప్లై చేసుకోవడానికి ఉపయోగించే దూదిని బాగా పిండి ఆ తర్వాత మాత్రమే రెప్పలకు రాసుకోవాలి.
- కొంతమందికి పదేపదే కళ్లను నలుపుకొనే అలవాటు ఉంటుంది. ఇలా చేస్తే కనురెప్పల వెంట్రుకలు రాలిపోయి. కళ్ల అందం దెబ్బతినే అవకాశం ఉంటుంది. అందుకే ఈ అలవాటును మానడం మంచిది.
- గాలిలోని దుమ్ము, ధూళి, ఇతర మలిన పదార్థాలు ఐలాషెస్‌పై చేరి వాటి అందాన్ని దెబ్బతీయడమే కాకుండా అవి రాలిపోయేలా చేస్తాయి. అందుకే రోజూ ఐలాష్ బ్రష్ ఉపయోగించి వాటిని ఐదు నిమిషాల పాటు శుభ్రం చేసుకోవాలి.
- రసాయనాలతో తయారైన మస్కారా, ఐలైనర్‌లను ప్రత్యేక సందర్భాల్లో మినహా రోజూ ఉపయోగించడం మానుకోవాలి.
- కొందరికి తమ వృతిరీత్యా ఐ మేకప్ వేసుకోవాల్సి ఉంటుంది. అలాంటి వారు నిద్రపోయే ముందు దాన్ని తొలగించుకోవాలి.
- కొంతమది తమ కళ్లు అందంగా కనిపించడానికి ఐలాషెస్‌ను కర్లింగ్ చేస్తూ ఉంటారు. ఇలా చేయడం వల్ల కనుర్ప్పెల వెంట్రుకలు బలహీనంగా తయారై రాలిపోతాయి. ముఖ్యమైన విషయం ఏంటంటే మస్కారా రాసుకొన్న తర్వాత కర్లింగ్ చేసుకోకూడదు. ❑

# లక్నోకు నాపై ఎంతోనమ్మకం.. ఎంతోకొంత ఇచ్చేయాలి.. మార్క్‌వుడ్



**ముంబయి:** ఇంగ్లండ్ బౌలర్ మార్క్‌వుడ్ ఐపిఎల్ కొత్తసీజన్‌లో ఆకట్టుకుంటున్నాడు. ఇప్పటివరకూ ఆడిన రెండు మ్యాచ్‌ల్లో 8వికెట్లు తీసాడు. ఢిల్లీకేపిటల్స్‌తోమ ఆ్యచ్‌లో 14పరుగులకే 5వికెట్లుతీసి సత్తాచూపించాడు. ఇక సిఎస్కేతో మ్యాచ్‌లో లక్నో ఓడిపోయినప్పటికీ మార్క్‌వుడ్ విఫలం కాలేదు. సిఎస్కేమ్యాచ్‌లో మూడు వికెట్లు తీసాడు. ఈసారి పర్పుల్ క్యాప్‌రేసులో తానున్నట్లు స్పష్టంచేసాడు. మార్క్‌వుడ్ అడుగు ఐపిఎల్‌లో నాలుగేళ్లక్రితమే వేసాడు. అప్పట్లో సిఎస్కేతరపున ఒకే ఒక్కమ్యాచ్ ఆడిన మార్క్‌వుడ్ నాలుగు ఓవర్లువేసి 49 పరుగులిచ్చి ఒక్కవికెట్‌కూడా తీయలేదు. తర్వాత ఐపిఎల్‌లో రాలేదు. 2022లో లక్నో సూపర్‌జెయింట్‌స రూ.7.5 కోట్లకు కొనుగోలుచేసింది. మోచేతి గాయంతో గత ఏడాది సీజన్‌కు దూరం అయిన మార్క్‌వుడ్ అంతర్జాతీయ క్రికెట్‌కు కూడా దూరం కావాల్సి వచ్చింది. ఈ ఏడాది మినీ వేలానికి ముందు మార్క్‌వుడ్‌ను లక్నో రిటైన్‌చేసుకుంది. శుక్రవారం ఆరెంజ్ ఆర్మీతో మ్యాచ్‌కు సిద్ధం అవుతున్నాడు. లక్నో నాకు బెస్ట్ ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. గతేడాది ఒక్క మ్యాచ్ ఆడకపోయినా లక్నోజట్టు నాపై నమ్మకంతో రిటైన్‌చేసుకుంది. అందుకే వారినమ్మకాన్ని తిరిగి ఇచ్చేయాల్సిన బాద్యత ఉంది. ఈసారిజట్టులో ఆటను ఎంతోప్రేమిస్తున్నా. కెప్టెన్‌రాహుల్‌నాకు మంచి మద్దతిస్తున్నాడు. జట్టుమేనేజ్‌మెంట్‌కూడా నారోల్ విషయంలో క్లియర్‌గా ఉంది. వారు నానుంచి ఏది ఆశిస్తున్నారో అది ఇచ్చేస్తా అని చెప్పాడు.




## రాయల్స్ స్పిన్నర్ యుజ్వేంద్రచాహల్
# అరుదైన రికార్డు

**గువాహతి:** రాజస్థాన్ రాయల్స్ స్పిన్నర్ యుజ్వేందర్‌చాహల్ అరుదైన రికార్డు అందుకున్నాడు. పంజాబ్‌కింగ్స్‌తో గౌహతివేదికగా బుధవారంజరిగిన మ్యాచ్‌లో నాలుగు ఓవర్లు బౌలింగ్‌చేసిన చాహల్ మిడిలార్డర్ బ్యాటర్ జితేష్‌శర్మ 27 పరుగులతో వికెట్‌తీసాడు. ఐపిఎల్ కెరీర్‌లో చాహల్‌కి ఇది 171 వికెట్. 2013నుంచి ఐపిఎల్‌లో ఆడుతున్న చాహల్ ఇప్పటివరకూ 133 మ్యాచ్‌లు ఆడాడు.16 ఏళ్ల ఐపిఎల్ చరిత్రలో అత్యధిక వికెట్లు తీసిన రెండోబౌలర్‌గా నిలిచాడు. 2008నుంచి ఐపిఎల్ జరుగుతుండగా ,చెన్నై సూపర్‌కింగ్స్ మాజీ బైలర్ డ్వేన్‌బ్రావో 183 వికెట్లతోటాప్‌లో ఉన్నాడు. ఆతడు 161 మ్యాచ్‌లు ఆడాడు. ఈరికార్డులో ముంబయి ఇండియన్స్‌మాజీ ఫాస్ట్‌బౌలర్ లసిత్‌మలింగ 170 వికెట్లతో రెండోస్థానంలో ఉండగా ఈరోజు ఆతడిని నెట్టివేసి చాహల్ ఆప్లేస్‌కు చేరాడు. నాలుగోస్థానంలో అమిత్‌మిశ్రా 166 వికెట్లతో ఉండగా ఐదోస్థానంలో రాజస్థాన్ రాయల్స్ టీమ్ మరో స్పిన్నర్ అశ్విన్ 158 వికెట్లతో నిలిచాడు. ఐపిఎల్‌లోమొదట ముంబయి ఇండియన్స్‌కు ఆడిన చాహల్ తర్వాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరికి మారాడు. ప్రస్తుతంరాజస్థాన్‌రాయల్స్ టీమ్‌లో ఉన్నాడు. బుధవారం పంజాబ్‌కింగ్స్తఓమ్యాచ్‌లో నాలుగు ఓవర్లువేసి ఏకంగా 50 పరుగులు ఇచ్చాడు. చాహల్‌ను టార్గెట్‌చేసిన కెప్టెన్ శిఖర్‌దావన్ ఇన్నింగ్స్ 14వ ఓవర్‌లో మూడుబౌండరీలు కొట్టేసి 16 పరుగులురాబట్టాడు.

## చీరకట్టులో తళుక్కుమన్న
# హార్మన్‌ప్రీత్‌కౌర్

**న్యూఢిల్లీ:** టీమిండియా మహిళా కెప్టెన్ హార్మన్‌ప్రీత్‌కౌర్ పెళ్లిచేసుకోబోతుందా అంటే అవునన్న సంకేతాలే వస్తున్నాయి. సోషల్‌మీడియా వేదికగా ఆమె షేర్‌చేసిన ఫోటో ఇపుడు షేక్‌చేస్తోంది. టీమిండియా జెర్సీలోనే కనిపించే హార్మన్‌ప్రీత్ తాజాగా భారతీయ సాంప్రదాయ దుస్తులైన చీరకట్టులో తళుక్కుమంది. దీనిపైనెట్టింట పోస్టులు వెల్లువెత్తాయి.కొందరు మళయాళ అమ్మాయిలా ఉందని,మరికొందరు అచ్చతెలుగు అమ్మాయి అని అంటే మరికొందరు కౌర్ పెళ్లిచూపులకోసమే ఈ చీర కట్టిందని త్వరలో వైవాహిక జీవితంలోకి వస్తుందని అన్నారు. వరుడు ఎవరు మేడమ్ అంటూ కొందరు పోస్టులు పెట్టారు. హార్మన్‌ప్రీత్‌కౌర్ చీరకట్టుకు సంబంధించిన ఫోటో నెట్టింట వైరల్ అయింది. ఇటీవల ముగిసిన మహిళల ప్రీమియర్ లీగ్ అరంగేట్రసీజన్‌ను కౌర్‌సారథ్యంలోనిముంబయి ఇండియన్స్‌జట్టు గెలిచిన సంగతి తెలిసిందే.



## మార్‌క్రమ్‌రాకతో ఆరెంజ్ ఆర్మీకి
# పెరిగిన ధీమా

**న్యూఢిల్లీ:** రాజస్థాన్ రాయల్స్‌తోజరిగిన తొలిమ్యాచ్‌లో ఓడిన సన్‌రైజర్స్ శుక్రవారం రెండోమ్యాచ్ లక్నోసూపర్‌ఝెయింట్స్‌తో తలపడుతోంది.నెదర్లాండ్స్‌తో వన్డేసిరీస్‌కారణంగా దక్షిణాఫ్రికా క్రికెటర్ ఐడెన్ మర్‌క్రమ్ తొలిమ్యాచ్‌లో లేడు. దీనితో భువనేశ్వర్‌కుమార్ కెప్టెన్సీ నిర్వహించాడు. 72 పరుగుల భారీ తేడాతో ఓడింది. కానీ రెండోమ్యాచ్‌కు కెప్టెన్ మార్‌క్రమ్‌తోపాటు దక్షిణాఫ్రికా ఆటగాళ్లు మార్కో జాన్సెన్, హెన్రిక్ క్లాసెన్ సన్‌రైజర్స్ జట్టులోచేరారు. దీంతో ఆరెంజ్ ఆర్మీ బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో బలంగా మారింది. 2021 సీజన్‌లో చివరిస్థానంలోనిలిచిన సన్‌రైజర్స్ గత సీజన్‌లో పదిజట్లు ఆడగా ఎనిమిదోస్థానంలో నిలిచింది. దీనితో జట్టులో చాలా మార్పులుచేసిన యాజమాన్యం దక్షిణాఫ్రికా స్టార్‌మర్‌క్రమ్‌కు కెప్టెన్సీ బాద్యతలు అప్పగించింది. బ్రియాన్‌లారా శిక్షణలో ఆజట్టు ఈసారి మెరుగైన ఫలితాలు ఆశిస్తోంది. లక్నోతో మ్యాచ్‌లో ఫరూకీ స్థానంలో జాన్సెన్‌ను ఆడించాలనిచూస్తోంది. రాయల్స్‌తోమ్యాచ్‌లో స్పిన్నర్లు ఆదిల్‌రషీద్, వాసింగ్టన్‌సుందర్‌లు కూడా ఆకట్టుకోలేకపోయారు. ఇక బ్యాటింగ్‌లో మయాంక్ అగర్వాల్‌పర్వాలేదనిపించగా అభిషేక్‌శర్మ, రాహుల్‌త్రిపాఠిలు విఫలం అయ్యారు. జట్టులో గ్లెన్‌ఫిలిప్స్, హ్యారీబ్రూక్‌లాంటి ప్రతిభావంతులున్నారు. మార్‌క్రమ్ అద్భుత ఫామ్‌లోఉన్నాడు. రాణిస్తే ఇక ఆరెంజ్ ఆర్మీకి తిరుగే ఉండదు.



## ఈడెన్ గార్డెన్స్‌లో
# షారూక్ సందడి

**కోల్‌కత్తా:** బాలివుడ్ బాద్‌షా షారూక్‌ఖాన్ చాలా రోజుల తర్వాత కోల్‌కత్తాలోని ఈడెన్ గార్డెన్స్‌లో సందడిచేసాడు. రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు, కోల్‌కత్తా నైట్‌రైడర్స్ మధ్య అక్కడ జరుగుతున్న మ్యాచ్ చూసేందుకు కోల్‌కత్తా టీమ్ ఓనర్ షారూక్‌ఖాన్ స్టేడియానికి వచ్చాడు. ఐపిఎల్ 2019 సీజన్‌లోచివరిగా ఈడెన్‌గార్డెన్స్‌కి వచ్చిన షారూఖ్ కోల్‌కత్తా నైట్‌రైడర్స్ ఆడిన అన్ని మ్యాచ్‌లను వీక్షించాడు. ఇటీవల విడుదలయిన పఠాన్‌మూవీ గ్రాండ్ సక్సెస్‌కూడా అందుకుంది. సినిమా వెయ్యికోట్లకుపైగా వసూలుచేసినట్లు సినీపండితుల అంచనా. కోల్‌కత్తా నైట్‌రైడర్స్ గత శనివారం పంజాబ్‌కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఏడుపరుగుల తేడాతో పరాజయం చవిచూసింది. వర్షం కారణంగా డక్వర్త్‌లూయిస్‌పద్ధతిలో మ్యాచ్‌విజేతను నిర్ణయించారు.



గురువారం హైదరాబాద్‌లో ప్రపంచ బాక్సింగ్ చాంపియన్ నిఖత్‌ను అభినందిస్తున్న సిఎస్, డిజిపి

## ప్రపంచ బాక్సింగ్ చాంపియన్ నిఖత్ జరీన్‌ను
# అభినందించిన సిఎస్, డిజిపి

**హైదరాబాద్, ఏప్రిల్ 6 ప్రభాతవార్త:** ప్రపంచ బ్యాక్సింగ్ చాంపియన్ షిప్ 50కిలోల విభాగంలో బంగారు పతకాన్ని కైవసం చేసుకుని రికార్డు సృష్టించిన నిఖత్ జరీన్‌ను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, డిజిపి అంజనీకుమార్‌లు దుశ్వాలువా, పుష్పగుచ్ఛాలతో అభినందించారు. గురువారం బిఆర్‌కెఆర్ భవన్‌లో సిఎస్ శాంతికుమారిని ప్రపంచ బ్యాక్సింగ్ చాంపియన్ నిఖత్ జరీన్ మర్యాదపూర్వకంగా కలిసారు. ప్రపంచ చాంపియన్‌షిప్ సాధించిన భారతదేశంతో పాటు తెలంగాణ ఖ్యాతిని ప్రపంచపటంలో నిలిపిన నిఃత్ జరీప్‌ను సిఎస్ శాంతికుమారి అభినందించారున.

ఈ విజయంతో ప్రపంచ చాంపియన్‌షిప్ టైటిల్‌ను ఒకటి కంటే ఎక్కువ సార్లు గెలుచుకున్న రెండవ భారతీయ బాక్సర్‌గా నిఖత్ జరీన్ చరిత్ర సృష్టించిందని, నేటి యువ క్రీడాకారులను జరీన్ ఆదర్శవంతంగా నిలిచిందని, డిజిపి అంజనీకుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడలు,యువజన సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా, ఎస్సీ అభివృద్ధి కార్యదర్శి రాహుల్‌బొజ్జలు పాల్గొన్నారు.


# దినేష్‌కార్తీక్ మెరుపులకు కెప్టెన్ ఫిదా




**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 16వ సీజన్‌లో భాగంగా ఆర్సీబీ వికెట్‌కీపర్ దినేశ్ కార్తీక్ ఆరంభంలో మరోసారి మెరిసాడు. కెకెఆర్‌తో మ్యాచ్‌లో కెప్టెన్ నితీష్‌రాణా ఔట్ విషయంలో దినేశ్ కార్తీక్‌చూపించిన స్మార్ట్‌నెస్‌కు అభిమానులు ఫిదాఅయ్యారు. ఇన్నింగ్స్ ఆరో ఓవర్ మైకేల్ బ్రాస్‌వెల్ వేసాడు. ఓవర్ తొలిబంతిని నితీష్ రాణా రివర్స్ స్వీప్‌కు యత్నించాడు. అయితే బంతి గ్లోవ్స్‌కు తాకి కీపర్ కార్తీక్‌చేతుల్లో పడింది. అయితేబ్రాస్‌వెల్ ఎల్బీకి అప్పీలుచేసాడు. ఇక్కడే కార్తీక్ తన తెలివిని ఉపయోగించాడు. ఎల్బీకి కాకుండా క్యాచ్ అప్పీల్‌కోసం రివ్యూకువెళ్లాడు. రిప్లేలో బంతి గ్లోవ్స్‌ను తాకినట్లు తేలింది. దీనితో అంపైర్‌నితీష్‌రాణా ఔట్ అయినట్లుప్రకటించాడు. రివ్యూ రంగా కార్తీక్‌స్మార్ట్‌గా వ్యవహరించడంతో అభినందనలు అందుకున్నాడు. అభిమానులు కూడా కీపింగ్‌లో అనుభవం ఆమాత్రం ఉంటుందంటూ నీ నమ్మకానికి ఫిదా అయ్యాం అంటూ పోస్టులు ఎట్టారు.

# ఆర్‌బిఐ కీలక వడ్డీరేట్లు యథాతథం


**ముంబై, ఏప్రిల్ 6:** మెజారిటీ నిపుణుల అంచనాలకు భిన్నంగా భారతీయ రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా వడ్డీరేట్ల పెంపు విషయంలో కీలక నిర్ణయం తీసుకుంది. రెపోరేటులో ఎలాంటి మార్పు చేయకుండా 6.50 శాతం వద్ద యథాతథంగా కొనసాగిస్తున్నట్లు ప్రకటించింది. ఎస్‌డిఎఫ్ రేటు 6.25 శాతం, ఎంఎస్‌ఎఫ్ రేటు 6.75శాతం, బ్యాంకు రేటు 6.75శాతం కొనసాగుతాయని తెలిపారు. ద్వైమాసిక ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ గురువారం ప్రకటించారు. ఈ నిర్ణయానికి మానిటరీ పాలసీ కమిటీల ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు పేర్కొన్నారు. 2023-24లో ఇదే తొలి ద్రవ్య



పరపతి విధాన సమీక్ష. ఈ నెల 3వ తేదీన ఎంపిసి సమీక్షా సమావేశం ప్రారంభమైంది. ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేయడమే లక్ష్యంగా ఆర్‌బిఐ గత యేడాది మే నెల నుంచి కీలక వడ్డీరేట్లను పెంచుతూ వస్తోంది. ఇప్పటి వరకు రెపోరేటును 250 బేసిస్ పాయింట్లు పెంచింది. 2023 ఫిబ్రవరిలో రిటైల్ ద్రవ్యోల్బణం 6.44 శాతంగా నమోదైంది. అంతకుముందు నెల ఇది 6.52 శాతంగా ఉంది. ద్రవ్యోల్బణం లక్ష్యిత పరిధి అయిన ఆరు శాతానికిపైనే స్థిరంగా నమోదవుతున్న నేపథ్యంలో వడ్డీరేట్ల పెంపు ఆర్‌బిఐకి ఇప్పటి వరకు అనివార్యమైంది. 2023 ఆశాజనకంగా ప్రారంభమైందని శక్తికాంత దాస్ అన్నారు. సరఫరా వ్యవస్థలు మెరుగయ్యాయని, ఆర్థిక కార్యకలాపాలు పుంజుకున్నాయని చెప్పారు. ఫైనాన్షియల్ మార్కెట్లు ఆశాజనకంగా ముందుకు సాగాయన్నారు. కానీ, మార్చి నెలలో పరిస్థితులు నాటకీయంగా అనూహ్య మలుపు తీసుకున్నాయని తెలిపారు. అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థల్లో బ్యాంకింగ్ రంగంలో వచ్చిన కుదుపు గందరగోళ పరిస్థితుల్ని సృష్టించిందని పేర్కొన్నారు. ఫలితంగా ఆర్థిక వ్యవస్థల స్థిరత్వంపై అనుమానాలు తెరపైకి వచ్చాయన్నారు. మరోవైపు ద్రవ్యోల్బణ కట్టడి కోసం ప్రపంచవ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు కీలక వడ్డీరేట్లను పెంచుతూనే ఉన్నాయన్నారు. మరోవైపు ద్రవ్యోల్బణ కట్టడి కోసం ప్రపంచ వ్యాప్తంగా కేంద్ర బ్యాంకులు కీలక వడ్డీరేట్లను పెంచుతూనే ఉన్నాయన్నారు. ఇటీవలి నెలల్లో ద్రవ్యోల్బణం కొంతవరకు అదుపులోకి వచ్చినప్పటికీ ఇప్పటికీ లక్ష్యిత పరిధి కంటే అవలే ఉందని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో రేట్ల పెంపు విషయంలో ఆయా కేంద్ర బ్యాంకులు కొంత నెమ్మదించినట్లు తెలిపారు. కానీ పెంపు నుంచి ఇంకా పూర్తిగా విరమించలేదని గుర్తుచేశారు.

## ఇకపై యుపిఐ ద్వారా క్రెడిట్ లైన్ నిధులనూ వాడుకోవచ్చు..

**ముంబై, ఏప్రిల్ 6:** డిజిటల్ చెల్లింపులను మరింత ప్రోత్సహించే దిశగా ఆర్‌బిఐ మరో కీలక నిర్ణయం తీసుకుంది. యుపిఐ వినియోగాన్ని ముందస్తుగా మంజూరు చేసిన క్రెడిట్ లైన్‌కు కూడా విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. ద్వైమాసిక ద్రవ్యపరపతి విధాన కమిటీ సమీక్ష నిర్ణయాలను ప్రకటిస్తూ ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ గురువారం ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రస్తుతం యుపిఐ లావాదేవీలు బ్యాంకుల్లో ఉండే డిపాజిట్ ఖాతాల మధ్యనే జరుగుతున్నాయి. కొన్ని సార్లు వాలెట్ల వంటి ప్రీపెయిడ్ ఇన్‌స్ట్రుమెంట్ల ద్వారా కూడా యుపిఐ లావాదేవీలు సాధ్యమవుతున్నాయి. ఇప్పుడు యుపిఐ వినియోగాన్ని డిపాజిట్ ఖాతాలతో పాటు క్రెడిట్ లైన్‌లోని నిధుల బదలీలకు కూడా విస్తరిస్తున్నాం. మరో రకంగా చెప్పాలంటే బ్యాంకులు ఇచ్చే క్రెడిట్ లైన్ల ద్వారా కూడా లావాదేవీలు జరపడానికి యుపిఐ నెట్‌వర్క్ వీలు కల్పిస్తుంది అని ఆర్‌బిఐ తెలిపింది. దీనికి సంబంధించిన పూర్తి మార్గదర్శకాలను త్వరలోనే జారీచేస్తామని వెల్లడించింది. బ్యాంకుల వద్ద ముందస్తుగా మంజూరైన క్రెడిట్ లైన్‌లను యుపిఐ ద్వారా యాక్సెస్ చేయడానికి ఆర్‌బిఐ అనుమతినివ్వడం కొత్త ఆవిష్కరణలకు దారి తీస్తుంది. కస్టమర్లు రుణాలను తీసుకునే విధానంలో విప్లవాత్మక మార్పులు తెస్తుంది. మరింత సమర్థ డిజిటల్ బ్యాంకింగ్ వ్యవస్థ ఏర్పాటు దిశగా ఇది కీలక అడుగు అని బ్యాంకింగ్ అండ్ పేమెంట్స్ విభాగాధిపతి రాజశ్రీ రంజన్ తెలిపారు.




## విఆర్‌ఎస్‌ను తీసుకొచ్చిన హీరో మోటోకార్ప్!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** దేశీయ అతిపెద్ద ద్విచక్ర వాహన తయారీ సంస్థ హీరోమోటోకార్ప్ తన ఉద్యోగులకు స్వచ్ఛంద పదవీ విరమణ (విఆర్‌ఎస్) పథకాన్ని ప్రారంభించినట్లు ప్రకటించింది. ఉత్పాదకతను, సామర్థ్యాన్ని పెంచడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ తెలిపింది. ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత వాహన మార్కెట్లో మరిన్ని లక్ష్యాలను చేరుకునేందుకు ప్రయత్నిస్తున్నాం. మరింత సమర్థవంతంగా, భవిష్యత్తు టెక్నాలజీ కోసం సిద్ధమవ్వాలనే ఉద్దేశ్యంతో విఆర్‌ఎస్ తీసుకొచ్చామని కంపెనీ ఓ ప్రకటనలో పేర్కొంది. ఈ విఆర్ ఎస్ పథకం ద్వారా ఉద్యోగులకు ఒకేసారి పదవీ విరమణ మొత్తాన్ని అందచేయడంతో పాటు,




వేరియబుల్ పే, బహుమతులు, హెల్త్ కవరేజ్, పునరావాస సాయం, భవిష్యత్తులో వేరే ఉద్యోగాలను పొందేందుకు అవసరమైన సహకారం సహా ఇతర ప్రయోజనాలను అందిస్తామని కంపెనీ వివరించింది. కాగా హీరోమోటో కార్ప్ ఇదివరకు 2019 లో తన ఉద్యోగులకు విఆర్‌ఎస్ పథకాన్ని ప్రకటించిన విషయం విదితమే.


## పిఎఫ్ విత్ డ్రా చేస్తే.. ట్యాక్స్ చెల్లించాల్సిందే..

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 6:** దాదాపు ఉద్యోలందరికీ పిఎఫ్ ఖాతా ఉంటుంది. అయితే అత్యవసర సమయాల్లో చాలా మంది పిఎఫ్ నుంచి డబ్బు విత్‌డ్రా చేసుకుంటారు. అయితే డబ్బు విత్‌డ్రా చేసుకుంటే ట్యాక్స్ కట్ అవుతుంది. అయితే ప్రస్తుతం ఉన్న ట్యాక్స్‌ను తగ్గిస్తూ కేంద్ర బడ్జెట్‌లో నిర్ణయం తీసుకున్నాయి. డబ్బు విత్‌డ్రా చేస్తే విధించే టిడిఎస్‌ను 10శాతానికి తగ్గించారు. పాన్ కార్డు లేని వారు విత్ డ్రా చేసే డబ్బుపై టాక్స్ 20 శాతానికి తగ్గించారు. నిబంధనల ప్రకారం ఐదేళ్ల సర్వీస్ పూర్తి కాకముందు ఇపిఎఫ్ డబ్బులు డ్రా చేస్తే 10 శాతం టిడిఎస్ చెల్లించాలి. అందుకే డబ్బులు డ్రా చేసే ముందు తప్పనిసరిగా పాన్ నంబర్ ఇవ్వాల్సి ఉంటుంది. లేకపోతే కొత్త నిబంధనల ప్రకారం 20 శాతం టిడిఎస్ చెల్లించాల్సిందే. ఐదేళ్ల సర్వీస్ పూర్తి కాకముందు రూ.50వేలలోపు విత్‌డ్రా చేస్తే టిడిఎస్ చెల్లించాల్సిన అవసరం లేదు. అయితే పాన్ కార్డు లేదా ఫామ్ 15జి లేదా 15హెచ్ సబ్మిట్ చేస్తే టిడిఎస్ చెల్లించాల్సిన అవసరం లేదు. పాన్‌కార్డు పిఎఫ్ పోర్టల్ అప్ డేట్ చేయకపోతే, ఐదేళ్ల సర్వీస్ పూర్తి కాకముందు రూ.50 వేలు మించి డ్రా చేస్తే టిడిఎస్ చెల్లించాల్సిందే. ఫిక్స్‌డ్‌డిపాజిట్‌వడ్డీ, మ్యూచువల్ ఫండ్స్, డివిడెంట్లు, ఇతర ఆదాయాలకు ముందుగానే టిడిఎస్ వసూలు చేసినట్లు, ఇపిఎఫ్ విత్‌డ్రాయల్స్‌కు కూడా టిడిఎస్ చెల్లించాలని నిబంధనలు ఉన్నాయి. అయితే మీరు టిడిఎస్ చెల్లిస్తే, ఐటి రిటర్న్ ఫైల్ చేసేటప్పుడు టిడిఎస్‌నుతిరిగి పొందవచ్చు.




# డన్జో 30% ఉద్యోగులకు ఉద్వాసన

**ముంబై, ఏప్రిల్ 6:** నిత్యావసరాల డెలివరీ కంపెనీ అయిన డన్జో మరోసారి ఉద్యోగులను తొలగించేందుకు నిర్ణయించింది. ఉద్యోగులలో 30శాతం మందిపై తొలగింపు ప్రభావం ఉండే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత ఉద్యోగుల తొలగింపులు కంపెనీలో ఇంజినీరింగ్ ఉద్యోగులను ప్రభావితం చేశాయని కంపెనీకి చెందిన ఓ అధికారి తెలిపారు. ఇందులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, ఆర్కిటెక్ట్‌లు, లీడ్, కొంత మంది డైరెక్టర్ స్థాయి వ్యక్తులు కూడా ఉన్నట్లు తెలిసింది. సంస్థ వ్యాప్తకాల్‌లో సిబ్బందికి తొలగింపులను నోటిఫికేషన్ కూడా ఇచ్చారు. ఖర్చులను తగ్గించుకోవడానికి, కంపెనీ కార్యకలాపాలను క్రమబద్ధీకరించడానికి లేఆఫ్‌లు చేస్తున్నట్లు కంపెనీ వర్గాలు చెబుతున్నాయి. దీని పోటీదారులైన జెప్టో, స్విగ్గీ మొదలైన కంపెనీ పోటీదారులు కూడా ఉద్యోగులను తొలగించాయి. ఈ యేడాది జనవరిలో డన్జో కంపెనీ ఖర్చులను తగ్గించుకునేందుకు 3శాతం మంది సిబ్బందిని తొలగించింది. రెగ్యులేటరీ ఫైలింగ్‌ల ప్రకారం, 2022 ఆర్థిక సంవత్సరంలో కంపెనీ నష్టాలు రూ.464కోట్లకు చేరుకున్నాయి. ఇది 2021 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన నష్టాల కంటే రెండు రెట్లు ఎక్కువగా ఉంది. 2021లో కంపెనీనష్టం రూ.229 కోట్లుగా ఉంది. 2022లోస్టార్టప్ మొత్తం ఖర్చులు రూ.531.7కోట్లుగా ఉండగా,




నిర్వహణ ఆదాయం రూ.54.3కోట్లకు చేరింది. కంపెనీల ప్రకటనల ప్రచార వ్యయం ఎక్కువగా ఉంది. ఇది దాదాపు 6రెట్లు పెరిగి రూ.11కోట్ల నుంచి రూ.64.4 కోట్లకు చేరుకుంది. డన్జో కంపెనీకి గూగుల్‌తో పాటు రిలయన్స్ కూడా మద్దతు ఇస్తున్నాయి. కంపెనీలో గూగుల్ వాటా దాదాపు 20శాతం కాగా రిలయన్స్‌కంపెనీలో 25.8శాతం వాటాను కలిగిఉంది.

# వాణిజ్యం

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఏప్రిల్ 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిసాయి. ఉదయం నష్టాలతో ట్రేడింగ్ ప్రారంభించిన సూచీలు ఆర్‌బిఐ ద్రవ్య పరపతి విధాన ప్రకటన తర్వాత లాభాల్లోకి మళ్లాయి. ఇంట్రాడే గరిష్టాల వద్ద అమ్మకాల సెగతో ఓ దశలో ఫ్లాట్‌గా మారాయి. తిరిగి కొనుగోళ్ల అండతో పుంజుకొని ఎట్టకేలకు ఆఖరికి లాభాలతో ముగిసాయి. కీలక వడ్డీరేట్లను ఆర్‌బిఐ యధాతథంగా ఉండంచ సూచీలకు కలిసొచ్చింది. మరోవైపు దిగ్గజ కంపెనీల షేర్లు కూడా రాణించడం, ఈ నేపథ్యంలో అంతర్జాతీయంగా ప్రతికూల సంకేతాలు ఉన్నప్పటికీ మన సూచీలు



మాత్రంలాభపడ్డాయి. చివరికి సెన్సెక్స్ 143.66 పాయింట్లు లాభపడి 59,832.97 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 42.10 పాయింట్లు లాభపడి 17,599.15 పాయింట్ల వద్ద నిలిచింది. బజాజ్ ఫైనాన్స్, టాటా మోటార్స్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఇండస్ ఇండ్ బ్యాంకు, సన్‌ఫార్మా, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎస్‌బిఐ, హెచ్‌డిఎఫ్‌సి, ఎల్‌అండ్‌టి, మారుతిసుజుకీ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. హెచ్‌సిఎల్, యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, టెక్ మహీంద్రా, టైటాన్, విప్రో, హిందుస్థాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా, టిసిఎస్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఎంఅండ్‌ఎం ఓజా పేరిట 40 ట్రాక్టర్ మోడళ్లను తీసుకొస్తామని ప్రకటించింది. దీంతో ఈషేరు 1.43శాతం పుంజుకొని రూ.1,171.95 వద్ద నిలిచింది. రూ.2,285 కోట్లు విలువ చేసే ప్రాజెక్టులకు సంబంధించి అశోకా బిల్డ్‌కాన్‌కు లెటర్ ఆఫ్ అవార్డ్స్ లభించాయి. దీంతో కంపెనీ షేరు 9.05శాతం పెరిగి 83.15 రూపాయల వద్ద నిలిచింది. గతంలో ఓరియెంట్ ఎలక్ట్రిక్ ఎండి, సిఇఓగా వ్యవహరించిన రాకేశ్ ఖన్నా, సింగర్ ఇండియా ఎండి, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు. దీంతో ఈ సంస్థ షేరు గురువారం 10శాతం పుంజుకొని 80.82రూపాయల వద్ద నిలిచింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.